Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి


ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




| అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 04 | సంచిక : 10 | ఆదివారం | జూలై 12, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 04 | Issue No : 10 | Sunday | 12 JULY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

- ఆర్థిక రాజధానిలో అనేక మోసాలకు తెరలేపరా...
- చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకుంటున్నారా..
- భూమి ఇకటి అగ్రిమెంట్ ఇంకొకటినా..
- మహిళలతో మంచి బేరసారాలు నడిపించారా..
- లాభాల ఆశ చూపి అప్పనంగా దోచుకున్నారా...
- ఓ స్త్రీ ఇద్దరు యుగపురుషులతో ఇలానేనా...
- పేరుకే భక్తి ...వాడు చేసేదంత భోకు పనులా...
- ముగ్గురు మొనగాళ్ళు...మోసగాల్లు మధ్యలో ఓ నారీమణి బలి అయ్యిందా..
- చట్టాన్ని చుట్టం చేసుకున్నట్లేనా..
- ధర్మాన్ని స్వధర్మం కోసం వాడుకున్నారా...
- భూ మాయపై పోలీసులకు పిర్యాదు...
- కేసు నమోదు తో నకిలీ అగ్రిమెంట్స్ బట్టబయలు..
- దువ్వాడ పోలీసు స్టేషన్ పరిదిలో బోలెడు భూ దందాలు...
- కోట్లల్లో ఆశ లక్షల్లో దోపిడీ...
- విశాఖ భూ మాఫియా పై ఉక్కుపాదం మోపేదెన్నడూ..
- ఆ తహసీల్దార్ సేటిల్మెంట్ చేస్తున్నారా...
- ప్రభుత్వ ఖజానాకుకు గండి పడుతున్నా పట్టించుకోకుండా...
- తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తిత్వమా...




# భూ మాఫియా పడగవిప్పిందా..!

(రామమోహన్ రెడ్డి)

నవ్విపోదురు గాక నాకేలా సిగ్గు అన్న చందంగా నాలుగు రూపాయలను దోచుకోవడానికి నయా ప్లాన్ లు వేస్తూ నమ్మి వచ్చిన వారికి నమ్మక ద్రోహం చేస్తూ కాలాన్ని వెళ్ల బుచ్చుతున్న కాలంతకులను కట్టడి చేయలేని స్థితిలో ప్రభుత్వ అధికారులు ఉన్నారంటే వారిని ఏమని అనాలో అర్థం కాని పరిస్థితి దాపురించడం అత్యంత దారుణం. తమ రక్తాన్ని చెమట చుక్కగా మార్చి రూపాయి రూపాయి కూడబెట్టి ఏదయిన పెట్టుబడి పెడితే ఆరూపాయికి మరో రూపాయి తోడై తమ జీవితాలలో ఎంతో కొంత వెలుగులు వస్తాయన్న పేదవారి ఆశ అన్న బలహీనత బడా మోసగాళ్లకు వరం గా మారుతుందని చెప్పడం లో పెద్దగా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని స్పష్టం అవుతోంది.

2 పేజీలో..



## వైసీపీకి రాజకీయ పార్టీ లక్షణాలు లేవు

- గొడ్డలి, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ అస్త్రం
- కడప స్టీల్ ప్లాంట్ పేరుతో ఒక వ్యక్తి అవినీతి దాహానికి లక్షల కోట్ల సంపద ఆవిరైంది
- తెలంగాణలో ఆరుగుర్ని చంపిన హంతకుడికి... ఏపీలో కుటుంబాన్ని వేధించిన జగన్‌కు దగ్గరిపోలికలు
- మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఏమాత్రం లేవని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రుల భేటీ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో గృహ నిర్మాణ, సమాచార ఒ పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఒ స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శనివారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, సేవా సంబంధిత అంశాలు, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మొత్తం 23 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రివర్యులకు సమర్పించారు.

వివరాలు 2లో..

## వాస్తవాలు మాట్లాడే ధైర్యం గొడ్డలి పార్టీకి లేదు



- విద్వేషాలు రెచ్చగొట్టే వారి నైజాన్ని చెబుతూనే ఉండాలి
- ప్రభుత్వానికి-పార్టీకి పార్టీ శ్రేణులే వారధి
- టీడీపీ ముఖ్యనేతలతో వీడియో కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: సోషల్ మీడియాను దుష్ప్రచారం, విద్వేష రాజకీయాలకు వేదికగా మారుస్తూ అశాంతిని రేకెత్తించే గొడ్డలి పార్టీ ప్రయత్నాలను టీడీపీ సహా కూటమి పార్టీల శ్రేణులు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం పార్టీ ముఖ్య నేతలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాజా రాజకీయ పరిణామాలు, సోషల్ మీడియా వేదికగా గొడ్డలి పార్టీ చేస్తున్న దుష్ప్రచారం, ఎస్ఐఆర్, పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను పార్టీ నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

2 పేజీలో..

సోషల్ మీడియా వేదికగా గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాలు చేయిస్తోందని నేతలు సీఎంకు వివరించారు. దేశాన్ని, హిందూ మతాన్ని కించపరిచిన, మహిళలను మోసం చేశారనే ఆరోపణలతో అరెస్ట్ అయిన బచ్చలకూరి జోసఫ్ అనే యూ ట్యూబర్‌కు గొడ్డలి పార్టీ అండగా నిలిచిందనే విషయాన్ని సమావేశంలో నేతలు ప్రస్తావించారు. గొడ్డలి పార్టీ నేతలు.. సోషల్ మీడియాను విచ్చలవిడిగా వినియోగిస్తూ... సోషల్ సైకోల్లా వ్యవహరిస్తున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి గొడ్డలి పార్టీ చేసే దుష్ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా ప్రజలకు వాస్తవాలను వివరిస్తే గొడ్డలి పార్టీ నేతల నోళ్లకు తాళాలు పడతాయని ముఖ్యమంత్రి అన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి శస్త్ర చికిత్స

- రెండు భుజాలకీ రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్...
- తొలుత కుడి భుజానికి శస్త్ర చికిత్స
- మూడున్నర గంటలపాటు శస్త్ర చికిత్స
- 2016లో తగిలిన గాయాలకు తోడు...
- పోరాట యాత్ర నుంచి గత ఎన్నికల ప్రచారం వరకూ పార్టీ శ్రేణులు, అభిమానులు చేతులుపట్టి లాగడంతో తీవ్రమైన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి శనివారం ఉదయం ముంబయిలో శస్త్ర చికిత్స జరిగింది. ఆయన రెండు భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్ తీవ్రంగా ఉన్నాయి. ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు- వీలైనంత త్వరగా శస్త్ర చికిత్స అవసరమని వైద్య నిపుణులు స్పష్టం చేశారు. అప్పటికే పవన్ కళ్యాణ్ నిర్వహించాల్సిన అధికారిక కార్యక్రమాలు నిర్ణయం అయినందున వాటిని ముగించుకొన్న తరువాత శస్త్ర చికిత్స చేయించుకొంటాను అని పవన్ కళ్యాణ్ వైద్యులకు తెలియచేశారు. రెండు భుజాలకు ఒకేసారి శస్త్ర చికిత్స చేయడం వల్ల నొప్పి తీవ్రత భరించలేని స్థాయిలో ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో కుడి భుజానికి సంబంధించిన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీకి శనివారం ఆపరేషన్ చేశారు. ముందస్తుగా చేయాల్సిన వైద్య పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. శనివారం రోజున నిర్వహించిన ఆపరేషన్ కు మూడున్నర గంటల సమయం పట్టినట్లు వైద్యులు తెలిపారు. మరో భుజానికి రెండు నెలల వ్యవధిలో శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుంది.

### పదేళ్ళ నుంచి నొప్పి భరిస్తూ...

పవన్ కళ్యాణ్ కి 2016లో భుజానికి గాయాలు అయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు తగిన విశ్రాంతి అవసరం అని సూచించినా సమావేశాలలో పాల్గొన్నారు. 2018లో చేపట్టిన పోరాట యాత్ర సందర్భంలో

వివరాలు 2లో..



## వియత్నాంలో భారతీయ పర్యాటకుల పడవ ప్రమాదం..!

- తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిలో తీవ్ర విషాదం
- ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో బోల్తాపడిన పర్యాటక పడవ..
- ప్రమాదంలో కడప వాసి కూడా ఉన్నట్లు సమాచారం
- కడప వాసి కుటుంబ వివరాలకై ప్రయత్నిస్తున్న జిల్లా యంత్రాంగం
- సహాయక చర్యలు కొనసాగుతున్నాయని భారత రాయబార కార్యాలయం వెల్లడి



న్యూఢిల్లీ/వియత్నాం: వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో ప్రయాణిస్తున్న వేగ పడవ బోల్తాపడిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

పడవలో మొత్తం 32 మంది భారతీయ పర్యాట కులు, నలుగురు సిబ్బంది ప్రయాణిస్తున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 15 మంది భారతీయులు మృతి చెందినట్లు సమా చారం. మరో 21 మందిని సురక్షితంగా రక్షించి ఆసుపత్రులకు తరలించారు.

వివరాలు 2లో..



## సౌత్ కొరియాలో విజయవంతమైన మంత్రి లోకేష్ పర్యటన

- భారత్-కొరియా సంబంధాల బలోపేతంలో నూతన అధ్యాయం
- వారంరోజుల పర్యటనలో 50కి పైగా కంపెనీలతో పెట్టుబడి చర్చలు
- లోకేష్ స్పీడ్ చూసి పల్లి..పల్లి మంత్రి అంటూ కొరియన్ ప్రతినిధుల ప్రశంసలు

2 పేజీలో..

## కడపలో కరోనాకు అడ్డుకట్ట వేయండి

- కలెక్టర్, డీఎంహెచ్ వోకు ఫోన్లో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశం
- కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్ నిబంధనలు అమలు చేయండి
- రద్దీ ప్రాంతాల్లో మాస్క్ ధరించడం తప్పనిసరి చేయండి
- వియత్నాంలో కడప వారి దుర్మరణంపై మంత్రి సవిత దిగ్భ్రాంతి
- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
- ఎప్పటికప్పుడు విదేశాంగ అధికారులతో మాట్లాడుతున్నాం : మంత్రి సవిత

2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : కడప జిల్లాలో కరోనా మహమ్మారి వ్యాప్తి చెందకుండా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశించారు. అదే సమయంలో కరోనా నివారణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని, కొవిడ్ -19 నిబంధనలు అమలు చేయాలని

## ప్రభుత్వ ఉద్యోగ సంఘాల

# నేతలతో మంత్రుల భేటీ

ఉద్యోగ సంఘాల నేతలు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని మంత్రివర్యులు శ్రద్ధగా ఆలకించి, వాటిని సానుకూల దృక్పథంతో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వం--ఉద్యోగుల మధ్య పరస్పర సహకారం, సమన్వయం మరింత బలోపేతం అయ్యేలా నిరంతరం చర్చలు కొనసాగిస్తామని, ఉద్యోగుల సంక్షేమం మరియు సమర్థవంతమైన పరిపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని మంత్రివర్యులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వియత్నాంలో భారతీయ పర్యాటకుల పడవ ప్రమాదం..!

ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల్లో ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులే ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీకి చెందిన కొందరు సెల్‌ఫోన్ వ్యాపారులు కూడా మృతి చెందినట్లు సమాచారం. కడపకు చెందిన శ్రీధర్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అయితే బాధితుని కుటుంబ వివరాలను తెలుసుకునేందుకు కడప జిల్లా యంత్రాంగం.. ప్రయత్నిస్తోంది. పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.ఈ ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ తెలుసుకుంటున్నామని తెలిపింది. బాధిత కుటుంబాలకు సమాచారం, సహాయం అందించేందుకు హో చి మిన్ నగరంలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో, అలాగే హనోయిలో ప్రత్యేక నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

**సహాయం కోసం సంప్రదించాల్సిన నియంత్రణ కేంద్రాల ఫోన్ నంబర్లు:**
84 36 281 7930, 84 91 552 3714, 84 33 452 0414
**హనోయి నియంత్రణ కేంద్రం:** o84 91 308 9165

# కడపలో కరోనాకు అడ్డుకట్ట వేయండి

జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబును ఫోన్లో ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడపలో ఎనిమిది కరోనా కేసులు నమోదు కావడమే కాకుండా ఇద్దరు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణమే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్ -19 నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. స్థానికుల్లో కరోనా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలు, ఆసుపత్రుల వద్ద మాస్క్ లు వాడకం తప్పనిసరి చేయాలన్నారు. జ్వరం, దగ్గు, ఇతర కోవిడ్ లక్షణాలున్న వారిని గుర్తించి ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. కలెక్టర్ శ్రీధర్, డీఎంహెచ్ వో రవిబాబు మాట్లాడుతూ, ఎనిమిది కరోనా కేసులు మినహా కొత్తగా కేసులు నమోదు కాలేదన్నారు. ప్రస్తుత కరోనా వెరియంట్ వ్యాప్తిపై శాంపిల్లను పూణే ల్యాబ్ కు పంపామన్నారు. ప్రస్తుతం నమోదైన కరోనా వేగవంతంగా వ్యాప్తి చెందుతుందా... నెమ్మదిగా సోకుతుందా..? అనేది ల్యాబ్ నుంచి వచ్చే రిపోర్టులో వెల్లడవుతుందన్నారు. ఇప్పటికే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టామని, బ్లీచింగ్ వెదజల్లామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కరోనా నమోదైన కుటుంబాల్లో సభ్యులకు కూడా తక్షణమే పరీక్షలు నిర్వహించి, పాజిటివ్ నమోదయితే వారిని కూడా ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. నెగిటివ్ వస్తే... కొద్ది రోజుల పాటు వారి ఇళ్లల్లోనే ఐసోలేషన్ లో ఉంచాలని తెలిపారు. మరో మరణం సంభవించకుండా, ప్రస్తుతం ఐసోలేషన్ వార్డులో ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మేరకు కోవిడ్-19 టీకాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబుకు మంత్రి సవిత ఫోన్లో స్పష్టంచేశారు.

**వియత్నాం బాధిత కటుంబానికి అండగా ఉంటాం :** వియత్నాం సందర్శనకు వెళ్లిన కడప వాసి, ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో ముడియం శ్రీధర్ సహా 15 మంది మృత్యువాతపడడం బాధాకరమన్నారు. సంతోషంగా ముగియాల్సిన విదేశీ టూర్ విషాదంగా ముగియడంపై ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని మంత్రి సవిత వ్యక్తంచేశారు. శ్రీధర్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే విదేశాంగ అధికారులతో, ఢిల్లీ ఎపి భవన్ అధికారులతో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారని తెలిపారు. ఏపీకి చెందిన టూరిస్ట్ లతో పాటు శ్రీధర్ మృతదేహాన్ని కూడా స్వస్థలానికి రప్పిస్తామన్నారు. ఎప్పటికప్పుడు వియత్నాం, ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులతో మాట్లాడుతున్నామని మంత్రి సవిత తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి శస్త్ర చికిత్స



జనసేన పార్టీ శ్రేణులు తమ అభిమాన నాయకుడికి దగ్గరగా వెళ్ళి చేతులు కలపాలి అనే ఉద్దేశంతో చేతులు పట్టి లాగేవారు. ఆ సందర్భంలో నొప్పి కలిగినా భరించేవారు. ఈ యాత్రల్లో అభిమానులు దూసుకువచ్చి మరీ పవన్ కళ్యాణ్ గారితో కరచాలనం చేయాలని ఉత్సాహంతో చేతులు గుంజేవారు. అప్పుడు నొప్పి విపరీతంగా వచ్చినా పంటి బిగువున భరించారు. ఆ తరవాత కూడా ఆ గాయాలను అశ్రద్ధ చేశారు. 2019 ఎన్నికల అనంతరం రాయలసీమ జిల్లాల్లో.. ముఖ్యంగా మదనపల్లెలో టమోటా రైతుల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్ళిన సందర్భంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పవన్ కల్యాణ్ కి చేరువగా వెళ్ళి కరచాలనం చేయడం, ఆప్యాయంగా హత్తుకొనే సందర్భాల్లో గాయాలు తిరగబెట్టాయి. అయినా పట్టించుకోలేదు. గత సార్వత్రిక ఎన్నికలు, అంతకు ముందు వారాహి యాత్ర సందర్భంలోను అభిమానులు కరచాలనం కోసం దూసుకు వచ్చేవారు. గాయాల వల్ల నొప్పి వస్తున్నా భరించారు. ఏప్రిల్ మాసంలో పవన్ కళ్యాణ్ ముక్కుకి శస్త్ర చికిత్స చేసే సందర్భంలో పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంలో భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్, మజిల్ టేర్స్ తీవ్ర స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. ఇంత తీవ్ర గాయాలు ఉన్నప్పటికీ ఏ విధంగా భరిస్తున్నారు అని వైద్యులు ఆశ్చర్యపడ్డారు. వీటికి వీలైనంత త్వరగా ఆపరేషన్ చేయాలని అప్పుడే వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే కొద్ది వారాల కిందట ముంబయిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో భాగంగా శనివారం కుడి భుజానికి ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతోంది.

## భూమాఫియా

# పడగవిప్పిందా..!

మొదటి పేజీ తరువాయి

ధనం మూలం ఇదం జగత్" అంటే "ఈ ప్రపంచానికి ధనమే మూలం" అని అర్థం. ఆధునిక కాలంలో, మనుగడకు, గౌరవానికి, మరియు సకల కార్యాల సాధనకు ధనం ఇంధనం లాంటిదని, డబ్బు లేని జీవితం అత్యంత దయనీయంగా ఉంటుందని ఈ నానుడి తెలియజేస్తుంది. ఈ భౌతిక ప్రపంచంలో సంతోషం, బంధుత్వాలు, మరియు వస్తుసామగ్రి ధనంపైనే ఆధారపడి ఉన్నాయని చాలామంది భావించడం పరిపాటిగా మారింది.
దేశంలోనే అత్యుత్తమ నగరాలలో ఒకటిగా పేరుగాంచిన ఏపీ ఆర్థిక రాజధాని విశాఖలో భూమాఫియా పడగ విప్పి
పేదవారి కోరిక,ఆశను అడ్డుపెట్టుకుని అప్పనంగా దోచుకుని ప్లాట్ల కొనుగోలు దారులను మోసం చేస్తూ ఉన్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గ్రేటర్ విశాఖ పరిధిలో పెదగంట్యాడ మండలం అప్పికొండ గ్రామ సరిహద్దుల్లో ని సర్వే నెంబర్ 18/3,18/4 గల పొలము అక్రమ లే ఔట్ లు వేసి అమ్మకాలు జరిగాయి.అయితే ఈ అక్రమ లే ఔట్ ఏర్పాటు కాక ముందే ఓ మహిళ నుండి వివిధ మార్గాల ద్వారా డబ్బులు తీసుకుని ఒక అగ్రిమెంట్ వ్రాసి ఇవ్వడం జరిగింది.అయితే ఈ పొలము ప్లాట్లు గా విభజించి ఎక్కువ లాభం తిరిగి ఇప్పిస్తామంటూ అక్రమ లే ఔట్ వేసిన ముగ్గురు వ్యక్తులు బాధిత మహిళ ద్వారా డబ్బులు తీసుకుని అగ్రిమెంట్ రాసివ్వడం జరిగింది.ఈ మహిళ ద్వారా ఇంకొక మగధీరుడు రంగ ప్రవేశం చేసి ఇచ్చింది గోరంత రాయించు కున్నది కొండంత. ఈ గోరంత తీసుకున్న కోండిగాడు పొలము అమ్మిన వారి సంతకాలను తానే పెట్టి ఓ మగధీరుడుకు సుమతి 70 ప్లాట్లను రాసి ఇవ్వడం జరిగింది. ఇలా రాసిచ్చిన అక్రమ లేవుట్స్ ను రూపాయి ది ఆరు రూపాయలు చొప్పున అగ్రిమెంట్స్ ఇచ్చాడు ఈ మగధీరుడు. ఇదంతా ఓ మహిళ ను ఆటబొమ్మగా చేసుకుని చేసిందే అన్న ప్రచారం అక్కడ జరుగుతోంది.ఇలా కొంత కాలం జరిగిన తరువాత ఆ రియల్ మాఫియా గాళ్ళ మధ్య మనస్పర్ధలు తలెత్తేడం ఎవరైతే కీలకపాత్ర పోషించిన మహిళ ఉన్నారో ఆమెనే బాధితురాలిని చేశారు ఈ మాఫియా గాళ్లు. తాను ఈ మాఫియా గాళ్ళ చేతిలో మోసపోయాయనని తెలుసుకున్న బాధిత మహిళ తనకు రాసి ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం డబ్బులు తిరిగి ఇవ్వమని కోరగా ఒంటరిగా ఉన్న మహిళ ను తీవ్ర ఇబ్బందులు పెట్టి,తాను ఈ సమాజానికి బైటికి చెప్పుకోలేని పనులు చేసి ఆ పనులకు సాక్ష్యాలు లేకుండా చేసి ఖాఖీల కాళ్ళ చుట్టూ తిరిగేలా చేసినట్లు బాధిత మహిళ వాపోయింది. అయితే సమాజంలో ఉన్న తీరు తెన్నులు సదరు అక్రమ లే ఔట్ దారులు భయభ్రాంతులకు గురిచేస్తున్న తీరుతో ఆ అబల ఒంటరిగా ఉండిపోవాల్సి న పరిస్థితి దాపురించడం ఈ సభ్య సమాజం చేసుకున్న పాపంగా చెప్పాల్సి వస్తోంది. ఇలా కొన్ని నెలలు గడిచినా డబ్బులు ఇవ్వక ఆ ప్లాటు ఇవ్వక పోవడంతో బాధిత మహిళ దువ్వాడ పోలీసులను ఆశ్రయించిన ఆశించిన న్యాయం జరగపోవడం తో నగర సీపీ ని కలిసి సమస్యను విన్నవించుకున్నా ఆయన ఆదేశాలు కూడా బుట్ట దాఖలు అయ్యి చివరికి న్యాయం అన్నది అంగడిలో సరుకులాగా అయ్యే లోపల ఏదో బాధిత మహిళ ద్వారా గతం తాలూకు జరిగిన సంఘటన వివరాలు నిరూపితం కావని కొత్తగా పిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలియవచ్చింది.మరి ఇప్పుడైనా ఆ మహిళ కు జరిగిన అన్యాయం కు న్యాయం జరుగుతుందా లేక అక్రమ లే ఔట్ ద్వారా ఒకడు భక్తి మరొకడు బ్రాందీ విస్కీ మత్తుకు మొత్తం వ్యవవహారమే మారిపోతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఉదంతం ఇప్పుడు కాస్త పెద గంట్యాడ తహశీల్దార్ కార్యాలయం లో ఇరు పక్షముల మధ్య బేరసారాలు కుదుర్చుతున్నారనే ఆరోపణలు ఆ కార్యాలయంపై వస్తున్నాయి. దీనితో పాటు తనకు లేని గొప్పలు చూపించుకుంటూ ఓ మగధీరుడు ఎలాగైనా ఇచ్చిన లక్షలకు ఇవ్వని కోట్లు లాక్కోవాలని చూస్తు అక్రమ లేఔట్స్ ల భాగోతం బైట పెడతానని ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ చేస్తూ ఓ మహిళ డాన్ వద్ద చర్చలు జరపగా ఆ చర్చల్లో అనేకానేక మలుపులు తిరుగుతూ అటు విఆర్వో ఇటు తహసీల్దార్ కుదరని పక్షంలో లేడి డాన్ మధ్యలో కుప్పి గంతులు ఇలా ఒకటి కాదు రెండు కాదు ఆ మాఫియా గాళ్ళ మధ్య జరుగుతున్న ముష్ఠి యుద్ధం ఎటూ తేల్చు కోలేకపోతున్నారు.ఏది ఏమైనా అక్రమ లే ఔట్,లేని భూమిని ఉన్నట్టు చూపించి అటు ప్రజలను ఇటు ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న అక్రమార్కులపై సంబందిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు.దీనిపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖా మంత్రి ,రెవెన్యూశాఖ మంత్రి ఇతర ఉన్నతాధికారులకు ఓ సామాజిక కార్యకర్త సోమవారం తరువాత పూర్తి ఆధారాలతో పిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. అప్పుడు స్థానిక రెవెన్యూశాఖ లీలలు,ఈ అక్రమ లేఔట్స్ వ్యవహారం వెనుక దాగివున్న అసలు రహస్యాలు బట్టబయలు అయ్యి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు కొంతమంది లబ్ధిదారులు.

# వైసీపీకి రాజకీయ పార్టీ లక్షణాలు లేవు

ఇటువంటి పార్టీతో రాష్ట్రానికి నష్టమే తప్ప ప్రయోజనం ఏమీ ఉండదని స్పష్టం చేశారు.
వైసీపీ నేర ప్రవృత్తి, దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరచాల్సిన బాధ్యత మీడియా పైనా ఉందన్నారు.
మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి శనివారం వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు.

**ఐఏఎస్‌లు బలి...వ్యాపారవేత్తలు నాశనం**
వైసీపీకి రాజకీయ పార్టీ లక్షణాలు, ఆ పార్టీ అధినేతకు నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు లేవని సీఎం అన్నారు. అందుకే తాను ఆ పార్టీని గొడ్డలి పార్టీ అంటున్నానని, వైసీపీ చరిత్ర అంతా రక్త చరిత్రేనని పేర్కొన్నారు. వైసీపీ పోకడలు, వారి ప్రవృత్తిని చూసిన ఎవరికైనా ఇది అర్థమవుతుందని వివరించారు. జగన్ రెడ్డి, ఆయన కుటుంబం వల్ల అనేక మంది ఐఏఎస్‌లు బలయ్యారని, వ్యాపారవేత్తలను నాశనం చేశారని దుయ్యబట్టారు. ఇప్పటికీ పెట్టుబడులు పెట్టేవారిని బెదిరిస్తూ పరిశ్రమలు తరిమేస్తామని చెప్తున్నారని, పరిశ్రమలు వచ్చి ఉపాధి కల్పన జరిగితే కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని భయపడుతున్నారని అన్నారు. భోగాపురం విమానాశ్రయం పూర్తైందని, పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి కావొస్తున్నాయన్న సీఎం...
ఈ నేపథ్యంలోనే గొడ్డలి పార్టీలో టెన్షన్ మొదలైందని పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ అరాచకాలపై సమాజంలోనూ మార్పురావాలని కోరారు. సొంత ప్రయోజనాలు, భూములు కొట్టేసే కుట్రలో భాగంగా రైతుల భూములను 22ఏలో పెట్టి ఇబ్బందులు గురి చేశారని, వాటిని తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందని అన్నారు. 22ఏలో పెట్టిన కారణంగా గత ప్రభుత్వంలో రైతులు కనీసం యూరియా తెచ్చుకునేందుకు కూడా ఆస్కారం లేకుండా పోయిందన్నారు.

**స్టీల్ ప్లాంట్ పేరుతో గనులు దోచారు :** సోసైల్ మీడియాలో తప్పుడు పోస్టులు, వ్యక్తిత హనన పోస్టుల కట్టడికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుపై ఇంకా వర్క్‌వుట్ చేస్తున్నామని వివరించారు. సోషల్ మీడియాను సమాజానికి పనికొచ్చే విధంగా కాకుండా వ్యక్తిత్వ హననాలకు ఉపయోగించడంతోపాటు, మహిళలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఇలాగే వదిలేస్తే సమాజానికి చాలా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. దీని కారణంగా మహిళలు స్వేచ్ఛగా బయట తిరిగే పరిస్థితి ఉండదన్నారు.
బ్రహ్మణీ స్టీల్ లిమిటెడ్ నుంచి ప్రభుత్వం భూములు వెనక్కి తీసుకున్న అంశంపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఒక వ్యక్తి అవినీతి దాహానికి లక్షల కోట్ల సంపద ఆవిరైందని వ్యాఖ్యానించిన సీఎం... స్టీల్ ప్లాంట్ పేరుతో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారన్నారు. బ్రహ్మణీ స్టీల్ ప్లాంట్ కు కేటాయించిన భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకుందని, అయితే ఓబులాపురం మైనింగ్ అంశం ఇంకా ముగియలేదని అన్నారు.

**హిట్... రన్...ఎస్కేప్ గొడ్డలి పార్టీ నైజం :** వైసీపీ అధినేత జగన్ నైజాన్ని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. హిట్, రన్ అండ్ ఎస్కేప్ గొడ్డలి పార్టీ నైజమని, ఇక్కడ ఏదో ఒకటి చేయించడం, వెళ్లి పక్కరాష్ట్రంలోని బెంగళూరులో ఉండటం అలవాటైందన్నారు. "ప్రభుత్వాన్ని, పార్టీ నేతల్ని టార్గెట్ చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సైకో మనస్తత్వంతోనే తెలంగాణలో ఆరుగురు హత్యకు గురయ్యారు. పోక్సో కేసు పెట్టారని బాధితురాలు, వారి కుటుంబాన్ని, కోపరేట్ చేయలేదని సొంత కుటుంబాన్ని హత్య చేశాడు. సొంత బాబాయిని చంపడం, కన్న తల్లి, సొంత చెల్లి వ్యవహారాల్లో జగన్ వైఖరి ఏంటో అంతా చూశాం. గొడ్డలి పార్టీ అధినేతకు, తెలంగాణలోని హంతకుడి మనస్తత్వానికి దగ్గర పోలికలు ఉన్నాయి.

# వాస్తవాలు మాట్లాడే ధైర్యం గొడ్డలి పార్టీకి లేదు

మొదటి పేజీ తరువాయి

సమాజంలో విధ్వంసాన్ని ప్రేరేపిస్తున్న వారి విషయంలో ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని... ఇదే సందర్భంలో ప్రజలకు వాస్తవాలు వివరించే బాధ్యతను టీడీపీ సహా కూటమి పార్టీల నేతలు.. కార్యకర్తలు తీసుకోవాలని చెప్పారు.

**ప్రజలకు అన్ని గమనిస్తున్నారు :** సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఉద్రిక్తతలు రెచ్చగొట్టడమే గొడ్డలి పార్టీ లక్ష్యంగా పెట్టుకుందనే అంశంపై సమావేశంలో పలువురు నేతలు ప్రస్తావించారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యవహరించిన తీరు చర్చకు వచ్చింది. కూటమి ప్రభుత్వం ఫ్యాక్షన్ రాజకీయాలను నిర్మూలించే దిశగా అడుగులు వేస్తుంటే వాటిని మళ్లీ రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమావేశంలో పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా అదే స్థాయిలో వ్యవహరించాల్సిన అవసరం లేదని, తప్పుడు ఆరోపణలను ఆధారాలతో ఖండించి వాస్తవాలను ప్రజల ముందుంచితే చాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిజాలంటే గొడ్డలి పార్టీకి భయమని అన్నారు. వాస్తవాలు ప్రజలకు అర్థమైతే... గొడ్డలి పార్టీ సంగతి వాళ్లే చూసుకుంటారని సీఎం చంద్రబాబు అన్నారు. గొడ్డలి పార్టీ నేతల వ్యవహార శైలి ప్రజలకు తెలిసింది కాబట్టే గడచిన ఎన్నికల్లో వారికి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయని సీఎం గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమ కేసులు బనాయించడం, అధికారాన్ని కోల్పోయిన తర్వాత అక్రమాలకు పాల్పడిన వారిని వెనకేసుకురావడం గొడ్డలి పార్టీకి రాజకీయ సంస్కృతిగా



మారిందని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. గొడ్డలి పార్టీ చేస్తున్న ఇలాంటి చర్యల వల్ల సాధారణ జీవితాలు గడిపే వ్యక్తులతో పాటు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా జైళ్లకు వెళ్లిన ఘటనలను ప్రజలకు గుర్తు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సమాజంలో విద్వేషాలను ప్రోత్సహించే ధోరణిపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఓ పక్కన గొడ్డలి పార్టీ చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరిస్తూనే... ప్రభుత్వం చేసిన మంచి పనులను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే పార్టీ శ్రేణుల ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు సమగ్రంగా వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధి... అందరికి సమాన అవకాశాలు :** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుటుపల్లి గ్రామాల్లో దశాబ్దాలుగా పెండింగులో ఉన్న భూ సమస్యలను పరిష్కరించినట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం 22-ఏ నిబంధనల పేరుతో వివాదాల్లోకి నెట్టిన భూములను దశలవారీగా క్లియర్ చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులకు ఇరిగేషన్ క్యాలెండర్ అమలు, యురియా సరఫరా కోసం ప్రత్యేక యాప్, అన్నదాత సుఖీభవ నిధుల జమ, ఈ నెలలో తల్లికి వందనం పథకం నిధుల విడుదల వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి... అందరికీ సమాన అవకాశాలు అనే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, స్థానిక అధికారులు, ఉద్యోగులతో పార్టీ యంత్రాంగం సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని ముఖ్యమంత్రి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి స్థాయిలో ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.

# సౌత్ కొరియాలో విజయవంతమైన మంత్రి లోకేష్ పర్యటన

**సియోల్ (సౌత్ కొరియా):** భారత్ - కొరియా సంబంధాల బలోపేతమే లక్ష్యంగా రిపబ్లిక్ ఆఫ్ కొరియా (సౌత్ కొరియా) ఆహ్వానం మేరకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన సౌత్ కొరియా పర్యటన విజయవంతమైంది. మంత్రి లోకేష్ బృందానికి దక్షిణ కొరియా ప్రభుత్వంతోపాటు అక్కడి పారిశ్రామికవేత్తల నుంచి సముచిత గౌరవం లభించింది. ఎల్జీ లాంటి గ్లోబల్ కంపెనీలు ప్రత్యేకంగా తమ హెడ్ క్వార్టర్స్ కు ఆహ్వానించి ఉన్నతస్థాయి బృందంతో గౌరవార్థ విందు ఇవ్వడం మంత్రి లోకేష్‌కు దక్కిన అరుదైన గౌరవం. ఈనెల 5నుంచి 11వరకు నిర్వహించిన అధికారిక పర్యటనలో 50కి పైగా కార్పోరేట్ సంస్థల నాయకత్వాన్ని కలిసి ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా లోకేష్ కోరారు. తొలిరోజు సియోల్ లో తెలుగు ప్రజలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంతో ప్రారంభమైన పర్యటన... శుక్రవారం సీఐఐ ఆధ్వర్యాన పెట్టుబడిదారులతో నిర్వహించిన రోడ్ షోతో ముగిసింది.
రాష్ట్రంతో ద్వైపాక్షిక, రాజకీయ, వాణిజ్య సహకారాన్ని బలోపేతం ప్రాధాన్యతను గుర్తిస్తూ, దక్షిణ కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ మంత్రి లోకేష్‌ను అధికారికంగా ఈ పర్యటనకు ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ తో నిర్వహించిన భేటీల అనంతరం ఎల్జీ, హ్యుందయ్, శాంసంగ్, బీఎన్ కే ఫైనాన్షియల్ వంటి దిగ్గజ కొరియన్ కార్పోరేట్ సంస్థలు, తమ ఉన్నత నాయకత్వంతో సంప్రదించి ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చాయి. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న స్పష్టమైన పారిశ్రామిక విధానాలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, అందజేస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి లోకేష్ ఇచ్చిన ప్రజెంటేషన్ తో వివిధ సంస్థల ప్రతినిధి బృందాలు ఫిదా అయ్యాయి.
పర్యటన తొలిరోజున సియోల్ లో భారత రాయబారి గౌరంగలాల్ దాస్ తో నిర్వహించిన మర్యాదపూర్వక భేటీలో కొరియా ప్రాధాన్యతారంగ పరిశ్రమలను ఏపీకి తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ విజన్‌ను ఆవిష్కరించారు. దక్షిణ కొరియా ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్ లో ఏపీఈడీబీ ఆధ్వర్యాన అపెక్స్ -- కొరియా ('ూఅస్త్రతీఖు ూతీఖుసవంష్ట్ర జుశ్‌వతీఅఖుశ్రీ జుఅస్త్రఖుస్త్రవఎవత్ - ఖశీతీఖు') పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగం (Investor facilitation and outreach cell)ను ప్రారంభించడం ఆంధ్రప్రదేశ్ ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలకు నిదర్శనం. శ్రీసిటీ పరిసరాల్లో ఇప్పటికే కొలువై ఉన్న 40కిపైగా కొరియన్ కంపెనీలతోపాటు కొత్తగా వచ్చేందుకు ఆసక్తి చూపే సంస్థలకు భరోసా ఇచ్చినట్లయింది.
ఆంధ్రప్రదేశ్ లో కేవలం రెండేళ్ల వ్యవధిలో 'కియా' సాధించిన విజయాన్ని ఉదహరిస్తూ, ఏపీ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు, 3ఎస్ మోడల్ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్), వేగవంతమైన అనుమతులపై మంత్రి లోకేష్ వివరించిన తీరుపై కొరియా మీడియా, దిగ్గజ కంపెనీలు సానుకూలంగా స్పందించాయి. ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల



మంత్రి నారా లోకేష్ బృందం పర్యటనపై కోట్రా (ఖశీతీఖు) దక్షిణాసియా విభాగాధిపతి క్యుంగ్‌హూన్ కిమ్ ప్రశంసల వర్షం కురిపిస్తూ... నారా లోకేష్ బృందానికి హ్యాట్సాఫ్ అంటూ ట్విట్టర్ లో అభినందనలు తెలపడం పర్యటన విజయవంతానికి నిదర్శనం. కొరియన్ ప్రతినిధులు మంత్రి లోకేష్ వేగం చూసి పల్లి..పల్లి మంత్రి అని కొత్త పేరు పెట్టారు. పల్లి..పల్లి అనే కొరియన్ పదానికి అర్థం త్వరగా.. త్వరగా అని.
వారంరోజుల అధికారిక పర్యటనను పెట్టుబడుల యాత్రగా మార్చిన మంత్రి లోకేష్ లౌక్యం రాష్ట్రాభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధి, కమిట్ మెంట్ ను తెలియజేస్తోంది.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

ఆదివారం, జులై 12, 2026



# కృష్ణా జిల్లా పశుసంవర్ధక శాఖ బలోపేతమే లక్ష్యం కావాలి : మంత్రి కొల్లు రవీంద్ర

**నూతన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మంగు శ్రీనివాసరావుకు మంత్రి సూచనలు**

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంవర్ధక శాఖే వెన్నెముక**

**మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఏహెచ్‌డీఓ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లాలో పశు సంపద అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలోనూ, రైతులకు ఆర్థిక సహాయం అందించడంలోనూ పశు సం వర్ధక శాఖ ముందుండాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. కృష్ణా జిల్లా పశుసంవర్ధక శాఖ నూతన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మంగు శ్రీనివాసరావు శనివారం మచిలీపట్నంలోని మంత్రి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో శాఖ పనితీరు, పశుగ్రాస కొరత, వైద్య సేవలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. "గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో పశుసంవర్ధక శాఖ పాత్ర అత్యంత కీలకం. రైతుల సంక్షేమం, పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా నూతన అధికారి బాధ్యతాయుతంగా ముందుకు సాగాలి.

అధికారులకు దిశా నిర్దేశం – ముఖ్యమైన ఆదేశాలు: సత్వర వైద్య సేవలు: పశువులకు ప్రభుత్వం అందించే ఉచిత మరియు రాయితీ వైద్య సేవలను రైతులకు చేరవేయడంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదు.

అంటువ్యాధుల నివారణ: పశువులకు సకాలంలో టీకాలు వేయడం ద్వారా అంటువ్యాధులను అరికట్టాలి. దీనిపై క్షేత్రస్థాయి (క్రింది స్థాయి) అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, పశువుల యజమానులకు నిరంతరం అవగాహన కల్పించాలి.

రైతులకు శిక్షణ: పశువుల మేత, సమతుల్య పోషకాహారం, మరియు పశువుల సంరక్షణ పద్ధతులపై రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.

పథకాల విస్తృత ప్రచారం: ప్రభుత్వం అందిస్తున్న పశు సంపద అభివృద్ధి పథకాలు, ఆర్థిక సహాయంపై గ్రామాల్లో రైతులకు ఎక్కువ అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.



మంత్రి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తాం: మంగు శ్రీనివాసరావు

మంత్రి కొల్లు రవీంద్ర సూచనలపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మంగు శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారు. మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో పశుసంవర్ధక శాఖను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. పశు యజమానులకు, రైతులకు ప్రభుత్వం తరఫున అందే ప్రతీ పథకాన్ని, లబ్ధిని నేరుగా చేర్చడంలో తమ శాఖ విశేష కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ మర్యాదపూర్వక భేటీలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.వీరంకి మధుబాబు, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, 45వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.వి. ఫణి కుమార్, ఎస్పీసీఏ (SPCA) సభ్యులు ఎ. విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నంలో ప్రజా దర్బార్ నిర్వహించి అర్జీలు స్వీకరించిన మంత్రి**

**ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచన**

**సోషల్ మీడియా దుర్వినియోగ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.శనివారం మచిలీపట్నం నగరంలోని బృందావనం థియేటర్ సమీపంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి మంత్రి ప్రజల నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈరోజు సుమారు 30 మంది ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 464 అర్జీలు అందగా, వాటిలో 357 అర్జీలకు పరిష్కారం కల్పించినట్లు చెప్పారు. మిగిలిన అర్జీలను కూడా సంబంధిత శాఖల ద్వారా నిర్దేశిత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పేర్కొన్నారు. రైతులకు ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన కొత్త భూ పాస్‌బుక్‌లను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.సోషల్ మీడియా దుర్వినియోగం, తప్పుడు సమాచార వ్యాప్తిని అరికట్టేందుకు సమగ్ర విధానాన్ని రూపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందుకోసం పలు దేశాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేస్తూ, అవసరమైన చట్టపరమైన చర్యలపై పరిశీలన జరుగుతోందని, ఈ అంశంపై ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.కార్యక్రమంలో తెలుగుదే శం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి గోపి సత్యనారాయణ,మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), కూటమి నాయకులు లోగిశెట్టి వెంకటస్వామి, లంకె శేషగిరిరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటనలో ఘోర ప్రమాదం వియత్నంలో మచిలీపట్నం దంపతుల దుర్మరణం

**ఫు క్వాక్‌లో తిరగబడిన పర్యాటక స్పీడ్‌బోట్..లావా సెల్ కంపెనీ టూర్‌లో ముంచేసిన విషాదం!ఆంధ్ర, తమిళనాడుకు చెందిన 32 మంది మృతి.. శోకసంద్రంలో బందరు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

వ్యాపార రంగంలో రాణిస్తూ, ఎంతో మందికి సుపరిచితులైన ఆ దంపతుల విదేశీ విహారయాత్ర విషాదాంతమైంది. సరదాగా గడపడానికి వెళ్లిన పర్యటన.. వారి కుటుంబాల్లో ఎప్పటికీ పూడ్చలేని తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది. వియత్నంలో జరిగిన ఘోర పర్యాటక బోటు ప్రమాదంలో మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గెల్లి కిషోర్, ఆయన సతీమణి గెల్లి జయశ్రీ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘోర కలికి బందరు నగరం ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైంది.అసలేం జరిగింది? ప్రముఖ మొబైల్ సంస్థ 'లావా సెల్' తమ వ్యాపార భాగస్వాములు, బెస్ట్ డీలర్లను ప్రోత్సహించేందుకు వియత్నం టూర్ ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే మచిలీపట్నంలో టాటా ఇండికామ్, టాటా సెల్యులార్ డీలర్ గా ఉన్న గెల్లి కిషోర్ తన భార్య జయశ్రీతో కలిసి ఈ పర్యటనకు వెళ్లారు.

ప్రమాద కాలక్రమం:జూలై 11న వియత్నంలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన ఫు క్వాక్ పరిధిలోని ఆన్ థోయ్ ద్వీపసమూహం (హోన్ మే రుట్) వద్ద పర్యాటకులు స్పీడ్‌బోట్‌లో విహరిస్తున్నారు. అంతా సాఫీగా సాగుతుందనుకునే లోపే.. సముద్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బలమైన గాలులు, రాకాసి కెరటాల ధాటికి స్పీడ్‌బోట్ నియంత్రణ కోల్పోయి సముద్రంలో బోర్లా పడింది.32 మంది దుర్మరణం: వియత్నం ప్రభుత్వం అధికారిక ప్రకటనఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక సహాయక బృందాలు రంగంలోకి దిగినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్, తమిళ నా డు రాష్ట్రాలకు చెందిన యాత్రికులతో సహా మొత్తం 32 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వియత్నం ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించింది. మృతుల్లో బందరుకు చెందిన గెల్లి కిషోర్, జయ శ్రీ దంపతులు ఉండటంతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన భార్యా భర్తలు ఇద్దరూ ఒకేసారి అనంత లోకాలకు తరలిపోవడంతో బంధువులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు.స్వదేశానికి మృతదేహాల తరలింపు: రంగంలోకి కేంద్ర ప్రభుత్వంప్రమాద తీవ్రత దృష్ట్యా భారత ప్రభుత్వం తక్షణమే స్పందించింది. వియత్నంలోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది.చట్టపరమైన ప్రక్రి యల న్నీ వేగంగా పూర్తి చేశారు.మృతదేహాలను ప్రత్యేక విమానం ద్వారా భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.మరో రెండు రోజుల్లో గెల్లి దంపతుల పార్థివ దేహాలు మచిలీపట్నానికి చేరుకునే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.కన్నీరు మున్నీరవుతున్న వ్యాపార వర్గాలు.. ప్రముఖుల సంతాపంగెల్లి కిషోర్ మచిలీపట్నం వ్యాపార రంగంలో ఎంతో యాక్టివ్‌గా ఉండేవారు. ఆయన మరణ వార్త వినగానే స్థానిక వ్యాపార వర్గాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. బందరుకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు గెల్లి దంపతుల మృతికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట కాలంలో భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.




# వియత్నాం విషాదం బాధిత కుటుంబాలకు సర్కార్ అండ

**ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సమీక్ష..**

**మచిలీపట్నం కుటుంబానికి మంత్రి కొల్లు రవీంద్ర భరోసా**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

వియత్నాంలో జరిగిన ఘోర ప్రమాదంలో పలువురు భారతీయులు మృతి చెందడం అత్యంత పరాకాష్ట, బాధాకరమని రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం మచిలీపట్నంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు."బాధిత కుటుంబాలు అధైర్యపడొద్దు.. ప్రభుత్వం తరఫున వియత్నాం వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తాం."

రంగంలోకి ముఖ్యమంత్రి, మంత్రులు: వియత్నాం ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అలర్ట్ అయ్యారు. భారత ఎంబసీ (రాయబార కార్యాలయం) అధికారులతో నిరంతరం మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు.బాధిత కుటుంబానికి ఫోన్: మచిలీపట్నానికి చెందిన గెల్లి కిషోర్ కుటుంబ సభ్యులతో మంత్రి కొల్లు రవీంద్ర ఫోన్‌లో మాట్లాడారు. వారి క్షేమ సమాచారాలు, ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఖర్చులతో విదేశీ ప్రయాణం: వియత్నాంలో ఉన్న తమ వారి వద్దకు వెళ్లాలనుకునే బాధిత కుటుంబ సభ్యులకు అవసరమైన వీసా, పాస్‌పోర్ట్, ప్రయాణ ఏర్పాట్లన్నింటినీ ప్రభుత్వమే దగ్గరుండి చూసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు:ఎంబసీతో నిరంతర సంప్రదింపులు: మృతదేహాలను త్వరగా స్వదేశానికి రప్పించడం, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంపై కేంద్ర విదేశాంగ శాఖ, ఎంబసీ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుంటోంది.

క్షేత్రస్థాయిలో సాయం: బాధితులకు ఎలాంటి అవసరం వచ్చినా తక్షణమే స్పందించేలా ప్రత్యేక అధికారులను అందుబాటులో ఉంచారు.ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులు ఎవరూ ఒంటరి వాళ్లు కాదని, కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర పునరుద్ఘాటించారు.

# జాతీయ లోక్ అదాలత్ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది

**రాజీ మార్గమే శాంతి, ఆనందానికి మార్గం : జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణ జిల్లా

వివాదాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవితం గడపాలంటే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి పిలుపునిచ్చారు.శనివారం ఉదయం మచిలీపట్నం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్‌లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.మనిషి జీవితంలో ఆనందం ఎంతో ముఖ్యమని, ఆనందమే ఆయుష్షును పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. ఆ ఆనందాన్ని పొందాలంటే వివాదాలకు దూరంగా ఉండాలని, వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం లోక్ అదాలత్‌లను ఆశ్రయించాలని సూచించారు.కోర్టుల చుట్టూ సంవత్సరాల పాటు తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకునే బదులు పరస్పర రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటే ఇరు పక్షాలు సంతృప్తితో, ప్రశాంతంగా జీవించగలవని తెలిపారు. రాజీ ద్వారా పరిష్కారం పొందడం వల్ల ఎవరూ ఓడిపోరని, ఇరువర్గాలూ గెలిచినట్లేనని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ లోక్ అదాలత్‌కు వచ్చిన ప్రతి ఒక్కరూ తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకునేలా ముందుకు రావాలని ఆయన కోరారు. జిల్లాలో ఎక్కడెక్కడ కోర్టులు ఉన్నాయో అన్ని కోర్టులలో లోక్ అదాలత్ బెంచ్‌లు ఏర్పాటు చేశామని, కేసులకు సంబంధించిన వివరాలను అధికారులు, న్యాయ సిబ్బంది పూర్తిగా వివరిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. వరలక్ష్మి, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. సునీత, పోక్సో కోర్టు న్యాయమూర్తి జి. వెంకటేశ్వర్లు, తొమ్మిదో అదనపు జిల్లా న్యాయమూర్తి రాజా వెంకటాద్రి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, న్యాయవాదులు, న్యాయ శాఖ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో యూరియా కొరత లేదు..

**ప్రతి రైతుకు, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది**

**గతేడాదితో పోలిస్తే రెట్టింపు యూరియా విక్రయాలు**

**54,805 మంది రైతులు ఇప్పటికే యూరియా కొనుగోలు**

**ఫెర్టిలైజర్ సప్లై యాప్‌తో పారదర్శక సరఫరా**

**స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యేక సహాయం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

జిల్లాలో యూరియా కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి రైతుకు, ప్రతి మడికి, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియాను అందించే బాధ్యతను ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన యూరియా లభ్యత, సరఫరా వ్యవస్థపై వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని తెలిపారు. గత ఏడాది జూన్ నెలాఖరు నాటికి జిల్లాలో 4,732 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని, ఈ ఏడాది అదే కాలానికి ఇప్పటికే 10,088 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపు స్థాయిలో యూరియా పంపిణీ జరిగిందని చెప్పారు.ఇప్పటివరకు జిల్లాలో 54,805 మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారని, జిల్లాలో తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు అవసరానికి మించి ముందుగానే కొనుగోలు చేయకుండా, అందరికీ సమానంగా యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఫెర్టిలైజర్ సప్లై యాప్‌ను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ యాప్ అమలుకు రాష్ట్రంలో కృష్ణా, కాకినాడ జిల్లాలను పైలట్ జిల్లాలుగా ఎంపిక చేశారని చెప్పారు. కొత్త వ్యవస్థ ప్రారంభంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైనా, వాటిని వెంటనే కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం యూరియా సరఫరా ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, అప్పుడప్పుడు సర్వర్ నెమ్మదించడం వంటి స్వల్ప సమస్యలు మినహా ఎలాంటి ఇబ్బందులు లేవని వివరించారు.స్మార్ట్‌ఫోన్ లేని రైతులు కూడా ఇబ్బంది పడకుండా ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రత్యేక సహాయ కేంద్రాలు (హెల్ప్‌డెస్క్‌లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతుల తరఫున యాప్‌లో బుకింగ్ చేయించే ఏర్పాట్లు చేశామని, రైతుల సొంత మొబైల్ లేదా అందుబాటులో ఉన్న స్మార్ట్‌ఫోన్ ద్వారా కూడా నమోదు చేసే అవకాశం కల్పించామని చెప్పారు. స్మార్ట్‌ఫోన్ లేకపోవడం లేదా నిరక్షరాస్యత కారణంగా ఏ రైతుకూ యూరియా అందక ఇబ్బంది పడిన ఘటన తమ దృష్టికి రాలేదన్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి జ్యోతి రామణి, మార్క్‌ఫెడ్ డిఎం మురళీ కిషోర్, అగ్రికల్చర్ ఆఫీసర్ శాంతి పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి బాధితులకు అండగా నిలవాలి

**ఎంపీ ఎమ్మెల్యేలు బాధితులకు న్యాయం చేయాలి**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

పాత రాజ రాజేశ్వరి పేట ఇళ్ల పట్టాలసమస్యకి పరిష్కారం ఎప్పుడూ చూపిస్తారని స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎంపీ కేశినేని శివనాథ్ డిమాండ్ చేస్తున్నాం.బుడమేరు అన్నా 30 రోజులకు శాంతించి ఈ ప్రాంత ప్రజల్ని బయటవేసింది గానీ కూటమి ప్రజాప్రతినిధులు వీరి జీవితాల్ని ఇబ్బంది పెడుతున్నా, రైల్వే శాఖ పదే పదే నోటీసులు ఇస్తున్న కూటమి నాయకులు ఎందుకు స్పందించడం లేదు 1000 కి పైగా కుటుంబాలు, 4000 మంది కి పైగా ప్రజలు, 50 సంవత్సరాలుగా స్తిర నివాస ఉంటున్న ఎందుకు వీరికి శాశ్వత పరిష్కారం చూపించలేకపోతున్నారు అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్న.ఎందుకు పాత రాజా రాజేశ్వరి పేట పేద ప్రజలు పై రైల్వే శాఖకు అంత కక్ష.ఇక్కడ ఏమైనా అభివృద్ధి కార్యక్రమాలుకు బ్లూ ప్రింట్ తయారయ్యిందా ,ఇక్కడకొత్త రైల్వే లైన్ లు నిర్మాణం లేకున్నా ఎందుకు పాత రాజరాజేశ్వరి పేట వాసులకు పదేపదే నోటీసులు ఇస్తు ఎందుకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారో రైల్వే అధికారులు సమాధానం చెప్పాలి. రైల్వే శాఖ వారు ప్రత్యన్నాయ స్థలం రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగి తీసుకోవచ్చు తద్వారా మీ కొత్త ఆఫీస్లు ఏవైనా నిర్మాణం చేసుకోవాలంటే ఆ ప్రాంతానికి వెళ్ళ వచ్చు గతంలో కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నోటీస్ లు ఇస్తే ఆ రోజు కూడా నేను ప్రతిపక్షంలో ఉన్న బలంగా పాత రాజరాజేశ్వరి పేట వాసులతో కలిసి పోరాటం చేశా. ఆరోజు కూడా జగన్ మోహన్ రెడ్డి కూడా రైల్వే వారికి ప్రత్యామ్నాయ స్థలం చూపిస్తే మాకు ఆ స్థలం సరిపోలేదని సాకులు చూపించి ఎందుకు ఈ సమస్యని కొనసాగిస్తున్నారని మేము రైల్వే అధికారులను సూటిగాప్రశ్నిస్తున్నాం.కావాలనే రైల్వే అధికారులు పాత రాజా రాజేశ్వరి పేట ప్రజల మీద కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారు.మేము రేపు సోమవారం ఈ సమస్య మీద రైల్వే వి ఆర్ ఎం మాట్లాతా.రైల్వే వారు కచ్చితంగా ప్రత్యామ్నాయ స్థలం తీసుకోవాలి ఆర్ఆర్ పేట వాసులకు శాశ్వత పరిష్కారం చూపాలి నేను ఎమ్మెల్యే కాలేకపోయాను , నేనే ఎమ్మెల్యే అయితే ఈ సమస్య కు సునాయాసంగా నేనే పరిష్కారం చూపించే వాడిని స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి వచ్చి ఈ ప్రాంత ప్రజలకు సమస్యపై ఒక అరగంట సమయం కేటాయించలేకపోతున్నారా, మీకు ఓట్లు వేసిన పాపానికి పశ్చిమ నియోజకవర్గం ప్రజలు రోడ్లమీద నిలబడాలా సుజనా చౌదరి గత సంవత్సరం కూడా ఎంపీ కేసినేని చిన్ని వచ్చి ఈ సమస్యకు పరి ష్కారం చూపిస్తాం అని మాట్లాడి వెళ్లారు ఎంపీ చిత్త శుద్ధి తో పని చేస్తే మీ స్థాయిలో ఈ సమస్యకు పరిష్కారం చూపించగలుగుతారు ఆర్టీసీ స్థలాన్ని లులు మాల్ కి వ్యాపారం చేసుకోవడానికి ఇవ్వడానికి చూపించిన శ్రద్ధ, ఎయిర్ పోర్ట్ ల దగ్గర అధికారులతో మాట్లాడడానికి చూపించిన శ్రద్ధ, క్రికెట్ స్టేడియాలపై చూపించిన శ్రద్ధ, పాత రాజరాజేశ్వరి పేట వాసుల మీద కూడా చూపిస్తే ఈ సమస్య చాలా చిన్నది పరిష్కారం అయిపోతుందని కూడా కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేస్తున్న.కచ్చితంగా వీరి సమస్యకి శాశ్వత పరిష్కారం చూపించాలి లేనిపక్షంలో మా పోరాటం ఉధృతం చేస్తాం.ఈకార్యక్రమంలోపాండు ,జాఫర్ ,షాహీనా ,ఖుర్షిదా తమ్మారావు మరియు పాత రాజరాజేశ్వరి పేట వాసులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 12 జూలై 2026

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి: రెడ్డి అప్పల నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జరిగిన భుజం శస్త్రచికిత్స విజయవంతం కావడం సంతోషకరమని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలోకి తిరిగి రావాలని ఏపీ ఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు ఆకాంక్షించారు.పవన్ కళ్యాణ్ ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే నాయకుడని పేర్కొన్న ఆయన,గత పదేళ్లకు పైగా భుజం నొప్పిని భరిస్తూనే ప్రజాసేవను కొనసా గించడం ఆయన అంకితభావానికి నిదర్శన మన్నారు.భగవంతుని కృపతో ఆయన త్వరగా కోలు కుని మరింత ఉత్సాహంతో ప్రజల మధ్యకు వచ్చి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## షరతులు లేకుండా మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేయాలి: ఎన్ఎఫ్ఐడబ్ల్యూ




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణన, డి-లిమిటేషన్‌తో ముడిపెట్టకుండా తక్షణమే దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కొల్లూరి సుధారాణి, ఏరియా సమితి సభ్యురాలు ఉప్పులూరి భవాని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు పెద్ద పోస్టాఫీస్ వద్ద రక్త వేలి ముద్రలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖలు పంపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయడం తగదని, ఎలాంటి షరతులు లేకుండా 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.మహిళల హక్కులు, సాధికారత కోసం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఏరియా సమితి ఉపాధ్యక్షురాలు గొర్లి స్వాతి, సభ్యులు ఉప్పులూరి లక్ష్మి, మావూరి విజయతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## దెందులూరులో నిత్య ప్రజా దర్బార్: రైతులకు అండగా ఉంటాం

### -ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన నిత్య ప్రజా దర్బార్‌లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, రైతుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, సాగునీటి లభ్యత, ఎల్ నినో ప్రభావంపై చర్చించారు.ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం వ్యవసాయ, నీటి పారుదల శాఖలతో సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతాంగానికి సాగునీరు అందించేందుకు అన్ని విధాలా కృషి చేస్తోందని భరోసా ఇచ్చారు.భూగర్భ జలాలే భవిష్యత్‌కు ఆధారమని పేర్కొంటూ, "జల ధార - జల హారతి" కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ భూగర్భ జలాల పరిరక్షణకు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, వాటి సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

### -టీడీపీ శ్రేణులకు కొత్తపేట మండల నాయకుల పిలుపు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఈ నెల 13న కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక--పిచ్చుకలంక ప్రాంతంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో మండల టీడీపీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ అధ్యక్షతన నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని రైతులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, కార్యకర్తల బాధ్యతలు, సమన్వయంపై సమావేశంలో దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లి ఎం. భీమారావు, వైస్ ఛైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పల్లి ఏసు, చవల జగన్నాథం, మండల ప్రధాన కార్యదర్శి కదలి భీమా, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇన్‌చార్జిలు, రైతు విభాగం నాయకులు, సొసైటీ ఛైర్మన్లు, మండలంలోని పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 13న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా

## ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 13.వ తేదీ నాడు పోలవరం పర్యటన నేపథ్యంలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పై ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి పరిశీలించారు.ఈ నెల 13 వ తేదీ నాడు పోలవరం ప్రాజెక్టు పర్యటించనున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లలో భాగంగా అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ వై ప్రసాద్ రావు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అధికారులు పాల్గొని ముఖ్య మంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా సమీక్షించారు.ఈ సంద ర్భంగా పర్యటన మార్గాలు, సభా ప్రాంగణం, హెలిప్యాడ్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బారికేడింగ్, వీఐపీ భద్రత, ప్రజల రాకపోక లు, అత్యవసర సేవలు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారు లకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమము లో రెవిన్యూ అధికారులు పోలవరం ప్రాజెక్టు అధికారులు ఎస్ బి ఇన్స్పెక్టర్ ఎం.వి.ఎస్ మల్లేశ్వర రావు, పోలవరం ఇన్స్పెక్టర్, ఎస్ఐ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం - ఏలూరులో లేజర్ రన్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో నిర్వహించిన 10వ ఏపీ ఇంటర్-డిస్ట్రిక్ట్ మోడరన్ పెంటాథ్లాన్ లేజర్ రన్ ఛాంపియన్‌షిప్--2026 పోటీలను శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏఎస్ఆర్ స్టేడియంలో రన్నింగ్ ట్రాక్ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఏలూరుకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తోందని, ఈ నెల 15 నుంచి జరిగే అమరావతి ఛాంపియన్‌షిప్‌లో క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## లంక పాకల ఆశ్రమ పాఠశాలలో 8,9,10 తరగతులు కొనసాగించాలి. సిపిఎం

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు



వేలేరుపాడు మండలం కోయదా నుంచి బుట్టాయిగూడెం మండలం లంకపాకలకు తరలించి కొనసాగిస్తున్న ఆశ్రమ పాఠశాలలో తరగతుల కుదింపు సరికాదని ఎమ్మెల్యే చెర్రీ బాలరాజుకు సిపిఎం నాయకులు వినతి పత్రం అందించారు. వేలేరుపాడు మండలం కోయిదాలో 1963 నుంచి పాఠశాలలో ఎంతోమంది ఆదివాసి గిరిజనులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు కారణంగా ఈ పాఠశాలను సురక్షిత ప్రాంతాల తరలింపులో భాగంగా లక్కపాకల గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రస్తుతం ప్రభుత్వం రిలైజేషన్ పేరుతో ఎనిమిది తొమ్మిది పది తరగతులను కుదించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇదే జరిగితే విద్యార్థులు వారి తల్లితండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. డ్రాప్ అవుట్ పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుందని, కావున ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసం హరించుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నా రు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందిస్తూ తాను సంబంధిత అధికారులతో మాట్లాడి యధా విధిగా తరగతులు కొనసాగించగలనని హామీ ఇచ్చినట్లు సిపిఎం నాయకులు ధర్మల రమేష్, కారం వెంకటరావు, కుంజా లక్ష్మయ్యలు తెలిపారు.

## వృద్ధురాలుకి ఫ్యాన్ బహుకరించిన సీఐ రఘు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పోలీసులకి కఠినమైన మనస్తత్వమే కాదు, మానవత్వంతో కూడిన మృదు స్వభావం కూడా కలిగి ఉంటారని నిరూపించారు నరసాపురం సిఐ ఆకుల రఘు. పట్టణంలోని ఒంటరి వృద్ధ మహిళ ఒకరు కనీసం ఫ్యాన్ సౌకర్యం లేక ఉక్క పోత తో ఇబ్బంది పడుతూ ఉండడం సీఐ రఘు దృష్టికి వచ్చింది. దీంతో సీఐ రఘు తన సొంత ఖర్చుతో ఒక ఫ్యాన్ కొనుగోలు చేసి వృద్ధురాలి ఇంటికి బిగించే ఏర్పాటు చేశారు. దీంతో వృద్ధురాలు సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్ ముత్యాలరావు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా ఈయూ డైమండ్ జూబ్లీ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



ఘనంగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఈ యూ) 75 సంవత్సరాల వేడుకలు. ఏ పి పి డి టీ ఎంప్లాయిస్ యూనియన్ 75 డైమండ్ జూబ్లీ సందర్భంగా నూజివీడు డిపో వద్ద ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సభ్యులు చలసాని రామారావు ఎంప్లాయిస్ యూనియన్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామారావు మాట్లాడుతూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 75 సంవత్సరాల కాలంలో ఆర్టీసీ కార్మికులకు అండగా నిలబడి, వారి హక్కుల కోసం, కార్మికుల జీతాలు, ఇతర బెనిఫిట్స్ కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసింది. ప్రతి కార్మికుడి సమస్య మీద పనిచేస్తూ, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఎన్నో పోరాటాలు చేసింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల. పుల్లారావు, డిపో అధ్యక్షులు ఎం చిరంజీవి, డిపో సెక్రటరీ ఈ వి కుమార్, రీజినల్ కమిటీ సభ్యులు గంగాధర రావు, రంగు శ్రీనివాస్ రావు నూజివీడు ఆర్టీసీ డిపో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మెటా గేట్' శిక్షణ రెండో ఎమ్ఓయూ ఖరారు

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



రాజీవ్ గాంధీ నాలెడ్జ్ టెక్నాలజీస్ విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) నూజివీడు క్యాంపస్‌లో మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ (ఎంఎంఈ) విభాగ విద్యార్థుల కోసం ప్రముఖ కోచింగ్ సంస్థ 'మెటా గేట్' ఆధ్వర్యంలో ప్రత్యేక గేట్ (గేట్ ) శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.దీనికి గేట్ మెటలర్జీ అకడమిక్ హెడ్ శుభదీప్ పాల్ హాజరయ్యారు. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించి, ఉన్నత విద్యా రంగంలో అద్భుతమైన అవకాశాలను అందుకోవ డమే లక్ష్యంగా హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ సెల్ (హెచ్ ఈ సి ఈ సెల్ ) ద్వారా విశ్వవిద్యాలయ పరిపాలనా విభాగం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణ రావు, రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్, పరిపాలనాధికారి డా. బి. లక్ష్మణరావు, ఎంఎంఈ విభాగపు హెచ్ఓడీ వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి, విద్యార్థులకు అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఎంఎంఈ విద్యార్థు లకు అత్యంత క్రమబద్ధమైన ప్రణాళికతో కూడిన కోచింగ్ మరియు పరీక్షా ప్రిపరేషన్ మార్గదర్శకాలను నిపుణులు అందించారు. అంతేకాకుండా, గేట్ పరీక్ష ద్వారా జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో లభించే ఉన్నత విద్యా సదుపాయాలు, పరిశోధనా అవకాశాలపై విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పించారు. ఈ శిక్షణ విద్యార్థుల్లో సన్నద్ధతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడింది.

పీయూసీ విద్యార్థుల కోసం రెండో 'ఎమ్ఓయూ' (ఎం ఓ యూ )ఇదే తరుణంలో, పీయూసీ విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా విశ్వవిద్యాలయం మరో కీలక అడుగు వేసింది. విద్యార్థులకు ప్రారంభ దశలోనే సబ్జెక్టులపై గట్టి పట్టు సాధించేందుకు వీలుగా 'మెటా గేట్ (బ్రిడ్జ్ కోర్స్)' నిర్వహణ కొరకు సదరు సంస్థతో రెండో అవగాహన ఒప్పందం (ఎమ్ఓయూ) కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది కాగలదని విశ్వవిద్యాలయ అధికారులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ అకడమిక్ డీన్ దువ్వూరి శ్రావణి, ఈఐటిపి డీన్ శ్యామ్, సెంట్రల్ ఫైనాన్స్ ఆఫీసర్ డా. నాగార్జున దేవి, ఎం.ఎం.ఈ శాఖాధిపతి వీరశ్రీను, హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కాంపిటేటివ్ సెల్ కోఆర్డినేటర్ డా.రామకృష్ణ, డా. వెంకటేశ్వర్లు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి సన్నిధి లో ఐ ఆర్ ఎస్ అధికారి రాంప్రసాద్ దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం డీఎం రాంప్రసాద్ గుప్తా ఐ.ఆర్.ఏ ఎస్. దంపతులు విశాఖపట్నం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారిని పార్వతి దేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణప్ప వీరబాబు కి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు, సూపరింటెండెంట్ వాసు, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్వా రైతు రామసూరి రాజుకు ఘనసత్కారం


ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో ఎంపెడ ఆధ్వర్యంలో రొయ్య పిల్లల నాణ్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుంటూ సాగును వదిలిపెట్టకుండా చేస్తున్న ఆక్వా రైతు పెన్మెత్స వెంకట రామ సూర్యనారాయణ రాజు( రామసూరి రాజు)ను ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు బోనం వెంకట నరసయ్య( చినబాబు), మేడిది జాన్ డేవిడ్ రాజు నేతృతంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పెన్మెత్స సత్యనారాయణ రాజు, ఎంపెడ అధికారులు, ఫిషరీస్ శాఖ అధికారులు, అధిక సంఖ్యలో ఆక్వారైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 13న రాష్ట్ర ముఖ్యమంత్రి పోలవరం రాక.. ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 13వ తేదీన పోలవరం విచ్చేసి, ప్రాజెక్ట్ పనుల ప్రగతిని పరిశీలిస్తారు. ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం 1. 05 ని.లకు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి సమీపంలోని వేమగిరి నుండి హెలికాప్టర్ లో బయలుదేరి, 1. 20 ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ కి చేరుకుంటారు. ప్రజాప్రతినిధులను, అధికారులను కలుసుకుంటారు. అనంతరం 2 గంటల నుండి 5. 15 ని.ల వరకు పోలవరం ప్రాజెక్ట్ లోని ఈసిఆర్ఎఫ్ గాప్-2, పవర్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్ష, పాత్రికేయుల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 5. 20 ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ నుండి హెలికాప్టర్ ద్వారా గుంటూరు జిల్లా తాడేపల్లి బయలుదేరి వెళతారు.

# ప్రశ్నించే గొంతుల్ని చంద్రబాబు అణగదొక్కలేరు

- టాస్క్ ఫోర్స్, కమిటీలకు మేం భయపడం
- కూటమి సర్కార్ అరాచకాల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం
- ప్రజాహితం వదిలేసిన కేబినెట్ భేటీలు
- జనం సమస్యలు వదిలి సోషల్ మీడియాపై చర్చలా?
- సోషల్ మీడియా అరాచకాలకు పుట్టిల్లు టీడీపీయే
- ప్రశ్నించే వారిపై దాడులు చంద్రబాబుకు అలవాటే
- మీ చేతుల్లోనే 80 శాతం మీడియా, సోషల్ మీడియా
- పొలిటికల్ ఎథిక్స్ గురించి చంద్రబాబు నీతులా ?
- పెయిడ్ ఆర్టిస్టులతో వైఎస్సార్సీపీపై విషప్రచారం
- సిగ్గులేకుండా సోషల్ మీడియా కట్టడికి చర్చలా ?
- సాయికృష్ణ కేసుతో పోలీసుల్లోనూ భయాలు
- చంద్రబాబుపై పోలీసులకు నమ్మకం పోయింది
- వారిలో స్థైర్యం నింపడానికే ఇలాంటి కుట్రలు
- సోషల్ మీడియా కట్టడితో ఎవరినీ భయపెట్టలేరు
- మాజీమంత్రి పేర్ని నాని

ప్రజాభూమి ప్రతినిధి-తాడేపల్లి

విజయవాడలో సాయికృష్ణ ఘటనతో పోలీసుల్లో చంద్రబాబుపై, కూటమి సర్కార్ పై పోలీసుల్లో నమ్మకం సడలిపోయింది, తిరిగి వారిలో నమ్మకం కల్పించడానికే సోషల్ మీడియాపై కేసులు అంటూ మరో కుట్రకు చంద్రబాబు తెరలేపారని మాజీ మంత్రి, కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. కేబినెట్ భేటీల్లో చర్చకు ఎన్నో ప్రజా సమస్యలు ఉన్నా, వాటిని వదిలేసి సోషల్ మీడియాపై చర్యల గురించి చర్చలు జరపడం ఏంటో అర్ధం కావడం లేదన్నారు. మీరు ఎన్ని టాస్క్ ఫోర్స్ లు, సబ్ కమిటీలు వేసినా సోషల్ మీడియాలో ప్రశ్నించే గొంతుల్ని అడ్డుకోలేరని పేర్ని నాని తేల్చిచెప్పారు. ఏపీ కేబినెట్ సమావేశంలో ప్రజలకు ఏం కావాలి, ఎన్నికల్లో ఏం హామీలిచ్చాం, హద్దులు లేకుండా చేసుకుపోతున్న అప్పుల్ని ఎలా తగ్గించుకోవాలి, గుదిబండగా మారుతున్న అమరావతిని ఏం చేయాలి, చంద్రబాబు, నారాయణ గబగబా ఇళ్లు నిర్మించుకుంటూ, రైతులకు మాత్రం ప్లాట్లు చూపించలేని పరిస్థితులపై మాత్రం ఎలాంటి చర్చ లేదు. కానీ సోషల్ మీడియా మీద కొంత చర్చించామని సమాచార మంత్రి ఏమాత్రం బెంగలేకుండా చెబుతున్నారు. సోషల్ మీడియా సమాజానికి ఇబ్బందికరమైన రోగంగా మారిపోయిందని మంత్రిమండలి ఆవేదన వ్యక్తం చేసిందట. సోషల్ మీడియా అకృత్యాలకు పుట్టిల్లు టీడీపీ అయితే, ఇవాళ ఆ పార్టీ నడుపుతున్న ప్రభుత్వం అదే సోషల్ మీడియా వికృతరూపం గురించి మంత్రులు బాధపడుతున్నారట. ఏంటీ పనికిమాలిన చేష్టలు ?, అసలు సోషల్ మీడియా వికృత చేష్టలకు అసలు కారణం టీడీపీయే. దశాబ్దాలుగా మీడియాను చెరబట్టి, తనను విమర్శించే, తనను ప్రశ్నించే, వ్యతిరేకించే వారిపై దాడి చేయించడం చంద్రబాబుకు అలవాటే. ఐటీడీపీ పేరుతో ఓ విష వృక్షాన్ని తయారు చేసుకుని, దాని ద్వారా వందలాది యూట్యూబ్ ఛానళ్లను సృష్టించింది నిజం కాదా ? రాజకీయ ప్రత్యర్థులపై విషాన్ని చిమ్మిస్తూ, ఇంకా శునకానందం తీరక ఐటీడీపీ విషపు కొమ్మలు, రెమ్మలు విస్తరించాయి. బరితెగింపుకు హద్దు లేకుండా ప్రత్యర్థి రాజకీయ నాయకుల ఇంట్లో ఆడవాళ్లపై పోస్టులు మార్ఫింగ్ లు చేసి పెడుతున్నారు. గతంలో ముఖ్యమంత్రి స్థానంలో ఉండగా జగన్మోహన్ రెడ్డి విషయంలో ఎంత జుగుప్సా కరంగా ఫొటోలు, వీడియోలు చేయించిన విషయం మర్చిపోయారా ? ఇప్పటికీ ఆ అకౌంట్లు సజీవంగానే ఉన్నాయి. అధికారంలో లేని విపక్ష నేత కుటుంబాన్ని టార్గెట్ చేస్తూనే ఉన్నారు.

80 శాతం మెయిన్ స్ట్రీమ్ మీడియాతో పాటు 80 శాతం సోషల్ మీడియాను సైతం మీ కబంధ హస్తాల్లో పెట్టుకుని, చంద్రబాబు ఇవాళ ఏమీ తెలియనట్లు మాట్లాడుతున్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో తమ పార్టీ నేతలకు చంద్రబాబు గతంలో విపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన ఆదేశాలే ఇందుకు నిదర్శనం. ప్రతీ నియోజకవర్గంలో సోషల్ మీడియాను వాడుకుంటూ, టిక్ టాక్ ద్వారా వీడియోలు చేయించాలని ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఎవరికి పాపులర్ ఛానల్ ఉందో, ఎవరికి ఎక్కువ రీచ్ ఉందో వారికి డబ్బులిచ్చి వాడుకుందామని చెప్పారు. కానీ ఇప్పుడు మాత్రం సోషల్ మీడియా గురించి గుండెలు బాదుకుంటున్నారు. ఇదంతా చూస్తుంటే ఏహ్యాభావం దాటి విచారించే స్ధితికి వచ్చేశాడు. నిన్న కేబినెట్లో పొలిటికల్ ఎథిక్స్ గురించి చంద్రబాబు మాట్లాడటం పిచ్చి పరాకాష్టకు చేరుకోవడం కాదా అని అడుగుతున్నాం. ఆంధ్రజ్యోతిలో వెంకటకృష్ణ అనే వ్యక్తి కూర్చుని జగన్మోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి సమాధి దగ్గర కూర్చుని ఏదో మాట్లాడారని పిచ్చికూతలు కూస్తున్నాడు. కానీ చంద్రబాబు సిగ్గు లేకుండా ఎన్టీఆర్ కు ఏమని దండలు వేస్తున్నాడు ?, హరికృష్ణ సమాధి దగ్గరి కెళ్లి దగ్గుబాటి వెంకటేశ్వరరావును వాటేసుకుని ఏమని చెప్తున్నాడో చెప్పగలరా ? వ్యక్తిత్వ హననాలు చేస్తూ పైశాచికానందం పొందుతున్నారు. ఇప్పటికీ 90 శాతం టీవీలు, పేపర్లు లాగేసుకుని ఎవర్ని తిట్టమంటే వాళ్లను తిడతారు, ఆకాశానికి లేపమంటే లేపుతారు. ఇంకా ఏం కావాలి మీకు ? కమ్మ కులంలో పుట్టిన శ్వేత అనే మహిళ స్వాతి రెడ్డి అనే అకౌంట్ పెట్టుకుని నాదెండ్ల బ్రహ్మం చౌదరిని పెట్టి చేసుకుంది. ఆవిడ పెట్టే వీడియోలు అంతా జగన్మోహన్ రెడ్డి గారెపైనే, యష్ అనే మరో వ్యక్తి కూడా చంద్రబాబు, లోకేష్ తో ఫొటోలు దిగుతూ కనిపిస్తున్నాడు. ఇవన్నీ టీడీపీ సోషల్ మీడియా విషపు కొమ్మలే. వీళు పెట్టే సోషల్ మీడియా పోస్టులు చంద్రబాబు నీచానికి పరాకాష్ట. మా పార్టీ కండువా వేయించి మరో నీచుడితో మా ఇంట్లోఆడవాళ్లను కూడా వదలకుండా నీచంగా మాట్లాడిస్తారు. సోషల్ మీడియా నిండా ఇలాంటి వాళ్ల ఖాతాలు, దారుణమైన పోస్టులు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి అరాచకాలు చేసి సోషల్ మీడియా చెడిపోయిందని తండ్రీ కొడుకులు మాట్లాడుతున్నారు.

తెలంగాణలో సైకోగా మారి ఆరుగురిని చంపిన హంతకుడికీ, జగన్మోహన్ రెడ్డి గారికీ దగ్గరిపోలికలు ఉన్నాయంట. మీకు , మీ అబ్బాయికి ఎవరితో పోలికలు ఉన్నాయో చూసుకున్నారా ?, 40 ఏళ్లకు పైగా రాజకీయాల్లో ఉన్న వ్యక్తి మాట్లాడే మాటలేనా ఇవి ? రాజకీయ సంస్కారం లేని మీ అనుభవం ఎవరికి పనికొస్తుందో చెప్పాలి. జనం కష్టార్జితంలోని నుంచి 210 కోట్లు మీ డబ్బా కొట్టుకోవడానికి ఖర్చు పెట్టారనడానికి ఎన్నో జీవోలు సాక్షాలుగా ఉన్నాయి. అయినా మీ దోపిడీని, అకృత్యాల్ని ఎవరూ ప్రశ్నించకూడదా ? మీ తప్పుల్ని ప్రశ్నించే వారిని అణచివేయడం మీకు కొత్త కాదు కదా. గతంలో అంగన్ వాడీ కార్యకర్తల్ని గుర్రాలతో తొక్కించడం, కరెంటు ఛార్జీలు తగ్గించమని అడిగితే ముగ్గురు కమ్యూనిస్టుల్ని కాల్చివేయడం మర్చిపోయారా ? అక్కడితో మీ దుశ్చర్యలు ఏమైనా ఆగాయా, ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఇవాళ అమరావతికి అవసరం లేని, సంబంధం లేని నాలుగు గ్రామాల భూముల్ని దాడులు, దుర్మార్గాలతో బలవంతంగా సేకరించడం లేదా ? కేబినెట్ లో చర్చించడానికి మీకు సమస్యలే దొరకలేదా ? రాష్ట్రంలో రైతులు గిట్టుబాటు ధరల్లేక ఇబ్బందులు పడుతున్నారు, మహిళలు భద్రత లేకుండా అకృత్యాలకు బలవుతున్నారు, మరోవైపు వైఎస్సార్సీపీని అణగదొక్కేందుకు మాత్రమే పోలీసుల్ని వాడుతున్నారు. రెండేళ్లలో ఏ కేబినెట్ భేటీని అయినా ప్రజాహితం కోసం చంద్రబాబు వాడుకున్నారా ?, ఒక్కరికి అయినా ఉద్యోగ కల్పన చేశారా ? ప్రతీ ఏడాదీ జాబ్ క్యాలెండర్ అన్న లోకేష్.. తనకు ఓటేసిన మంగళగిరి ప్రజలకే అందుబాటులో లేరు. ప్రజా దర్బార్ పేరుతో మంగళగిరిలో ఆర్భాటం చేసి వదిలేశారు. కేబినెట్ అంటే కక్షలు, కార్పణ్యాల కోసమే అన్నట్లుగా మార్చేశారు. మీ అహం సంతృప్తి పర్చుకోవడానికే అన్నట్లుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఖాకీ బూట్లతో ప్రజల గొంతును తొక్కేసే నిర్ణయాలే అన్నీ. ఆర్టీసీని సందట్లో సడేమియా అన్నట్లుగా ప్రైవేటీకరణ చేసేస్తున్నారు, ఉద్యోగులు రోడ్డెక్కితే పోలీసులతో అణచివేస్తారు. బయట బజారులో తన్నించి, కేసులు పెట్టించినా సరిపోవట్లేదు, అందుకే మీ దుర్మార్గాలు, మీ తప్పులు ప్రజలకు కనబడకూడదనే సోషల్ మీడియానూ అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు ఇవాళ మోడీ అచ్చాహై అంటే నమ్మాలి, మోడీ లుచ్చాహై అన్నా నమ్మాలి. ఎవరూ ప్రశ్నించకూడదు. విజయవాడలో లాకప్ డెత్ జరిగితే కప్పిపెట్టాలని చూశారు, సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లు మీ దాష్టికాల్ని సమాజానికి చూపించాయి. వాళ్లలో చంద్రబాబు ప్రభుత్వం పట్ల నమ్మకం పోయిందన్న బెంగ లేదు. లాకప్ డెత్ కేసులో పోలీసులు వెనకడుగు వేస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి. రెండేళ్లుగా నాన్ బెయిలబుల్ వారెంట్లు ఉన్నా సాయికృష్ణను ఎందుకు అరెస్టు చేయలేదో సీపీ కానీ, డీజీపీ కానీ సమాధానం చెప్పారు. హత్య కేసులో అరెస్టు అయితే ఎందుకు డిఫాల్ట్ బెయిల్ ఇచ్చి పంపారు. నాన్ బెయిలబుల్ వారెంట్లు ఉన్నా ఉందుకు పీటీ వారెంట్లు వేయలేదు, అతన్ని ఎందుకు జైలుకు పంపలేదు, లాకప్ డెత్ జరిగిందని తెలిసీ సీపీ, డీజీపీలు, చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదు. మీరు చెప్పిన పని చేయడంలో భాగంగా అతన్ని చంపేశారు. నిజాయితీగా దర్యాప్తు చేసే వారు లేరు. పోలీసులు సైతం చంద్రబాబును నమ్మడం లేదు. సీఐ నాగరాజుకు, కానిస్టేబుల్ అశోక్ కు పట్టిన గతే మనకూ పడుతుందని భయపడుతున్నారు. ఇకపై వైఎస్సార్సీపీ వాళ్లపై దూకుడుగా కేసులు పెట్టరు, దాడులు చేసే పరిస్థితి ఉండదని అనిపిస్తోంది. పోలీసులు జారిపోతున్నారని, వాళ్లకో ఆయుధం ఇవ్వాలని ఇప్పుడు సోషల్ మీడియాపై చర్యలు అంటున్నారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధి లేదు, చెప్పుకోవడానికి ఏమీ లేదు కాబట్టే ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ కు దిగుతున్నారు. చంద్రబాబుకు మానసిక రుగ్మత ఉంది కాబట్టే నీచంగా మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రానికి చేసుకున్నది చెప్పుకోలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారో వివరాలతో సహా బయటపెట్టగలరా, సూపర్ సిక్స్-సూపర్ హిట్ ఎలా అయింది, ఎవరికి ఇచ్చారో చెప్పగలరా? ప్రజల కోసం బతకాల్సిన ఆర్టీసీని ఉరేస్తున్నారు. మూడు సెంట్ల స్థలం ఇస్తామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్నారు, ఇచ్చారా ?, ఎన్నికలకు 600 కోట్లు చందాలిచ్చిన రొయ్యల మేత దారులు రేట్లు పెంచేస్తే పట్టించుకోరు. ఆరు మాసాల్లో కేజీకి 14 రూపాయలు పెంచడం తప్పు కాదా ?, రొయ్యల మేత ధరలు 4 రూపాయలు తగ్గించమని మీరు చెప్తే వాళు రెండు రోజులు ఆగి 2 రూపాయలే తగ్గించారు.

## మీ భాగస్వామ్యమే ఓటు భద్రతకు భరోసా!

- ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు ఇక 3 రోజులే!
- క్షేత్రస్థాయిలో ఓటర్ల సేవలో అధికార యంత్రాంగం
- బీఎల్వోలు, ప్రత్యేక శిబిరాలు, హెల్ప్ డెస్కులు అందుబాటులో
- సర్ ప్రక్రియలో విజయం గమ్యానికి చేరువైన డిజిటైజేషన్
- 14,07,640 (82.15 శాతం) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు ఈ నెల 14వ తేదీతో గడువు ముగియనున్నందున, ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు తమ ఫారాన్ని బీఎల్వోకు తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. ఫారం సమర్పణలో ఎలాంటి ఇబ్బంది ఉన్నా సహాయసహకారాలు అందించేందుకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ శనివారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో పర్యటించి సర్ ప్రక్రియ జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటైజేషన్ పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారంతో పాటు ఆదివారం కూడా సర్ ప్రత్యేక శిబిరాలు అందుబాటులో ఉంటాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు ఫారాల సమర్పణలో సందేహాల నివృత్తి కోసం అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉన్నారని చెప్పారు. ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామి కావడం ద్వారా ఓటర్ల జాబితా మరింత కచ్చితత్వంతో, దోష రహితంగా రూపొందించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

**కీలక మైలురాయిని దాటిన సర్ (82.15 శాతం డిజిటైజేషన్)**

జిల్లాలో సర్ ప్రక్రియ విజయం గమ్యానికి చేరడంలో కీలకమైలురాయిని చేరుకుంది. 14,07,640 (82.15 శాతం) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయింది. తిరువూరు నియోజకవర్గంలో 1,84,365 (88.34 శాతం), విజయవాడ పశ్చిమ 1,98,187 (77.12 శాతం), విజయవాడ మధ్య 2,17,887 (78.43 శాతం), విజయవాడ తూర్పు 2,14,234 (79.42 శాతం), మైలవరం 2,40,411 (84.31 శాతం), నందిగామ 1,75,955 (84.81 శాతం), జగ్గయ్యపేట 1,76,601 (85.09 శాతం) ఫారాల డిజిటైజేషన్ పూర్తయింది.

# చంద్రబాబు కేబినెట్ మీటింగులు ప్రజా సంక్షేమం కోసం కాదు

- బినామీల భూపందేరం కోసమే
- విశాఖలో భారతదేశ చరిత్రలోనే బిగ్గెస్ట్ ల్యాండ్ స్కామ్
- అమరావతిలో రియల్ ఎస్టేట్ స్కామ్
- విశాఖలో రూ. 30 వేల కోట్ల మహా భూ దోపిడి
- ఎండాడలో రూ. 600 కోట్ల భూ కుంభకోణం.
- మధురవాడలో రూ.2000 కోట్ల భూములపై బాబు బినామీల కన్ను
- విశాఖ భూములు మీ తాత సంపాదా లోకేష్?.
- 99 పైసలు, రూపాయికే వేల కోట్ల ఖరీదైన భూములు సంతర్పణ.
- లక్షలాది ఉద్యోగాలొస్తాయని భారీ ప్రచారం
- ఉద్యోగ, ఉపాధి కల్పనపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?
- కూటమి మాజీ మంత్రిపై విచారణ జరపాలి!
- కూటమి వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు.
- సోషల్ మీడియా టాస్క్ ఫోర్స్ అంతా ఒక డ్రామా
- ప్రజలను దోచుకుంటూ బినామీలకు కట్టబెట్టడుతున్న సర్కారు
- ఇదేనా చంద్రబాబు చెప్తున్న 'సంపద సృష్టి'?
- కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన అమర్నాథ్.

ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగే కేబినెట్ సమావేశాలు ప్రజా సక్షేమం కోసం కాకుండా, కేవలం తమ బినామీలకు ప్రభుత్వ భూములను కట్టబెట్టడానికే పరిమితమయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ విశాఖపట్నాన్ని దేశంలోనే ప్రముఖ నగరంగా తీర్చిదిద్ది భవిష్యత్తుగా మారిస్తే... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ నగరంపై కళ్ళు పడ్డాయని మండిపడ్డారు. గడిచిన రెండేళ్లలో విశాఖలో రూ. 25 వేల కోట్ల నుండి రూ. 30 వేల కోట్ల మేర మహా భూ కుంభకోణం జరిగిందని, ఇది దేశంలోనే వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ల్యాండ్ స్కామ్ అని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, ఈ భూ దోపిడీని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెడుతూ, సోషల్ మీడియా నియంత్రణ పేరుతో టాస్క్ ఫోర్స్ అంటూ కొత్త డ్రామాలకు తెరలేపారని ఆయన స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రతినెలా మంత్రి మండలి సమావేశాలు జరగడం సహజం. ఆ సమావేశం జరిగిన ప్రతిసారి పేదలకు మేలు చేసే ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు?, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తుంటారు. కానీ చంద్రబాబు సీఎం అయిన తర్వాత ప్రతి కేబినెట్ సమావేశంలోనూ 30-40 అజెండా అంశాలుంటే... అందులో దాదాపు 30కు పైగా అంశాలు వారికి కావాల్సిన వ్యక్తులకు భూకేటాయింపుల కోసమే ఉంటున్నాయి. నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో 35 అంశాలు ఉంటే అందులో 25కు పైగా అంశాలు భూకేటాయింపుల కోసమే ఆమోదించారు. తొలిసారిగా ఒక కేబినెట్ మీటింగ్‌లో 5 గురు మంత్రులు హాజరు కాకపోవడం చూస్తున్నాం. దీన్ని బట్టే కేబినెట్ సమావేశాల మీద వీరికి ఏ రకమైన ఉద్దేశం ఉందో, రాష్ట్రం మీద ఎంత బాధ్యత ఉందో అర్ధం అవుతుంది.

ఒక పక్క అమరావతిలో రియల్ ఎస్టేట్ స్కామ్, ఇక్కడ విశాఖపట్నంలో భూముల దోపిడి జరుగుతోంది. అమరావతి అనేది భారతదేశ చరిత్రలో ఒక బిగ్గెస్ట్ రియల్ ఎస్టేట్ స్కామ్ అయితే, విశాఖపట్నంలో గడిచిన రెండున్నర సంవత్సరాలుగా చంద్రబాబు నాయుడు గారు చేసిన భూముల కేటాయింపు అంతకంటే బిగ్గెస్ట్ ల్యాండ్ స్కామ్. గీతం భూముల దగ్గర నుంచి ఉర్సా లాంటి ఊరు పేరు లేనటువంటి కంపెనీలకు, సత్వా లాంటి రియల్ ఎస్టేట్ కంపెనీలకు, కపిల్ లాంటి గ్రూపులకు తనకు కావాల్సిన బినామీలకి కేవలం 99 పైసలకే భూములు కేటాయించారు. ఈ రకంగా గడిచిన రెండేళ్లలో భూ కేటాయింపుల ద్వారా దాదాపు పాతిక వేల నుంచి 30 వేల కోట్ల రూపాయలు చేతులు మారాయి.

నిన్న కేబినెట్‌లో 22లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్‌కి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మధురవాడలో ఉన్న ఈ 9.39 ఎకరాల భూమి మార్కెట్ విలువ రూ. 1500 కోట్ల నుండి రూ. 2000 కోట్లు ఉంటుంది. ఎకరం కనీసం రూ. 100 కోట్ల పైమాటే. దీని అఫీషియల్ సబ్ రిజిస్టర్ వాల్యూ రూ. 190 కోట్లుగా బుక్స్ మీద చూపించి రెవెన్యూ నుంచి టూరిజం డిపార్ట్‌మెంట్‌కు మార్చారు. ఇదంతా మొదటి ప్రక్రియ మాత్రమే. రేపు ఈ భూమిని చంద్రబాబు నాయుడు గారు తనకు ఎన్నికల్లో సాయం చేసిన వారికో, బినామీలకో హోటల్ అనో, కన్వెన్షన్ సెంటర్ అనో చెప్పి కట్టబెట్టే కార్యక్రమం చేస్తారు.

కారు చౌకగా వేల కోట్ల రూపాయల భూముల్ని రూపాయికి, 99 పైసలకి కట్టబెడుతుంటే... అవసరమైతే మొత్తం రూపాయికే ఇస్తాం, నీకేం ప్రాబ్లం అని ముఖ్యమంత్రి కొడుకు అడుగుతున్నాడు. వైయస్సార్సీపీ తరపున సూటిగా ప్రశ్నిస్తున్నాం.. విశాఖపట్నం భూములు ఏమైనా మీ తాత సంపాదించిన ఆస్తా? రెండున్నర సంవత్సరాలలో దాదాపు లక్ష మందికి ఉపాధి కలుగుతుందని ఎస్ఐపీబీ మీటింగుల ద్వారా, మీ గెజిట్ పత్రికల ద్వారా సమాచారం ఇచ్చారు. మరి ఇంతవరకు ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో ప్రభుత్వం దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలి.

భూములేమో మీ బినామీలు సొంతం చేసుకుంటున్నారు, తీరా విశాఖపట్నానికి మిగిలింది బూడిద మాత్రమే. చంద్రబాబు చెప్తున్న 'సంపద సృష్టి' అంటే రాష్ట్రం కోసం కాదు, ఆయన బినామీల కోసం అని ప్రజలకు అర్థమైపోయింది. విశాఖపట్నంలో మీ కుమారుడు తోడల్లుడు, ఎంపీ భరత్ ఏకంగా రూ. 5000 కోట్ల విలువైన 55 ఎకరాల ప్రభుత్వ భూమిని దోచుకున్నారు. వైయస్సార్సీపీ ప్రశ్నిస్తే ఆ భూమి విలువ రూ. 1200 కోట్లే అని సమర్థించుకుంటున్నారు. ప్రభుత్వ భూమి కనీసం సెంట్ కూడా ముట్టుకోకూడదనే కనీస జ్ఞానం ప్రజా ప్రతినిధులకు లేదా?

ఎండాడలో దాదాపు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక మాజీ మంత్రి ప్రైవేట్ భూమిగా బదలాయింపు చేశాడని, దాని విలువ రూ. 600 నుండి రూ. 700 కోట్లు అని పత్రికల్లో వార్తలు వచ్చాయి. దీనిపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎందుకు మాట్లాడటం లేదు? జిల్లాలో చాలా మంది మాజీ మంత్రులం ఉన్నాం. ప్రజల్లో ఉన్న అనుమానాలు నిగ్గుతేల్చాల్సిన బాధ్యత డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ మీద ఉంది. ఇంత పెద్ద ఇష్యూ జరిగితే డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఎందుకు రిజాయిండర్ ఇవ్వరు? గతంలో 2014-19 మధ్యలో కూడా టిడిపి హయాంలో రెవెన్యూ రికార్డుల టాంపరింగ్ జరిగితే.. హుద్‌హుద్ తుఫాన్ వచ్చి ఫైల్స్ కొట్టుకుపోయాయని చెప్పారు. రేపు ఈ స్కామ్‌లపై ప్రశ్నిస్తే ఎలుకలు కొరికేశాయనో, చంద్రబాబు పట్టుకుపోయారనో చెప్తారా? భీమిలి గీతం ల్యాండ్ స్కామ్, ఎండాడ భూ కుంభకోణంపై తక్షణమే విచారణ జరగాలి."

కేబినెట్‌లో ప్రజా సమస్యలు, ఎన్నికల్లో మీరిచ్చిన హామీలు మహిళలకు రూ. 1500, నిరుద్యోగులకు రూ. 3000 నిరుద్యోగ భృతి, కొత్త పెన్షన్ల వంటి వాటి మీద చర్చలు లేవు. కేవలం సోషల్ మీడియాని ఎలా అరికట్టాలనే దానిపై డీజీపీతో ప్రెజెంటేషన్ ఇప్పించుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఉదయం లేస్తే ఈనాడు, ఆంధ్రజ్యోతి చదవాలి, ఏబీఎన్, టీవీ5, ఈటీవీ మాత్రమే చూడాలి... అవి చెప్పిందే నిజమని నమ్మాలనేది చంద్రబాబు విధానం. దాన్ని ప్రశ్నించే సామాన్యుడు సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే కేసులు పెడుతున్నారు. ఒకవేళ రాష్ట్రంలో సోషల్ మీడియా నియంత్రణకు టాస్క్ ఫోర్స్ పెడితే, అది మొదట తెలుగుదేశం పార్టీ నడుపుతున్న సైకో సోషల్ మీడియా విభాగానికే వర్తిస్తుంది. వైయస్సార్సీపీ సోషల్ మీడియా కేవలం రాజకీయంగానే ప్రశ్నిస్తుంది తప్ప ఎన్నడూ మహిళల జోలికి పోలేదు. కానీ టిడిపి సోషల్ మీడియా మా ఇంట్లో మహిళలను, వైయస్. జగన్ గారి భార్య, తల్లి, చెల్లిని టార్గెట్ చేస్తూ పోస్టులు పెడుతున్నారు. బెండపూడి హైస్కూల్లో ఇంగ్లీష్ మీడియం చదివి ప్రతిభ చాటిన 14 ఏళ్ల చిన్న పాప మేఘనపై సోషల్ మీడియా దాడి చేశారు. సొంత ఇల్లు లేని పేద కుటుంబానికి చెందిన గీతాంజలి అనే అమ్మాయికి జగన్ గారు ఇళ్ల పట్టా ఇస్తే, ఆ సంతోషంలో మాట్లాడినందుకు ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుని చనిపోయేంత వరకు వేధించిన హిస్టరీ చంద్రబాబు వెనక ఉన్న సోషల్ మీడియాది. సుగాలి ప్రీతి తల్లి న్యాయం కోసం రోడ్డు ఎక్కితే దివ్యాంగురాలైన ఆ తల్లిని వేధిస్తున్నారు. తులసి చందు అనే సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్‌పై హేయంగా దాడులు చేస్తున్నారు. మీ అవినీతిని, భూదోపిడీని కప్పిపుచ్చుకోవడానికే ఈ టాస్క్ ఫోర్స్ డ్రామాలు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర సంపదను చంద్రబాబు నాయుడు తన బినామీలకు దోచిపెడుతుంటే చూస్తూ ఊరుకోబోమని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు. ఈ భూపందేరంపై, వైఫల్యాలపై ప్రజల నుంచి వస్తున్న తిరుగుబాటును తట్టుకోలేకనే ప్రభుత్వం సోషల్ మీడియాపై అక్రమ బనాయింపుల డ్రామా ఆడుతోందని మండిపడ్డారు.

భీమిలి గీతం ల్యాండ్ స్కామ్, ఎండాడ రూ. 600 కోట్ల భూ కుంభకోణంపై తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టి డైవర్ట్ చేయాలని చూసినా, ప్రశ్నించే ప్రతి పౌరుడికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని, మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని" స్పష్టం చేశారు.

# మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థుల సీట్ల సంఖ్యను పెంచండి

## భారతీయ జనతా పార్టీ,శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి.

ప్రజాభూమి, పుట్లూరు.



శింగనమల నియోజకవర్గంలోని మోడల్ స్కూల్ మరియు కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో సీట్ల సంఖ్యనుపెంచాలని శ్రీనివాసులు రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలోని మోడల్ స్కూల్ మరియు కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) వివిధ సమస్యల కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రాంతాల్లోని పాఠశాలల్లో చేర్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ రెండు ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల సంఖ్యను వెంటనే పెంచాలని, అనంతపురం జిల్లా శింగనమల శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి పత్రిక ముఖంగా తెలిపారు. “మోడల్ స్కూల్ మరియు కస్తూరిబా స్కూల్‌లలో సరిపడినంత సీట్లు లేకపోవడం, ఈ పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచడం ద్వారా స్థానిక తల్లిదండ్రులు తమ పిల్లలను దూరప్రాంతాలకు పంపాల్సిన అవసరం లేకుండా చేయాలి. ఎందుకంటే సీట్ల సంఖ్య తక్కువగా ఉండడంతో తమ పిల్లలను వేరే దూర ప్రాంతాలకు పంపించిన అవసరం వస్తుంది కావున ఈ సీట్లు పెంచడం వలన దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోతుంది అని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని, వెంటనే సీట్ల సంఖ్య పెంచే దిశగా కృషి చేయాలి అని భారతీయ జనతా పార్టీ నాయకులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్, గురిజాల రామశేఖర రెడ్డి,మధుసూదన్ రెడ్డి, ఉత్తమ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సోమ మంగళ వారాల్లో నియోజకవర్గం లో పర్యటించనున్నట్లు కార్యాలయ వర్గాలు ప్రకటన విడుదల చేశాయి. ఆదివారం ఉదయం 8 గంటలకు హిందూపురం మండలం రాచపల్లి సమీపంలో హంద్రీ-నీవా కాలువ వెడల్పు పనులకు భూమిపూజ చేస్తారని తెలిపారు. అలాగే 9 గంటలకు హిందూపురం పట్టణం చౌడేశ్వరి కాలనీలో నూతనంగా నిర్మించిన ఉద్యానవనాన్ని ప్రారంభిస్తారు. 10 గంటలకు హిందూపురం పట్టణం 17వ వార్డు ఫళనీ నగర్‌లో శుద్ధ జల ప్లాంట్ ను ప్రారంభిస్తారు. 11 గంటలకు హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ క్రీడా మైదానంలో రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియం ప్రారంభిస్తారు. 11:30 గంటలకు నిర్మాణంలో ఉన్న గుడ్డం కోనేరు పనులను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్మాణంలో ఉన్న రైల్వే రోడ్డు పనుల పరిశీలన, 3 గంటలకు లేపాక్షి ఆలయ కమిటీ సభ్యులతో ఆలయ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అదే విధంగా సోమవారం 9 గంటలకు జామియా మసీదు కమిటీ సభ్యులతో పెండింగ్‌లో ఉన్న మసీదు నిర్మాణం పూర్తి చేసే అంశంపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. 9.30 గంటలకు ఎమ్మెల్యే నివాసంలో రెవెన్యూ, పోలీస్, మునిసిపల్ అధికారులతో సమీక్షా సమావేశం, 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ, బ్లడ్ బ్యాంక్ పరిశీలన చేయడం జరుగుతుందన్నారు.

# ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం -జెండా ఆవిష్కరించిన నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆర్టీసీ డిపో ఆవరణలో ఎంప్లాయి స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు శివశంకర్ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర నాయకులు నబీరసూల్, రీజనల్ నాయకురాలు జీవీ లక్ష్మీ మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంప్లాయిస్ యూనియన్ ముందుంటుందన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ నేతృత్వంలో ఎన్నో పోరాటాలు చేసి కార్మిక వర్గానికి న్యాయం చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం కార్మికులకు బకాయి ఉన్న డి.ఏ.లను వెంటనే చెల్లించాలని, నూతన పిఆర్సీ ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. నాయకులు విగ్నేశ్వర ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ ప్రస్థానం, యూనియన్ చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు, ఆర్టీసీ మనుగడలో ఎంప్లాయిస్ యూనియన్ పాత్ర గురించి వివరించారు. ఇందులో భాగంగా కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు ఎస్.జిలాన్, డిపో కార్యదర్శి టి.మల్లికార్జున, గ్యారేజ్ అధ్యక్షులు అశ్వర్థనారాయణ, కార్యదర్శి ఇర్షాదుల్లా, గ్యారేజ్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.పి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ

## -నూతన ప్రిన్సిపాల్ గా అంజలీదేవి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి బదిలీ అయ్యారు. డా.యం. ప్రగతి అనంతపురం కె.ఎస్.ఎన్. అటానమస్ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ గా బదిలీ కాగా ఆమె స్థానంలో చిత్తూరు జిల్లా కనిగిరిలో పనిచేస్తున్న అంజలీదేవిని హిందూపురం కళాశాల ప్రిన్సిపాల్ గా బదిలీ చేశారు. కాగా డాక్టర్ ప్రగతి అతి తక్కువ వైశాల్యంలో కళాశాలకు అన్ని సౌకర్యాలు కలిగించడంలోనూ, విద్యార్థినుల ఫలితాలు, ఉన్నత చదువులతో పాటు సర్వతోముఖాభివృద్ధి సాధించంలోనూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నెలకొల్పేవిధంగా వివిధ శిక్షణా కార్యక్రమాలు రూపొందించడంలోనూ ప్రగతి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జాతీయ స్థాయిలో న్యాక్ సంస్థ ద్వారా ‘ఎ’ గ్రేడ్ అక్రిడిటేషన్ సాధించిన ఏకైక కళాశాలగా సత్యసాయి జిల్లాలో గుర్తింపు పొందడంలోనూ కేంద్ర ప్రభుత్వ పి.ఎం.ఉషా పథకం ద్వారా కళాశాలకు రూ.5 కోట్ల నిధులు రాబట్టడంలో ఎంతో కృషి చేశారని తెలిపారు. కళాశాలను అభివృద్ధిపథంలో నడిపించేందుకు అన్నివేళలా సహకరించిన అధ్యాపకులకు, కార్యాలయ సిబ్బందికి, ఎంతో చైతన్యాన్ని ప్రదర్శించిన విద్యార్థినులకు డా. ప్రగతి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అన్నివిధాలా తోడ్పాటునందించి, కళాశాల అభివృద్ధికి ఆర్థికంగా, హార్థికంగా వెన్నుదన్నుగా నిలిచిన కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, హిందూపురం పుర ప్రముఖులు, మేధావులు, మీడియా ప్రతినిధులు అందరికీ రుణపడివుంటానని ప్రగతి పేర్కొన్నారు.

# జిల్లాలో అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి..

- : జిల్లాలో 18,258 మెట్రిక్ టన్నుల యూరియా 4,794 మెట్రిక్ టన్నుల డిఏపి అందుబాటులో ఉంది..

- ఏపీఎఎంఎస్ యాప్ ద్వారా యూరియా పంపిణీ వ్యవస్థతో అవసరమైన మేరకు యూరియా వాడకంపై రైతుకు తెలపడంతో పాటు మరింత సమర్ధత, పారదర్శకత తీసుకురావడానికి వీలవుతుంది..

- : రైతులు ఎంఆర్పీ ధర కంటే ఎక్కువ ధర పెట్టి యూరియా కొనాల్సిన అవసరంలేదు..

- : ప్రెస్ మీట్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం జిల్లాలో యూరియా పంపిణీ ఎలాంటి ఆటంకాలు లేకుండా రైతులకు యూరియా పంపిణీ చేయడానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ సౌకర్యాలపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విజయనగరం, శ్రీకాకుళం, కొన్ని జిల్లాల్లో గత కొద్ది కాలం క్రితం జరిగిన సంఘటనల నేపథ్యంలో యూరియాకి సంబంధించి కొన్ని ప్రతికూల వార్తా కథనాలు రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా మన జిల్లాలో యూరియా పంపిణీ ఎలా చేస్తున్నామన్నది ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రెస్ మీట్ నిర్వహించామన్నారు. జూన్ 8 నుంచి మన రాష్ట్రంలో ఫర్టిలైజర్స్, యూరియా, డిఏపి పంపిణీ అన్నది ఏపీఎఎంఎస్ యాప్ ద్వారా చేపట్టడం జరుగుతోందన్నారు. గతంలో మాన్యువల్‌గా జరుగుతున్న ఈ పంపిణీ ప్రక్రియను, ఇప్పుడు యాప్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల పంపిణీ వ్యవస్థలో మరింత సమర్ధత, పారదర్శకత తీసుకురావడానికి వీలవుతుందన్నారు. ఈ ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ నుండి ఈ సరికొత్త యాప్ ఆధారిత విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఏదైనా ఒక పంట వేస్తున్నప్పుడు, ఆ పంట ఎలాంటిది, ఎన్ని ఎకరాల్లో వేస్తున్నారు అన్నదాన్ని బట్టి అదే యాప్ ఎన్ని బస్తాలు ఎరువులు వేయాలన్నది చెప్తుందని, దాన్ని బట్టి రైతులు ఎక్కువ యూరియా మందులు ఉపయోగించుకుండా, సమర్థవంతమైన యూరియా పంపిణీ చేయడం కోసమని ఈ పద్ధతి చాలా ఉపయోగపడుతూ ఉంటుందన్నారు. గత నెల నుంచి మన రాష్ట్రంలో, మన జిల్లాలో ఈ పద్ధతి ద్వారానే ప్రతి ఒక్కరికి, ప్రతి రైతుకి కూడా పంపిణీ చేయడం మొదలు పెట్టామన్నారు. యాప్ మొదలు పెట్టినప్పటి నుంచి క్షేత్రస్థాయి వరకు వ్యవసాయ శాఖ ద్వారా శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై రిటైలర్స్ కు కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ పద్ధతిలో ప్రతి ఒక్క రీటైలర్ ఆర్ఎస్కే, దగ్గర నుంచి ప్యాక్స్, ఆ తర్వాత డీసీఎంఎస్ ఇలా ప్రతి ఒక్కరూ ఎవరైతే రీటైలర్స్ ఉంటారో, లైసెన్స్ రీటైలర్స్ ఉంటారో, ప్రతి ఒక్కరిని కూడా మనం ఈ యాప్ లోకి ఎన్రోల్ చేసుకుంటూ దాని తర్వాత ముందుకు వెళ్ళడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు మొత్తం జిల్లాలో ఉన్న 3,91,215 మంది రైతులకు సంబంధించి 90 శాతం రైతులు ఈ సిస్టంలో భాగస్వామ్యం అవ్వడం జరిగిందని తెలిపారు. మిగిలిన 10 శాతం మంది ఎవరైతే ఉన్నారో వాళ్లు కూడా వచ్చే వారం, పది రోజుల్లోపు ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. యూరియా నిల్వలకు సంబంధించి ప్రస్తుతం జిల్లాలో 18,258 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, 4,794 మెట్రిక్ టన్నుల డిఏపి అందుబాటులో ఉందన్నారు. జూలై నెలకు సంబంధించి యూరియా 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, జిల్లాలో ప్రస్తుతం 18,258 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. అవసరమైన మేరకు యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, జిల్లాలో యూరియా పంపిణీ సజావుగా జరుగుతోందన్నారు. దీనికి సంబంధించి సీఎంఓ నుంచి ఒక ఫీడ్‌బ్యాక్ కూడా ఇవ్వడం జరిగిందని, దాంట్లో చూసుకుంటే ఓవరాల్‌గా స్టేట్ యావరేజ్ కంటే మన జిల్లా పనితీరు అన్ని కేటగిరీలో చాలా పరిపూర్ణంగా ముందుకెళ్తోందని, ఎటువంటి సమస్యలు లేవని, రైతులు ఎంఆర్పీ ధర కంటే ఎక్కువ ధరకు పెట్టి కొనాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా అపోహలు ఉన్నా లేదా ఎవరైనా రిటైలర్ నానో యూరియా కొంటేనే యూరియా అమ్ముతాము అని కొంచెం ఒత్తిడి చేస్తున్నా, సంబంధిత ఆర్ఎస్కే అసిస్టెంట్ కి మీరు ఫిర్యాదు చేయొచ్చని, వారిపైన కేసులు నమోదు చేస్తామన్నారు. దీనిపైన రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, అగ్రి ఎడి రాకేష్ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయాలి - : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..

## - : అనంతపురం నగరంలోని 269, 271, 281, 285 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎస్ఐఆర్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



ప్రత్యేక దృష్టి పెట్టి ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని లెనిన్ కాలనీ, ఆర్కే కాలనీలలో ఉన్న పోలింగ్ కేంద్రం నంబర్లు 281, 285, నవోదయ కాలనీ ఏరియాలో ఉన్న పోలింగ్ కేంద్రం నంబర్లు 269, 271 పరిధిలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ను జాయింట్ కలెక్టర్, అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ నోడల్ అధికారి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జెసి సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై శనివారం, ఆదివారం రోజులలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతోండగా, క్షేత్రస్థాయిలో ప్రత్యేక డ్రైవ్ ఏ విధంగా జరుగు తుందో పరిశీలించడం జరిగిందన్నారు. గడువులో గా వేగంగా ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి అప్లోడ్ చేసేలా చూడాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విషయంలో ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం లేదా అశ్రద్ధ కనిపిస్తే తీవ్రంగా పరిగణించబడుతుందని సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని జెసి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# రాజీమార్గం ఎంతో ఉత్తమం

## -జాతీయ మెగా లోక్ అదాలత్ లో 282 కేసులు పరిష్కారం

## -అదనపు జిల్లా న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేసుల పరిష్కారంలో రాజీమార్గం ఎంతో ఉత్తమమని అదనపు జిల్లా జడ్జి వి.వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక న్యాయస్థానంలో నాలుగు బెంచ్ లను ఏర్పాటు చేసి జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేసులు పరిష్కరించుకున్న కక్షిదారులకు అదనపు జిల్లా జడ్జి తో పాటు సీనియర్ సివిల్ జడ్జి హేమలత, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు నిఖిల్ రెడ్డి, లలితా లక్ష్మీ హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య, రెండవ తరగతి న్యాయమూర్తి రమాదేవి లు అవార్డు ప్రతులను అందజేశారు. ఇందులో భాగంగా అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకుంటే సమయం వృథా కాకుండా ఉండటంతో పాటు ఆర్థిక ఇబ్బందులు కూడా ఉండమన్నారు. దీని ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ విషయాన్ని న్యాయవాదులు కక్షిదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలన్నారు. నాలుగు బెంచ్ ల ద్వారా 282 కేసులను పరిష్కరించారు. ఇందులో 15 భూతగాదా కేసులు కాగా నాలుగు ఈపీలు, మూడు వివాహ సంబంధ కేసులు పరిష్కారించారు. అలాగే రెండు ప్రమాద బీమా కేసులు పరిష్కారించి బాధితులకు రూ.9.75 లక్షలు ఇప్పించారు. అదే విధంగా 120 అక్రమ మద్యం రవాణా కేసులను పరిష్కరించి రూ.4,07,589 జరిమానా విధించారు. దీనికి తోడు 112 చిన్నపాటి తగాదా కేసులు పరిష్కారించి రూ.1,91,600 అపరాధ రుసం విధించారు. డివిసి కేసుతో పాటు భరణం కేసును పరిష్కరించి బాధితురాలికి రూ.15 లక్షలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంత గోపాలకృష్ణ, ఎపిపి నగేష్, లోక్ అదాలత్ సభ్యులు సిద్దు, షావాజ్, సుదర్శన్, నవేరా, పార్వతి, అజయ్, రవిచంద్ర, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సాహిత్య సామాజిక సేవకులు ముడార్ వేణుగోపాల్ సేవలు చిరస్మరణీయం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ముడార్. వేణుగోపాల్ 6వ వర్ధంతి సందర్భంగా స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ నందు తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విరసం పూర్వ సభ్యులు జెట్టి జయరాం, మానవతా రక్తదాతల కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కోటి వన్నప్ప, సాహిత్య మిత్రులు, కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు జెట్టి.జయరామ్, ఉమర్ అలీషా సాహితీ సమితి అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్, ద్విభాషాకవి జూటూరు షరీఫ్, తెలుగు వెలుగు టివి రెడ్డి, అమర్నాథ్ రెడ్డి వేణుగోపాల్ తనయుడు ముడార్ సుధీర్ మాట్లాడుతూ వేణుగోపాల్ పేద కుటుంబం నుంచి ఎన్నో కష్టాలకు ఓర్చి ఎదిగిన నిగర్వి, నిస్వార్థపరుడు, అభ్యుదయ భావాలు కలిగి విరసం సభ్యులైనారు. ఎమర్జెన్సీ కాలంలో తోటి సహచరులతో పాటు ఆయనను కూడా జైల్లో నిర్బంధించారు, చేస్తున్న ఉద్యోగం నుండి ప్రభుత్వం తొలగించింది. ఎమర్జెన్సీ తర్వాత విడుదలై ఆంధ్రజ్యోతిలో పాత్రికేయులుగా పని చేస్తూనే పోయిన ఉద్యోగాన్ని పోరాడి సాధించుకున్నారు. ఉద్యోగ విరమణ తర్వాత విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం స్థాపించి విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై నిత్యం పోరాడిన యోధుడు ఆయన సాహిత్య, సామాజిక రంగాలకు ఎనలేని సేవలు అందించి, అందరి మధ్యలో చిరస్మనీయులైనరని పేర్కొన్నారు. ఉత్తమ లైబ్రేరియన్ వి ఎం శ్రీపతికి సత్కారం ఒక గొప్ప రచయిత వర్ధంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో జిల్లా మహిళా గ్రంథాలయంలో ఉత్తమ సేవలు అందిస్తున్న లైబ్రేరియన్ వి ఎం శ్రీపతి సేవలు కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దివాషాకవి జూటూరు షరీఫ్, ఏ ఏ నాగేంద్ర, లైబ్రేరియన్ శ్రీపతి, పూజారి ఈరన్న, చెట్ల వీరన్న, ఇంటాక్ జిల్లా కన్వీనర్ రామ్ కుమార్, గుడిపాటి సూర్యం, జిరసం నాయకులు గోసల నారాయణస్వామి, మధురశ్రీ, చెట్ల ప్రవీణ్, కే ఎల్ ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘం అయిన దళిత హక్కుల పోరాట సమితి,నూతన మండల కమిటీ సిపిఐపార్టీ సహాయ కార్యదర్శి, బాలు అధ్యక్షతన మండల కేంద్రం లో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు, డి, పెద్దయ్య, డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఐ, మల్లికార్జున,డి హెచ్ పి ఎస్ నల్లప్ప హాజరైనారు. 13 మందితో కలిసి నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులుగా, ఖ,దేవరాజు, అధ్యక్షులు, ఐ, పెద్దన్న, ఉపాధ్యక్షులు, లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి, ఖ, రాఘవేంద్ర, సహాయ కార్యదర్శి, సుబ్బరాయుడు, కోశాధికారి, ఏడు మంది సభ్యులతో జరిగినది. ఈ కార్యక్రమంలో డ్రైవర్ ఓబులేసు, రాజు, లింగమయ్య యాదవ్, నారాయణ, ఓబుళపతి, పెద్దిరాజు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో ప్రభుత్వ విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలి

## -వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి

## ఐక్య విద్యార్థి సంఘం నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వాణిజ్య కేంద్రంగా ఎంతో అభివృద్ధి చెందిన హిందూపురంలో ప్రభుత్వ విద్యా సంస్థలను ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులను ఆదుకోవాలని ఐక్య విద్యార్థి సంఘం నాయ కులు డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యూ, ఎన్.ఎస్. యు.ఐ. నాయకులు నరసింహ మూర్తి, బాబావలి, భరత్ చంద్ర మాట్లాడుతూ, హిందూపురం డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లేం దుక పలుమార్లు కలిసేందుకు ప్రయత్నిం చడం జరిగిందన్నారు. అయితే ఇప్పటివరకు ఆయ నను కలిసే అవకాశం లభించలేదని, విద్యార్థుల సమస్యలను, వారి అభ్యర్థనలను ప్రత్యక్షంగా వివరించి, వాటి పరిష్కారం కోసం చర్చించే అవకా శాన్ని ఇప్పటికైనా కల్పించాలని కోరారు. ప్రజాప్ర తినిధిగా విద్యార్థుల సమస్యలను సానుకూలంగా విని, తగిన చర్యలు తీసుకుంటారనే విశ్వాసంతో విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. హిందూపురం పట్టణానికి దాదాపు పది మండలాల నుంచి వేలాదిమంది విద్యార్థులు విద్యను అభ్యసించ డానికి వస్తుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు లేకపోవడం వల్ల ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు అనేకసార్లు ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, ఉర్దూ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చినా కార్యరూపం దాల్చలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హిందూపురం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, ఉర్దూ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో బీసీ,ఎస్సీ కళాశాల వసతి గృహాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు హాస్టల్ లో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వసతి గృహాలకు సొంతభవులను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలను ఎమ్మెల్యే బాలకృష్ణ గుర్తించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు గణేష్, ప్రదీప్, వినీత్, కమల్, నాగేంద్ర, బద్రీనాథ్ పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### నిరుద్యోగ భృతి, మహిళలకు 1500 రూ.పథకం అమలులో విఫలం

### ప్రజల సమస్యల కోసం ప్రజా దర్బార్ నిర్వహించిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



కూటమి ప్రభుత్వం , నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయల పథకం అమలులో పూర్తిగా విఫలమైందని వైకాపా పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో పాలన గాడితప్పిందని విమర్శించారు. ఆయన తన నివాసానికి వచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న హామీ, మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న పథకం ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సరిగా సాగడం లేదని, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. మంత్రం ఆయన ప్రజాదర్బార్లో ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొందరి సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించారు. మరికొన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి

### - జనసేన పార్టీ నాయకుడు గోసుల ఆంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తవడం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు జనసేన పార్టీ నాయకుడు గోసుల ఆంజనేయులు తెలిపారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రెండు భుజాలకు సంబంధించిన గాయాలతో బాధపడుతున్నప్పటికీ ప్రజా జీవితంలో తన బాధ్యతలను విస్మరించకుండా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు గోసుల ఆంజనేయులు తెలిపారు.

# క్రీడలలో రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించడం తన బాధ్యత

### అంతర్జాతీయ జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ పోటీలను ప్రారంభించిన చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రజాభూమి,పులివెందుల



విద్యార్థులు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడలు క్రీడాకారులను ప్రోత్సహించడం తన బాధ్యత అని ప్రొద్దుటూరు టిడిపి పట్టణాధ్యక్షుడు,కడప జిల్లా షూటింగ్ బాల్ ప్రెసిడెంట్ చల్లా రాజగోపాల్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో నిర్వహించిన అంతర్ జిల్లాల జూనియర్ షూటింగ్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షూటింగ్ బాల్ ప్రెసిడెంట్ చల్లా రాజగోపాల్ యాదవ్ పాల్గొని క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాసేపు క్రీడలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కడప జిల్లా షూటింగ్ బాల్ క్రీడలకు ప్రెసిడెంట్ గా ఎన్నిక య్యానని, రాష్ట్రంలో జరిగే షూటింగ్ బాల్ పోటీల లో పాల్గొంటూ క్రీడాకారులను ప్రోత్సహిస్తానన్నారు.క్రీడాకారులు క్రీడలలో ప్రతిభను చూపి దేశ , రాష్ట్రస్థాయిలో , జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. తాను కడప జిల్లా షూటింగ్ బాల్ తన తండ్రి చల్లా శివరామయ్య జ్ఞాపకార్థం క్రీడాకారులకు మెమొంటోలను అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 25 జట్లు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహిస్తూ వస్తుందన్నారు. రాబోయే కాలంలో నేషనల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రొద్దుటూరులో ప్రతి శనివారం వెయ్యి మందికి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఎన్నో ఏళ్ల తరబడి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ పరశురాం, సెక్రటరీ అనిల్, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# భాకరాపేటలో బస్సుల కోసం గంటల నిరీక్షణ

### - రద్దీతో ఆపని బస్సులు.. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు తీవ్ర ఇబ్బందులు

### - సర్వీసులు పెంచాలని ప్రయాణికుల విజ్ఞప్తి

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట కూడలిలో శనివారం ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడం, కడప నుంచి వచ్చే బస్సులు రద్దీగా ఉండటంతో అక్కడ వేచి ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా శ్రీశక్తి పథకం కింద ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఎండ తీవ్రతలో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తిరుపతి, రాజంపేట, రైల్వే కోడూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు బద్వేల్ వైపు వెళ్లేందుకు భాకరాపేటలో వేచి ఉన్నప్పటికీ, కడప నుంచి వచ్చే బస్సులు అప్పటికే రద్దీగా ఉండటంతో అక్కడ ఆగకుండా వెళ్లిపోతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. భాకరాపేట--బద్వేల్ మార్గంలో అదనపు సర్వీసులు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ విషయంపై బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ కన్యాకుమారి స్పందిస్తూ, డిపోలో బస్సుల కొరత ఉందని, కొత్త బస్సుల కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. కడప--బద్వేల్ మార్గంలోని ప్రతి బస్సు భాకరాపేటలో ప్రయాణికులను ఎక్కించుకునేలా చర్యలు తీసుకుంటామని, ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.



## టీడీపీ నేత అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి కి మాతృ వియోగం

### నివాళులర్పించిన టీడీపీ నాయకుల నివాళులు

ప్రజాభూమి,పులివెందుల,



పులివెందుల టీడీపీ పట్టణ అధ్యక్షుడు, ఏపీ ఈ డబ్ల్యు ఐ డి సి డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు శుక్రవారం వారి నివాసానికి చేరుకుని నివాళులు అర్పించారు.వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమె పవిత్ర భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాతృ వియోగంతో బాధపడుతున్న అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరి

### - రోడ్డు భద్రత నియమాలపై అవగాహన - సీఐ టి.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ టి.నరసింహులు సూచించారు. శనివారం స్థానిక పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై సీఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయలుదేరే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి, అతివేగానికి దూరంగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు జరిమానాలు విధిస్తామని సీఐ నరసింహులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గండిక్షేత్రానికి పోటెత్తిన భక్తులు

### - శ్రీ వీరాంజనేయ స్వామివారి దర్శనానికి భక్తుల రద్దీ



ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమలో ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే గండి క్షేత్రానికి చేరుకున్న భక్తులు పాపాఘ్ని నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పాపాఘ్ని నదిలో స్నానం చేసి శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఆగస్టు నెలలో నిర్వహించే శ్రావణమాస ఉత్సవాలకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి విశ్వనాథ్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తెలిపారు. అలాగే ఆలయ నిత్యాన్నదాన పథకం ద్వారా వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కళ్లాపి పొడి ప్రాణాంతకం: పులివెందులలో విక్రయాలు నిలిపివేయాలి

### హానికర రసాయనంతో కళ్లాపి పొడి తయారీ

### కళ్లాపి పొడి వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్: అధికారుల హెచ్చరిక

ప్రజాభూమి,పులివెందుల




ఇంటి ముంగిట సాంప్రదాయంగా చల్లే కళ్లాపి పొడిలో ప్రాణాంతక రసాయనాలు ఉన్నాయని అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. దీంతో పులివెందులలో కూడా కళ్లాపి పొడి విక్రయాలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.తెల్లవారు జామున ఇంటి ముందు పేడతో అలకడం పురాతన ఆచారం. పేడ దొరకకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా మహిళలు కళ్లాపి పొడిని వాడుతున్నారు. అయితే దీని తయారీలో ఆరమైన్-ఓ అనే హానికరమైన రసాయనాన్ని వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు.జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరులో కళ్లాపి పొడి తయారీ కేంద్రాలను మూసివేయించారు. కళ్లాపి పొడి వాడకం వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్ వంటి భయంకరమైన రోగాలు వచ్చే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో 19 మంది కళ్లాపి పొడి కలిపిన నీళ్లు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు.ప్రాణాంతకం అని తెలిసినా కొందరు మహిళలు "సాంప్రదాయాన్ని వదలలేం" అంటూ ఇప్పటికీ కళ్లాపి పొడితోనే ఇల్లు అలుకుతున్నారు. పులివెందులలోని అన్ని దుకాణాల్లో కళ్లాపి పొడి అమ్ముతున్నారని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

నేడు మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునుందని విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రోడ్డు విస్తరణ పనులు ఉన్నందువలనఆర్ తుమ్మలపల్లి, రాయలపురం, రచ్చుమారి పల్లె,గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం కలగనుశీదని.కావున దయచేసి విద్యుత్తు వినియోగ దారులు, రైతులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## రామయపల్లె గూడెం బాలికలకు వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



విద్యార్థుల చదువుకు చేయూతనందించే లక్ష్యంతో వివేకానంద ఫౌండేషన్ సంస్థ మరో మంచి కార్యక్రమాన్ని చేపట్టింది. పోరుమామిళ్ల మండల పరిధిలోని రామయపల్లె గూడెంలో ప్రతిరోజు పోరుమామిళ్లకు చదువుకోవడానికి వెళ్లేందుకు 3 కిలోమీటర్లు కాలినడకన వెళ్తున్న ఐదుగురు బాలికల కష్టాన్ని గమనించిన ఒక అజ్ఞాత దాత సహకారంతో, సుమారు 40 వేల రూపాయలు విలువచేసే ఐదు సైకిళ్లను వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఆడపిల్లల చదువే దేశ భవిష్యత్తు. చిన్న సహాయమైనా ఒకరి జీవితాన్ని మారుస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా రామయపల్లె గూడెం వాసులకు మా సంస్థ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు అందిస్తున్నాము. చదువులో వారికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడడమే మా సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో దాతలు, యువత ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కె. సుబ్రహ్మణ్యం, పి. యర్రారెడ్డి, టి. వెంకట సురేష్, ఎం. పీరారెడ్డి, ఎం. రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ ఆచారి తదితరులు, గ్రామ పెద్దలు, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సైకిళ్లు అందుకున్న బాలికలు మరియు వారి కుటుంబాలు సంస్థకు, దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్లలో అవగాహన ర్యాలీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప జిల్లా పోరుమామిళ్ల కో-లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేటి మరియు భావి తరాల కోసం యువత ఆశలు, ఆకాంక్షలను సాకారం చేయడం అనే భావనను ప్రజలకు వివరించారు. యువతకు నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు, సరైన సమాచారం మరియు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా వారు ఆరోగ్యవంతమైన, బాధ్యతా యుతమైన నిర్ణయాలు తీసుకుని సమాజాభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు. అలాగే కుటుంబ నియంత్రణ, తల్లి--శిశు ఆరోగ్యం, యుక్తవయస్కుల ఆరోగ్య పరిరక్షణ, చిన్న కుటుంబం--సంతోషకర కుటుంబం అనే సందేశాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ర్యాలీలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రఘురాములు, హెల్త్ అసిస్టెంట్లు సత్యనారాయణ, స్వామి రంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సిహెచ్ ఓలు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే అడ్మిన్లపై చర్యలు



ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరిక

ప్రజాభూమి, ఒంటిమిట్ట: సోషల్ మీడియా, ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే ప్రసంగాలు, వివాదాస్పద వ్యాఖ్యలు, అసభ్యకర పోస్టులు ప్రచారం చేస్తే సంబంధిత గ్రూప్ అడ్మిన్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు మండలాల పరిధిలోని కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో గత నెల రోజులుగా వివాదాస్పద వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, ఇతరులను అవమానించే సందేశాలు ప్రచారం అవుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి పోస్టులు సామాజిక శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కొన్ని వాట్సాప్ గ్రూపులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి చట్టవిరుద్ధ పోస్టులు, సందేశాలను ప్రోత్సహించే వారితో పాటు గ్రూప్ అడ్మిన్లపైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# చేనేత కార్మికులకు ఉచిత వైద్య శిబిరం..

### -దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలు




ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో చేనేత కార్మికుల కోసం శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా కడప జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డీఎంహెచ్‌వో రవిబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చేనేత కార్మికులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనతతో బాధపడుతున్న వారు ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవిద్య, వైద్య సిబ్బంది గురుప్రసాద్, రమణయ్య, భారతి, జ్యోతి, కళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీమోహన్ ఆధ్వర్యంలో శనివారం సిద్ధవటం మండల కేంద్రంలో ఎస్సీ బాలికల వసతి గృహ విద్యార్థినులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీమోహన్ మాట్లాడుతూ, జనాభా నియంత్రణ, కుటుంబ నియంత్రణ, పిల్లల మధ్య తగిన వ్యవధి పాటించడం వల్ల తల్లి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పుట్టబోయే శిశువులు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సరైన కుటుంబ ప్రణాళిక ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం, దేశ భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనరసమ్మ, సూపర్వైజర్లు మౌలాలి, శారదాదేవి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, అంగన్‌వాడీ కార్యకర్త సరోజ, ఆశా కార్యకర్తలు భారతి, ఓబులమ్మ, కళావతి, పద్మతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటాం అంజూరు తారక శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీసీ డిపో నందు 75వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా యూనియన్ జెండాన్ని ఆవిష్కరించి ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఈరోజు శ్రీకాళహస్తిలో ఆర్టీసీ ఎంప్లాయ్స్ యూనియన్ యొక్క నాయకులందరూ కూడా ఈరోజు ఉత్సవాలను ఘనంగా చేసుకుంటున్నారు. ఒక కార్మిక సంస్థ ఎప్పుడు కూడా ఒక కార్మిక సంస్థ అనేది ఎందుకు ఏర్పడుతుంది అంటే, కార్మికుల యొక్క కష్టనష్టాలన్నింటినీ కూడా తీరుస్తూ.వారికి, వారి కుటుంబ సభ్యులకి అండగా నిలిచేదానికే ఒక కార్మిక సంస్థ అనేది ఏర్పడుతుంది. ఏ కార్మిక సంస్థ అయినా కూడా నిలకడగా నిలబడాలి.అది 10 వసంతాలు చేయాలా, 20 వసంతాలు, 50 వసంతాలు, 75 వసంతాలు చేసుకోవాలా అంటే.ఆ యొక్క కార్మిక నాయకులు చేసే కృషే ఆ సంస్థ నిలబడుతాది. ఈ ఏపీఎస్ఆర్టీసీ లో ఎంప్లాయ్స్ యూనియన్ అనేది 75 వసంతాలుగా ఉంటూ ఎన్నో రాజకీయ ఒడిదుడుకులు ఉన్నప్పటికీ కూడా. నిక్కచ్చిగా నేను ఎంప్లాయ్స్ యూనియన్ లోనే కొనసాగుతాను అని కార్మికుడు ఏరోజు చెప్పగలుగుతాడు అంటే,ఆ కార్మికుడికి కార్మిక నాయకులు ఇచ్చే భరోసా వల్లే సంస్థలు నిలబడతాయి.75 వసంతాలు జరుపుకుంటా ఉంది.100 వసంతాలు కూడా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయ్స్ యూనియన్ జరుపు కుంటాది అని చెప్పి ప్రగాఢంగా నేను నమ్ముతున్నా. ఇప్పుడే ఈ ఆర్టీ ఒక అనిశ్చితి ఏర్పడింది. వెయ్యి ఎలక్ట్రికల్ బస్సులు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తా ఉన్నది. వెయ్యి ఎలక్ట్రికల్ బస్సులు కాదు, రెండు వేల ఎలక్ట్రికల్ బస్సులు ఏర్పాటు చేసినా ఆర్టీసీ కార్మికులకు ఇబ్బంది లేదు. ఎలక్ట్రికల్ బస్సుల్లో ఆర్టీసీలోనే ఎంప్లాయిమెంట్ జనరేషన్ చేసి, ఆర్టీసీ ఉద్యోగులుగానే ఆ ఎలక్ట్రికల్ బస్సుల్లో కూడా డ్రైవర్లుగాను, కండక్టర్లుగాను నియమించాలన్నది ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ యొక్క ప్రగాఢ విశ్వాసం.ఆ విషయంలో కార్మికుల పక్షాన పూర్తిగా నిలబడతాము. కార్మికులు ఏ ఉద్యమాన్ని జరిపినా కూడా కార్మికులతో మేము పయనిస్తామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ...మరొక్క విషయము, ఎంప్లాయిస్ యూనియన్ అనేది ఏంది, ఏ విధంగా ఏర్పడింది అనడానికి చిన్న ఉదాహరణలు తీసుకున్నామంటే... ఈ వేతన సవరణలు ఈ రాష్ట్రంలో 16 సార్లు జరిగితే, 13 సార్లు వేతన సవరణల్లో ముఖ్య పాత్ర వహించింది ఎంప్లాయిస్ యూనియన్. ఒక విషయం కాదు, రెండు విషయాలు కాదు ఏదైనా కూడా వీకాఫ్ అనేది ఏర్పాటు చేసింది కూడా ఎంప్లాయిస్ యూనియనే. ప్రతి విషయం డ్రైవర్లకు గానీ, కండక్టర్లకు గానీ, వర్కర్స్ కి గానీ, ఆటో గ్యారేజీలో ఉండే వాళ్లకు గానీ ఎవరికి ఏ కష్టం వచ్చినా నిలబడేది ఎంప్లాయిస్ యూనియన్. ఎంప్లాయిస్ యూనియన్ జెండా అనేది రెపరెపలాడుతా ఉండాలని చెప్పి ఆ వాయులింగేశ్వరుడిని మనసా, వాచా, కర్మణా కోరుకుంటూ మీకందరికీ కూడా నా ధన్యవాదాలు." ఈ కార్యక్రమానికి మన డిపో నాయకులు మరియు సభ్యులు అయినటువంటి జిపిఎస్ ఆచారి , లింగమూర్తి పి ఎస్ ప్రసాద్, రమేష్ బాబు, సి సి రావు , కుప్పయ్య , కె రామకృష్ణ ,ఎస్ జి చంద్ర , ఎన్ ఎం రత్నం, జి రామకృష్ణ, రాజ్యలక్ష్మి , పట్టాభి , ఉదయ్ ,గోపాల్ ,బి ఎస్ ఆర్ కుమార్ గారు, వి జె కుమార్ వి కె బాబు ,ఉమాపతి , నరసయ్య , కె యం మణి , గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు రోశయ్య, మురళీకృష్ణ గ్యారేజ్ సిబ్బంది,సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభాదినోత్సవం సందర్భంగా ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఉదయం 10 గంటలకు స్థానిక డీఎంహెచ్వో కార్యాలయం నుండి ఎస్వీ మెడికల్ కాలేజ్ మీదుగా మెటర్నిటీ హాస్పిటల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడమైనది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ గారు ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర



ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఇచ్చిన నినాదం "పిల్లల మధ్య ఎడం- ఆరోగ్యకరమైన, ఆనందకరమైన కుటుంబానికి ఆధారం". ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన శిశువు, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి పిల్లల మధ్య ఎడం అత్యంత అవసరమని,పిల్లల మధ్య సరైన ఎడం పాటించడం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యంతో పాటు , తక్కువ బరువుతో జననాలు,అకాల ప్రసవాలు ,మాతా శిశు మరణాలు సంభవించకుండా నివారించవచ్చునని తెలిపారు. ఈనెల 11వ తారీఖు నుండి 18 వ తారీకు వరకు జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి, తల్లి బిడ్డల ఆరోగ్యాన్ని గురించి విస్తృత ప్రచారం చేస్తారని, అర్హులైన వారికి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రోత్సహిస్తారని,దంపతులు కుటుంబ నియంత్రణ పద్ధతులపై సరియైన అవగాహన కలిగి అవసరానికి అనుగుణంగా వాటిని వినియోగించాలని,ఆరోగ్య కార్యకర్తల సలహాతో కుటుంబ ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. ర్యాలీ అనంతరం ఎస్వీ మెడికల్ కాలేజ్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డి ఐ ఓ డాక్టర్ శాంతకుమారి,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి,డాక్టర్ రెడ్డి ప్రసాద్,డాక్టర్ రూప్ కుమార్, డాక్టర్ తులసీదాస్ ,స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్,డిప్యూటీ డెమో బలరామరాజు,డి ఎం హెచ్ వో కార్యాలయ సిబ్బంది, పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు,సెట్విన్ సంస్థ మేనేజర్ మోహన్ కుమార్ మరియు సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చిరు వ్యాపారుల దీక్షకు ఎమ్మెల్యే పులివర్తి నాని మద్దతు

### -: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ...

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరి మండలం, శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టు వద్ద తమ జీవనోపాధిని కాపాడుకోవాలంటూ చిరు వ్యాపారులు తిరుపతి లోని ఏడీ బిల్డింగ్ వద్ద గత 690 రోజులుగా చేపట్టిన నిరాహార దీక్షకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం పూర్తి



మద్దతు ప్రకటించారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన, వ్యాపారులకు సంఘీభావం తెలిపి వారి సమస్యలను ఓర్పుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుదీర్ఘ కాలంగా ఆందోళన చేస్తున్న చిరు వ్యాపారుల న్యాయమైన సమస్యలను కూటమి ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వ్యాపారుల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయమై ఉన్నతాధికారులతో త్వరలోనే చర్చిస్తానని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం చిరు వ్యాపారుల డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, బాధితులకు ఆయన ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, చిరు వ్యాపారులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల కుటుంబాలకు అన్నదానం చేసిన కృప సేవా చారిటబుల్ ట్రస్ట్...

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు.



నెల్లూరు జిల్లా గూడూరు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజున 11-07-2026వ తేదీ గూడూరు చిల్లకూరు మండలంలో ఎస్టి శారద నగర్ కాలనీ లో ఉన్న నిరుపేదలకు వృద్ధులకు చిన్న పిల్లలకు చిల్లకూరులో



ఉన్న,అమృత విలాస్, అధినేత, సుద్ద రాసి పెంచలయ్య, మాధవి దంపతులు సహకారంతో, ప్రతి నెల రెండో శనివారం, అన్నదానం నిరంతరాయంగా కొనసాగిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు మానవసేవే మాధవ సేవగా అనే లక్ష్యంతోనే 100.నిరుపేద కుటుంబాలు అన్నదానం నిర్వహించారు...

ఈ సందర్భంగా అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ ఈరోజు అన్నదానం కార్యక్రమం కొనసాగడానికి చిల్లకూరు అమృత విలాస్ అధినేత సుద్ద రాసి పెంచలయ్య మాధవి కుటుంబ సభ్యులు సహకారముతో ప్రతి నెల నిరుపేదలకు సహాయం చేయటం . దేవుడు ఆశీస్సులు నిండు నూరేళ్లు సుఖశాంతులతో మంచి ఆరోగ్య ఐశ్వర్యాలతో ముందుకు సాగాలని మనసు పూర్తిగా మా సభ్యులందరూ కోరుకుంటున్నాము... ఈ కార్యక్రమం లో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్, పర్వతాల రమేష్ , పేయ్యల రమణయ్య,పిరిమేటి చెంచయ్య, కోడి శివ, బండి శివ తదితరులు పాల్గొన్నారు..

## పివి కుమార్ రెడ్డి మృతి వైయస్సార్ పార్టీకి తీరని లోటు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నిబంధన కలిగిన కార్యకర్త వీపీ కుమార్ రెడ్డి శుక్రవారం నాడు కన్నుమూశారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో



చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులు ప్రతిమ రాజేశ్వరి, సునీల్ కుమార్ బాబీ, ప్రభావతమ్మ, సుధీర్ రెడ్డి పరామర్శించిన నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ వీపీ కుమార్ అన్న మరణించడం అనేది చాలా బాధాకరమైన విషయం అయినా లేదు అని బాధ జీర్ణించుకోలేమని అన్నారు నాయుడుపేట అంటేనే రాఘవన్న వాళ్ళ కుటుంబం ఇక్కడ సినిమా హాల్లోనే ప్రతి ఒక టీడీపీ మీటింగ్ పెట్టుకునే వాళ్ళము వి పి కుమార్ అన్న లేకపోవడం చాలా దురదృష్టమని నా రాజకీయ చరిత్రలోనే నన్ను చంద్ర అని పిలిచేవాడు ఇది ఒక కుటుంబం లాగా ఉండే వాళ్ళమీ విపి కుమారున్న ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం, టౌన్ పార్టీ అధ్యక్షులు 786 రఫీ,మాజీ జడ్పీటీసీ శ్రీ రామ్ ప్రసాద్, మాజీ హాస్పిటల్ చైర్మన్ కందల కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్,మాజీ కౌన్సిలర్ పసల గంగా ప్రసాద్, మైలారీ రాజశేఖర్, పోలేరమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ నానా బాల సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జి సర్వోత్తమ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కిలారి గోపి, టౌన్ పార్టీ నాయకులు జివిఆర్ నాయుడు, ఇమ్మిడి శెట్టి వెంకటేశ్వర్లు, వాకిరి వెంకటేశ్వర్లు, జువ్వలపాటి మస్తాన్,కాలేషా తదితరలు పాల్గొన్నారు.

# వెంకటగిరి చేనేతలకు అండగా ఎన్డీయే ప్రభుత్వం

### - పరికరాల పంపిణీలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.

వెంకటగిరి చేనేత కార్మికులకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. వెంకటగిరి పట్టణములోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రాంగణంలో "శ్రీ పోలేరమ్మ స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం" కింద మంజూరైన నిధులతో చేనేత స్టాండ్ మగ్గాలు, ఇతర పరికరాల పంపిణీ కార్యక్రమం





ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పరికరాలను అందజేశారు. ఈ క్లస్టర్ డెవలప్‌మెంట్ పథకము కింద రూ.1 కోటి 58 లక్షలు మంజూరయ్యాయ మొత్తం 150 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా,మొదటి విడతలో భాగంగా నేడు 43 మందికి మగ్గాలు, ఇతర పరికరాలను పంపిణీ చేశారు .దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విడతల వారీగా పరికరాలు అందుతాయి. ఉచిత విద్యుత్ మరియు సబ్సిడీలు: చేనేత కార్మికుల ఆర్థిక భారాన్ని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు (పవర్ లూమ్స్) 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది.అలాగే నాణ్యమైన పట్టు, నూలుపై సబ్సిడీలను పునరుద్ధరించి ఆదుకుంటాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం: గత ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని, కనీస సదుపాయాలు కల్పించకపోవడంతో చేనేత కార్మికులు మగ్గాలను అటకెక్కించి, పారేసుకునే దుస్థితికి చేరుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మన ప్రభుత్వం ఆ కష్టాలను దూరం చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. మార్కెటింగ్ అవకాశాలు: దళారుల ప్రమేయం లేకుండా, కష్టం మొత్తం కార్మికులకే దక్కేలా నేరుగా విక్రయాలు జరుపుకోవాలి. ఇందుకోసం మెయిన్ రోడ్డులో చేనేతలు అందరూ కలిసి ఒక దుకాణం (షాప్ ) ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వ పరంగా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నారా లోకేష్ స్ఫూర్తి: మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ చేనేతలకు ఎలాగైతే అండగా నిలిచి వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారో, అదే స్ఫూర్తితో వెంకటగిరి పట్టణములో కూడా ప్రతి చేనేత కుటుంబాన్ని ఒక పెద్దన్నలా ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్, పట్టణ అధ్యక్షులు, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఏఎంసి చైర్మన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, హ్యాండ్లూమ్ శాఖ అధికారులు, మాజీ పట్టణ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, జనసేన పట్టణ అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జీలు, చేనేత సంఘాల నాయకులు, కార్మికులు, అధికారులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తిరుపతికి రూ.750 కోట్ల పర్యావరణ వరం: 'సిటీ ఆఫ్ లేక్స్'గా ఆధ్యాత్మిక నగరం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఢిల్లీ టు తిరుపతి: డాలర్స్ దివాకర్ రెడ్డి 'వన్-మ్యాన్ ఆర్మీ' మార్క్. తిరుపతి నగరాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతిష్టాత్మక "సిటీ ఆఫ్ లేక్స్ అండ్ ట్యాంక్స్" ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని సరికొత్త పర్యావరణ విప్లవానికి కేంద్రబిందువుగా మారుస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక "సిటీ ఆఫ్ లేక్స్ అండ్ ట్యాంక్స్"ప్రాజెక్టుకు రూ. 750 కోట్ల భారీ బడ్జెట్ తో ఆమోదం తెలిపింది. అమరావతి, హైటెక్ సిటీ తరహాలోనే తిరుపతిని కూడా ఎకో-ఫ్రెండ్లీ గ్లోబల్ సిటీగా మార్చాలనేది సీఎం చంద్రబాబు సంకల్పం. అందుకనే ఈ ప్రతిపాదన రాగానే రూ. 750 కోట్లకు తక్షణ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సిటీలు, గ్లోబల్ స్టాండర్డ్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టే లోకేష్ .. ఈ ప్రాజెక్టుకు అవసరమైన సాంకేతిక, పరిపాలనాపరమైన అనుమతులు వేగంగా వచ్చేలా వెన్నుదన్నుగా నిలిచారు. ఢిల్లీలో లభించిన అంతర్జాతీయ మద్దతును కేవలం ప్రతిపాదనల కే పరిమితం చేయకుండా, అటు అధినాయకత్వం నమ్మకాన్ని నిలబెడుతూ, ఇటు తిరుపతి ప్రజల నీటి అవసరాలను తీరుస్తూ డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు వంద శాతం క్రెడిట్ సాధించారు.






తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి చూపిన ప్రత్యేక చొరవ,నిరంతర కృషితో విజన్ నేడు సాకారమైంది. గత ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన (లోకల్ గవర్నమెంట్స్ ఫర్ సూస్తాయినాబిలిటీ ) జాతీయ సదస్సులో తుడా ఛైర్మన్ డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు తిరుపతి నగరాభివృద్ధి పై ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను ప్రవేశపెట్టారు. ప్రపంచ ప్రసిద్ధ జర్మన్ డెవలప్మెంట్ బ్యాంక్ కె ఎఫ్ డబ్ల్యు ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై,తిరుపతిని "సిటీ ఆఫ్ లేక్స్ అండ్ ట్యాంక్స్"గా మార్చే సమగ్ర బ్లూ ప్రింట్ ను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి. వివరించారు. అంతర్జాతీయ వేదికపై తుడా చైర్మన్ డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి పర్యావరణ అవసరాలను, భవిష్యత్తు సవాళ్లను సమర్థవంతంగా ప్రెజెంట్ చేసి, ఈ మెగా ప్రాజెక్టుకు పునాది వేశారు. రాష్ట్ర ప్రభుత్వం,తుడా మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులతో తుడా చైర్మన్ డా॥డాలర్స్ దివాకర్ రెడ్డి. నిరంతరం సమీక్షలు జరుపుతూ, సాంకేతిక అడ్డంకులను తొలగించి రూ.750 కోట్ల ప్రభుత్వ ఆమోదం లభించేలా చేశారు. ఈ రూ.750 కోట్ల నిధులతో తిరుపతి నగర రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయి,నగర పరిధిలోని చారిత్రాత్మక చెరువులు, జలాశయాలను ఆధునీకరించి, కాలుష్య రహితంగా మారుస్తారు. వర్షపు నీరు వృధా కాకుండా, నగరానికి వరద ముప్పు లేకుండా అత్యాధునిక డ్రైనేజీ మరియు వరద నీటి నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేస్తారు. పచ్చదనాన్ని పెంచడం ద్వారా నగర ఉష్ణోగ్రతలను తగ్గించి, పర్యావరణాన్ని సంరక్షించి, చెరువుల పరిసరాలను పర్యాటక కేంద్రాలుగా, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే వాకింగ్ ట్రాక్‌లు, వినోద ప్రదేశాలుగా సుందరంగా తీర్చిదిద్దుతారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి. మాట్లాడుతూ:ఇది తిరుపతి నగర చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయం. ఒక ఏడాది క్రితం ఢిల్లీలో ఖటవొ బ్యాంక్ ప్రతినిధులతో నేను మాట్లాడినప్పుడు..తిరుపతి పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఇదొక్కటే మార్గమని నమ్మాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. దూరదృష్టి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తిరుపతిని కేవలం ఆధ్యాత్మిక నగరం గానే కాకుండా, ప్రపంచం మెచ్చే 'గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీ'గా మార్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. రూ.750 కోట్ల ప్రాజెక్టు తిరుపతి భవిష్యత్తును మార్చేయబోతోందని, పర్యావరణ పరిరక్షణ తో పాటు పర్యాటకంగా తిరుపతికి ఇది సరికొత్త వైభవాన్ని తెస్తుందని తుడా చైర్మన్ డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి. అన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ తుడా చైర్మన్ డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి. "హృదయపూర్వక ధన్యవాదాలు." తెలిపారు.

# రైతుల శ్రేయస్సు కోరేది... వారి భూములకు భరోసా ఇచ్చేది కూటమి ప్రభుత్వం మాత్రమే

### - : ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, చిన్న గొట్టిగల్లు



చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలం కోటబైలు పంచాయతీ నల్ల ఓబులవారిపల్లి గ్రామంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన తొలిరోజే వివాదాస్పద 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేస్తూ తొలి సంతకం చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకే దక్కుతుందని తెలిపారు. ప్రతి



రైతుకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకం పంపిణీ చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం. నల్ల ఓబులవారిపల్లి గ్రామంలో నిర్వహించిన రీసర్వేను రెవెన్యూ అధికారులు పారదర్శకంగా నిర్వహించారు. ఈ రీసర్వే ద్వారా తమ భూ వివాదాలు సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని, రైతులకు వారి భూములపై సర్వ హక్కులు లభిస్తాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు...పనులు చేసి చూపించే ప్రభుత్వమని అన్నారు. తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలోని కోటబైలు పంచాయతీలో రీసర్వే పూర్తి చేసి, 385మందికి గాను 325మంది రైతులకు సరికొత్త పాస్ పుస్తకాలను మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం. ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేసిన అధికారులు. మ్యుటేషన్, ఇతర కారణంతో 55 పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయలేదని ఎమ్మెల్యే గారికి తెలిపిన రెవెన్యూ శాఖ అధికారులు. త్వరలోనే మిగతా 55 పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని అధికారులు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు,రైతులు, పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించిన ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి రోజ్ మండ్

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి రోజ్ మండ్ శనివారం పరిశీలించారు.శనివారం ఆమె స్థానిక తహసిల్దార్ శివప్రసాద్తో కలిసి దాసుకుప్పం,పుదుకుప్పం,సత్యవేడు తదితర ప్రాంతాల్లో పర్యటించి సర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించడం జరిగింది. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ( సర్) కార్యక్రమం మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో సంబంధిత అధికారులు పరుగులు తీస్తూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎలక్ట్రోరల్ రిటైరింగ్ అధికారి రోజ్ మండ్ క్షేత్రస్థాయిలో పర్యటించి సర్ పురోగతిని తెలుసుకోవడంతో పాటు ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడానికి సంబంధిత వివెల్వోలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ క్రమంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దారు శివప్రసాద్ ఆధ్వర్యంలో సర్ ప్రక్రియ పురోగతిపై సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఓటర్లతో ధృవీకరించి తీసుకున్న ఎన్యుమిరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎలక్ట్రోరల్ రిటైరింగ్ అధికారి రోజ్ మండ్ ఆదేశించారు. ఈనెల 14వ తేదీ లోపు సర్ ప్రక్రియ పూర్తి అయ్యేటట్టు సూపర్వైజర్లు పర్యవేక్షించాలన్నారు. సకాలంలో పూర్తి చేయాలన్న ఉద్దేశంతోనే సెలవు రోజులైన శని,ఆదివారాల్లో కూడా విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సంబంధిత బిఎల్వోలు, సహాయకులు,పర్యవేక్షణ అధికారులు అందరూ కూడా సర్ ప్రక్రియలో తలమునకలై ఎన్యుమిరేషన్ ఫారాల డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ ప్రక్రియలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పదని ఆమె హెచ్చరించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డిటి వెంకటేశ్వర్,ఆర్ఐ నరేంద్ర రెడ్డి,మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు,ఉపాధి ఏపీవో విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వీబీ-జీ రామ్ -జీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

వీబీ-జీ రామ్ -జీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇషా సింగ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం గ్రామీణ కుటుంబాలకు ఉపాధి, జీవనోపాధి అవకాశాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో అమలు చేస్తున్న వికసిత్ భారత్--గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) రి కార్యక్రమంపై తిరుపతి డ్వామా కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ తో కలిసి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇషా సింగ్ మాట్లాడు తూ..వీబీ-జీ రామ్ (జీ) కార్యక్రమాన్ని క్షేత్రస్థా యిలో సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీబీ-జీ రామ్ (జీ) కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు, సిబ్బందికి ఆమె అవగాహన కల్పించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.సి. మద్దిలేటి మాట్లాడు





తూ... ఎంజి ఎన్ఆర్ జిఎస్ఐ కంటే మెరుగైన విధానా లతో వీబీ-జీ రామ్ (జీ) కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. ఒక కుటుంబానికి ఉపాధి కల్పించే పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచడంతో పాటు, చేపట్టే పనులను నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు తెలిపారు. వ్యవసాయ పంటల సీజన్‌లో కూలీల కొరత తలెత్తకుండా ఏటా 60 రోజుల పాటు వీబీ-జీ రామ్ (జీ) పనులకు విరామం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రోజువారీ కూలీని రూ.307 నుంచి రూ.312కు పెంచినట్లు వెల్లడించారు. తిరుపతి జిల్లాలో ప్రస్తుతం రూ.175 కోట్ల అంచనా వ్యయంతో 4,627 పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. మరో రూ.113 కోట్ల అంచనా వ్యయంతో 5,066 పనులు మంజూరు దశలో ఉన్నట్లు వివరించారు. జిల్లాలో 2.39 లక్షల జాబ్ కార్డులు ఉండగా, 3.12 లక్షల మంది క్రియాశీల వేతన ఉపాధి కోరేవారు ఉన్నట్లు పేర్కొన్నారు. వేతనాలను 100 శాతం సకాలంలో చెల్లిస్తున్నామని, ఈ-కేవైసీ ప్రక్రియ 91.99 శాతం పూర్తయిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇషా సింగ్ కు అధికారులు వివరించారు. జూన్ 2026కు సంబంధించి మూడు వారాల వేతన చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నట్లు వారు తెలిపారు. వీబీ-జీ రామ్ (జీ) కార్యక్రమం కింద జూలై 1 నుంచి ఇప్పటివరకు తిరుపతి జిల్లాలో 986 పనులు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్.ఎం.ఎం.ఎస్ రోజువారీ హాజరు క్రమంగా పెరుగుతోందని, జూలై 1న 13,709 మంది హాజరు నమోదు కాగా, జూలై 10 నాటికి 46,547 మంది హాజరు నమోదైనట్లు తెలిపారు. జూలై 8న అత్యధికంగా 47,288 మంది హాజరు నమోదైందని పేర్కొన్నారు. జూలై 1 నుంచి 6వ తేదీ వరకు తొలి వారంలోనే 94 వేల పని దినాలు కల్పించినట్లు అధికారులు వివరించారు.కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, పని ప్రదేశాల్లో నిర్వహించే వారపు రోజ్‌గార్ దివస్ కార్యక్రమాల ద్వారా కూడా ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ఐఇఎస్ సెక్షన్ ఆఫీసర్ ఆశా వ హానే, అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఇంజినీ రింగ్ కన్సల్టెంట్లు, జూనియర్ ఇంజినీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో భక్తి పారవశ్యంతో శ్రీ మహాలక్ష్మీ దీప పూజ

## దివ్య దీపాలతో కోదండరామాలయం ఆధ్యాత్మిక శోభ.

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.

చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మీ దీప పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించారు. వేలాది మంది మహిళలు దీపాలను వెలిగించి శ్రీ మహాలక్ష్మీదేవిని ఆరాధిస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోవింద నామస్మరణ, వేదమంత్రోచ్చారణలు, లక్ష్మీ స్తోత్ర పారాయణాలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మారుమోగింది. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో సీహెచ్. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, ఎస్వీబీసీ ఛానల్ వినూత్న ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోందన్నారు. దేశ విదేశాల్లోని కోట్లాది మంది భక్తులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించి దివ్యానుభూతిని పొందారని తెలిపారు. టీటీడీ జేఈవో డాక్టర్ ఎ. శరత్ మాట్లాడుతూ ప్రజల సుఖశాంతులు, ఐశ్వ ర్యం కోసం టీటీడీ అనేక ధార్మి క కార్యక్రమాలు నిర్వహి స్తోందన్నారు. శ్రీ మహాలక్ష్మీ దీప పూజ భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తోందని పేర్కొన్నారు. చంద్రగిరి ఎమ్మె ల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యం కలిగిన శ్రీ కోదండ రామ స్వామివారి ఆలయాన్ని మరిం త అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి



డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ దీపం జ్ఞానానికి, శుభానికి, ఐశ్వర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. అర్చకులు వేదఘోషల మధ్య విష్వక్సేన పూజ, పుణ్యాహ వచనం, దీపలక్ష్మీ ఆరాధన, అష్టోత్తర శతనామార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల భక్తి సంకీర్తనలు భక్తులను ఆకట్టుకోగా, నక్షత్రహారతి, కుంభహారతి సమర్పించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేయగా, కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో నాగరత్న,విజీవో గిరిధర్, హెచ్‌డీపీపీ అదనపు కార్యదర్శి కళ్యాణి, ఈఈ మల్లికార్జున ప్రసాద్, డీఈ సరస్వతి, అధికారులు, అర్చకులు, వేదపండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్--6.0 కోసం అంతర్గత ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించిన ఆదిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీ

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణలు మరియు పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో ఆదిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్--6.0కు పంపించనున్న వినూత్న ప్రాజెక్టుల ఎంపిక కోసం అంతర్గత ప్రాజెక్టుల ప్రదర్శన ఇంటర్నల్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులను నిపుణుల కమిటీ ముందు ప్రదర్శించారు. ఆరోగ్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఇంధన సామర్థ్యం, కృత్రిమ మేధస్సు , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , స్మార్ట్ టెక్నాలజీలు తదితర రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులను విద్యార్థులు వివరించారు. నిపుణుల కమిటీ ప్రతిపాదనలను వినూత్నత, సాంకేతిక



సాధ్యత, సామాజిక ప్రయోజనం, వాణిజ్య అవకాశాలు, ప్రదర్శన నైపుణ్యం తదితర అంశాల ఆధారంగా మూల్యాంకనం చేసింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని సమన్వయం చేసిన డా. కె. ధనుంజయ, డీన్, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మాట్లాడుతూ విద్యార్థులు కొత్త ఆలోచనలను అభివృద్ధి చేయడమే కాకుండా వాటిని సమర్థవంతంగా ప్రదర్శించడం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. సమాజ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందించే ఆలోచనలే భవిష్యత్తులో మంచి అవకాశాలను సృష్టిస్తాయని, ఇటువంటి హ్యాకథాన్‌లలో పాల్గొనడం విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి, పరిశోధనలకు, స్టార్టప్‌ల స్థాపనకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఎం. రాజయ్య మాట్లాడుతూ, ఆదిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని ఇన్నోవేషన్ సెంటర్ ద్వారా విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాలలు, మౌలిక వసతులు, సాంకేతిక మార్గదర్శకత్వం మరియు మెంటరింగ్ అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల వినూత్న ఆలోచనలను విజయవంతమైన ప్రాజెక్టులుగా తీర్చిదిద్దేందుకు విశ్వవిద్యాలయం నిరంతరం సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. జె. అమరేంద్ర, విభాగాధిపతులు డా. ఎస్.వి. పద్మావతి, డా. ఉమ ప్రత్యూష, డా. హరినాథ్, డా. మనోజ్ కుమార్, ప్రొ. సునీత, డిప్యూటీ రిజిస్ట్రార్ రామయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు. అంతర్గత మూల్యాంకనంలో ఎంపికైన ఉత్తమ ప్రతిపాదనలను ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్-6.0కు పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# గూడూరు పట్టణ ప్రాంతంలో సర్ మందకోడిగా ఉంది

## - ఆర్డిఓ అరుణ్ కుమారి వెల్లడి



గూడూరు అర్బన్ ప్రాంతంలో సర్ మందకోడిగా సాగుతుందని పీఎల్వోలు సమన్వయంతో వేగవంతం చేయాలని ఈనెల 14వ తేదీ లోపు పూర్తి చేయాలని ఓటర్లందరూ అధికారులకు సహకరించాలని గూడూరు ఆర్డీవో అరుణకుమారి కోరారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సర్ పై బూత్ లెవెల్ అధికారులు మరియు పార్టీ బి ఎల్ ఏలతో ఆర్డీవో అరుణకుమారి సమావేశం నిర్వహించారు ఈనెల 14వ తేదీ లోపు పూర్తిస్థాయిలో ఓటరు వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని సూచించారు ఆర్డీవో అరుణకుమారి మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ కొనసాగుతుందని శనివారం ఆదివారం సెలవు దినం అయినా బి ఎల్ వో లు ఆయా సచివాలయాల్లో అందుబాటులో ఉంటారని ఓటర్లు వచ్చి ఫోటో ఆధార్ కార్డు అందించి వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు దీనిపై ఏమైనా అనుమానాలు ఉంటే శిశివాలయాల్లో ఉండే బిఎల్ఓ లతో సంప్రదించాలని కోరారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరావు , బి ఎల్ ఓ బి ఎల్ ఏ లు పాల్గొన్నారు

# ఎంపీ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా నిరుపేదలు, నిరాశ్రయులకు అన్నదానం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరంలో మండ్ల పార్వతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ ఎం. నాగేంద్ర ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో నిరుపేదలు, నిరాశ్రయులకు ఆహార పొట్లాలు (ఫుడ్ ప్యాకెట్లు) పంపిణీ చేశారు. ఎంపీ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. నాగేంద్ర మాట్లాడుతూ, అన్ని దానాలలో అన్నదానం అత్యంత శ్రేష్ఠమైనదని, ఆకలితో




ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. సమాజంలోని పేదలు, నిరాశ్రయుల పట్ల ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలను ట్రస్ట్ ద్వారా నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, విద్యార్థి నాయకులు, వైద్యులు, విద్యావేత్తలు పాల్గొని సేవా కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రేమ్ కుమార్, మునిస్వామి, రాజశేఖర్, రవీంద్రారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంకటరమణ, పార్థసారథి, శ్రీకాంత్, మహేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శ్రీ మండల పార్వతమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఎం. నాగేంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

# తల్లి శిశు ఆరోగ్యం కోసం పిల్లల మధ్య ఎడం పాటిద్దాం

## ప్రపంచ జనాభా దినోత్సవంలో దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.




తల్లి,శిశువు ఆరోగ్యం కాపాడడానికి పిల్లల మధ్య ఎడం పాటించాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్ చెప్పారు. శనివారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని దీనిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రిస్టల్ దాస్ మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల కలిగే పరిణామాలు,వనరుల కొరత,లింగ సమానత్వం వంటి వాటిపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. వనరుల లభ్యత తగ్గడం,పర్యావరణ సమస్యలు, నిరుద్యోగం, పేదరికంతోపాటు చాలా దేశాలలో జననాల రేటు తగ్గిపోతుండటం,వృద్ధుల సంఖ్య పెరుగుతుండటం కొత్త సవాళ్లను తెచ్చి పెడుతున్నట్టు ఆయన గుర్తు చేశారు.జనాభాకు అనుగుణంగా విద్య, వైద్యం,ఉపాధి వంటి అవకాశాలను సమర్థవంతంగా కల్పించడం,పర్యావరణాన్ని పరిరక్షించడం దీని ముఖ్య ఉద్దేశంగా ఆయన వివరించారు. దీంతోపాటు ఆరోగ్యకరమైన శిశువుల జననానికి పిల్లల మధ్య ఎడం తప్పనిసరిగా పాటించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం,పలువురు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లిపూడి చిరంజీవి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన: మాజీ ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి మండలం, జగ్గరాజువల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కల్లిపూడి చిరంజీవి ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో చలికం నాగరాజు రెడ్డి, రంగినేని చెంచయ్య నాయుడు, సురేంద్ర, మల్లీ, ముచ్చివోలి బాలకృష్ణ, జడపల్లి పాపయ్య, శివకృష్ణ, కోటి, సుబ్బరాయులు, జై చంద్ర తదితరులు ఉన్నారు.

# తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూరపాటి శంకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలెక్టర్ బంగ్లాలో ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



తెలిపిన సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి. ఈ సందర్భంగా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధిలో, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తూ, నిబద్ధతతో పనిచేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్ సేవలు అభినందనీయమన్నారు. ఆ భగవంతుడు ఆయనకు నిండు ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# భారత్ వర్చువల్ యూనివర్సిటీలో డాక్టరేట్ అందుకున్న రెడ్డివారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



శనివారం బెంగళూరులో భారత్ వర్చువల్ యూనివర్సిటీ వారిద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రధానం. లైబ్రరీ ఎడ్యుకేషన్ సోషల్ సర్వీసెస్ లలో చేసిన సేవలకు గుర్తింపుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డిని భారత్ వర్చువల్ యూనివర్సిటీ వారు గుర్తించి బెంగళూరులోని ఏజె ఇంటర్నేషనల్ హోటల్ నందు గౌరవ డాక్టరేట్ అవార్డును గురవారెడ్డికి ప్రధానం చేశారు అంతకుముందు జరిగిన యూనివర్సిటీ వారి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారుయాజమాన్యం శాలువా బొకే తో గురవారెడ్డి ని సత్కరించారు అనంతరం గురువారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. మంత్రి నారా లోకేష్. ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా అవకాశం కల్పించారు వారిని స్ఫూర్తిగా తీసుకొని నిరంతరం కృషి చేస్తూ గ్రంథాలయాల అభివృద్ధికి సేవ భావంతో పనిచేస్తామని ఈ యొక్క డాక్టరేట్ అవకాశం కలగడంతో మరింత ఉత్సాహంతో పనిచేస్తానని గురువారెడ్డి అన్నారు.

# బాధితురాలిని పరామర్శించిన చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్



ప్రజా భూమి ప్రతి నిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి దేవస్థానం మూడో గేటు వద్ద గుంటూరు చెందిన మౌనిక గారిని గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాలు అయ్యాయి అనే ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రురాలు మౌనిక ని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, దేవస్థానం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ మాట్లాడుతూ, భక్తుల భద్రతకు దేవస్థానం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే బాధితురాలికి సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకున్న దేవస్థానం ఈఓ కి, వైద్య బృందానికి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సమాచారంతో పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను బి.ఎల్.ఓ లకు అందజేయండి

## నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియ లో భాగంగా మీకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి బూత్ లెవెల్ ఆఫీసర్లకు అందజేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని కెనడీ నగర్, ప్రకాశం పార్క్, కొర్లగుంట, కృష్ణాపురం ఠానా తదితర ప్రాంతాల్లోను, సచివాలయాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను వీలైనంత త్వరగా రెండు రోజుల్లో. పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను పరిశీలించి సేకరించాలని తెలిపారు. తగు సమాచారంతో పూర్తి చేసిన చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ లెవెల్ ఆఫీసర్లకు అందజేయాలని ప్రజలను కోరారు. పూర్తి చేసి ఇచ్చిన ఫారాలను వెంటనే డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. బి.ఎల్.ఓ లు, సిబ్బంది అధికారులతో పరస్పరం సహకరించుకుని ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలని తెలిపారు. తద్వారా ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు వీలుంటుందని తెలిపారు. ప్రజలు కూడా ఈ సర్ కార్యక్రమానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ లు గుణశేఖర్, మూర్తి, కరుణాకర్, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లు, తదితరులు ఉన్నారు.

# అమ్మాయి మిస్ అయింది అన్న సమాచారంతో ఎన్హెచ్71 జాతీయ రహదారి పెళ్లకూరు సమీప ప్రాంతంలో ఆకస్మిక తనిఖీ

ప్రజా భూమి ప్రతినిధి పెళ్లకూరు



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం నాయుడుపేట--పూతలపట్టు ఎన్హెచ్-71 జాతీయ రహదారిపై ఓ యువతి మిస్సయిందన్న సమాచారం పెళ్లకూరు పోలీసులకు అందడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. పెళ్లకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై వెళ్తున్న కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను పరిశీలించి, ప్రయాణికులను వివరాలు అడిగి విచారించారు. మిస్సింగ్ యువతి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేడు జిల్లా పదాధికార్లులు, మండల అధ్యక్షులు సమావేశం

**జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్**

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఈ రోజు ఉదయం జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రతిష్టత్మకంగా రాష్ట్రంలో జరుగు తున్న ఓటర్ల పరిశీలన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ



కార్యకర్తలు చురుకుగా పాల్గొని తప్పులు లేని, నికరమైన ఓటర్ల జాబితా తయారు కోసం బూత్ లెవెల్ ఆఫీసర్లతో కలసి కృషిచేయాలని కార్యకర్తలకు సూచనలు చేయడం జరిగినది. పార్టీని సంస్థాగతంగా బలోపేతానికి పని చేయాలని కోలా ఆనంద్ కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి అసెంబ్లీ నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంఢ్రిగ ఉమా, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, రాష్ట్ర కిషాన్ మోర్చా సభ్యులు కుప్ప ప్రసాద్, రాష్ట్ర మాజీ సభ్యులు జీవి అమర్నాద్, మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, వేదం కృష్ణయ్య, ఆర్. హరీష్ రెడ్డి, బాగిత్తి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞశ్రీ, కిషాన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు తదితరులు పాల్గోన్నారు.

## వెలంపాడు ఉన్నత పాఠశాల సమస్యలు తీర్చండి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని వెలంపాడు ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరవే స్పందించి పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వందవాని నాగరాజు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులతో కలిసి వెలంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. దాదాపు పది గ్రామాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును



నిర్దేషించే వెలంపాడు ఉన్నత పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేవని వాపోయారు. పాఠశాల పాత భవనం శిథిలావస్థకు చేరిందనీ, ప్రత్యామ్నాయంగా నిర్మించిన అదనపు గదులు అసంపూర్తిగా మిగిలిపోయాయని అసంతృప్తిని వ్యక్తపరిచారు. పాఠశాల ప్రహరీ నిర్మాణం సంగతీ ఇంతేనన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, స్థానికుల పోరాటంతో ఇటీవలే పాఠశాల ఆవరణలో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించినట్లు గుర్తు చేశారు. కలెక్టర్, డీఈవోలు స్పందించి వెలంపాడు ఉన్నత పాఠశాల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చెంగయ్య, కార్యదర్శి పెనగడం గురవయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జల బృందమ్మకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గాలి మురళినాయుడు

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు నియోజకవర్గంలో బొజ్జల కుటుంబానికి చెందిన వేడుక ఘనంగా జరిగింది. మాజీ మంత్రి దివంగత నేత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి, ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు ఊరందూ



రులోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి మురళి నాయుడు బృందమ్మను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పండ్లతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బృందమ్మ నిండు నూరేళు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆశీస్సులు వారి కుటుంబానికి మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే కుమారుడు సుధీర్ రెడ్డికి సహాయ సహకారాలు అందిస్తూ, సలహాలు సూచనలు ఇస్తూ పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పాపిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పేరం ధనంజయులు నాయుడు, మోహన్ నాయుడు, సింగిల్ విండో చైర్మన్ బత్తిరెడ్డి, మాజీ మార్కెటింగ్ చైర్మన్ జైచంద్ర నాయుడు, ఎస్సీ సెల్ నాయకుడు సాలి రాజ, బాలాజీ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# రాజారామిరెడ్డి మృతికి రాజకీయ ప్రముఖుల సంతాపం

**మాజీ ఎంపీ డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావుతో పాటు టీడీపీ నాయకుల పరామర్శ**



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

తిరుపతి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి తండ్రి పాపారెడ్డి రాజారామిరెడ్డి మృతి చెందడంతో రాజకీయ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు ఆయన పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే,బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు శనివారం సాయంత్రం వాకాడు మండలంలోని జమీన్ కొత్తపాలెం గ్రామానికి చేరుకుని రాజారామిరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాపారెడ్డి పురుషోత్తం రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. అదే విధంగా వాకాడు మండల టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టీడీపీ యువ నాయకుడు కొప్పోలు సురేష్, టీడీపీ నాయకులు రమణారెడ్డి, కాటమరెడ్డి రామలింగారెడ్డి, మైనార్టీ టీడీపీ నాయకుడు ఎస్.కె. రహమతుల్లా, చిట్టమూరు టీడీపీ మండలాధ్యక్షుడు గణపతి కిషోర్ నాయుడు తదితరులు రాజారామిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి అశ్రునివాళులు అర్పించారు. అనంతరం పురుషోత్తం రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. రాజారామిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

# విద్యార్థుల భద్రత, భవిష్యత్ అభివృద్ధి, ట్రాఫిక్ అవగాహనపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు

- జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ.
- విద్యార్థుల భద్రత, భవిష్యత్ లక్ష్యాలపై ప్రత్యేక మార్గదర్శకత్వం.
- సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై హెచ్చరికలు.
- రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన.
- మహిళలు, చిన్నారుల రక్షణ చట్టాలపై వివరాలు.
- తిరుపతి రైల్వే స్టేషన్‌లో టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరంలో భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడంపై సూచనలు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసు అధికారులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు భద్రత, విద్య, క్రమశిక్షణ, సమాజంలో బాధ్యతాయుతమైన ప్రవర్తనపై మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులే దేశ భవిష్యత్తని పేర్కొన్న అధికారులు, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, అపరిచితులతో ఇంటర్నెట్ పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల భవిష్యత్తుపై ప్రతికూల



ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. చదువుపై దృష్టి సారించడం, మంచి స్నేహితులను ఎంచుకోవడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకపోవడం ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని వివరించారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమయపాలన, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం పెంపొందించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ అవగాహనలో భాగంగా రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడవరాదని విద్యార్థులకు వివరించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారితీయవచ్చని తెలిపారు. మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధం, వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇందులో భాగంగా తిరుపతి రైల్వే స్టేషన్‌లో టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని అధికారులు సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో చట్టాల పట్ల గౌరవం, భద్రతపై అవగాహన, సైబర్ భద్రత, బాధ్యతాయుతమైన పౌరసత్వ భావన పెంపొందించడంతో పాటు ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతను పెంచేందుకు దోహదపడతాయని తిరుపతి జిల్లా పోలీసులు తెలిపారు.

# సేవకు ప్రతిరూపం బొజ్జల వంశం-డా.జి.దశరథాచారి, విజయకుమార్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

గడచిన ఆరు దశాబ్దాలుగా రాజకీయ రంగంలోనే కాక, సేవారంగంలో కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిన బొజ్జల వంశం సేవకు ప్రతిరూపంగా నిలిచిందని విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి మరియు శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ కొనియాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల భవిష్యత్ ఆశాజ్యోతి మరియు బడుగు బలహీన వర్గాల ప్రియతమ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పూజ్య మాతృమూర్తి, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలకు ఎనలేని సేవలందించిన దివంగత నేత స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి ధర్మపత్ని అయిన బొజ్జల బృందమ్మ జన్మదినాన్ని



పురస్కరించుకొని ఈరోజు ఊరందూరు గ్రామంలోని వారి స్వగృహంలో కలిసి, వారికి బాలాజీ దారు శిల్పాన్ని బహూకరించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. బొజ్జల వంశానికి కొండంత అండగా ఉంటూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరినీ తన సొంత బిడ్డల్లా భావించే కరుణామయి, మమతానురాగాల ప్రతిరూపం మన బృందమ్మ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆ శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులతో వారు ఎల్లప్పుడూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. బృందమ్మ చల్లని దీవెనలు ఎల్లప్పుడూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. తను పుట్టిన దగ్గర నుండి నేటి వరకు వర్గాలకు మరియు వర్ణాలకు అతీతంగా అభాగ్యులకు సేవలందిస్తూ, ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం నాడు తన భర్త, స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తో, నేడు తన కుమారుడైన ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి పలు ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరథాచారి, యం.సుబ్బయ్య, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్,క్లస్టర్ ఇన్‌ఛార్జి కంఠా రమేష్,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,తిరుపతి పార్లమెంటు నాయకులు హరి,గాజుల భగత్,గంగనపల్లి రమేష్,కృష్ణమూర్తి, శివారెడ్డి,ప్రభాకర్,గోపీ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో భక్తి పారవశ్యంతో శ్రీ మహాలక్ష్మీ దీప పూజ

**దివ్య దీపాలతో కోదండరామాలయం ఆధ్యాత్మిక శోభ**

ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మీ దీప పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించారు. వేలాది మంది మహిళలు దీపాలను వెలిగించి శ్రీ మహాలక్ష్మీదేవిని ఆరాధిస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోవింద నామస్మరణ, వేదమంత్రోచ్చారణలు, లక్ష్మీ స్తోత్ర పారాయణాలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మారుమోగింది. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో సీహెచ్. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, ఎస్వీబీసీ ఛానల్ వినూత్న ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోందన్నారు. దేశ విదేశాల్లోని కోట్లాది మంది భక్తులు ప్రత్యక్ష





ప్రసారం ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించి దివ్యానుభూతిని పొందారని తెలిపారు. టీటీడీ జేఈవో డాక్టర్ ఎ. శరత్ మాట్లాడుతూ ప్రజల సుఖశాంతులు, ఐశ్వర్యం కోసం టీటీడీ అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. శ్రీ మహాలక్ష్మీ దీప పూజ భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తోందని పేర్కొన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యం కలిగిన శ్రీ కోదండరామస్వామివారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ దీపం జ్ఞానానికి, శుభానికి, ఐశ్వర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. అర్చకులు వేదఘోషల మధ్య విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీపలక్ష్మీ ఆరాధన, అష్టోత్తర శతనామార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల భక్తి సంకీర్తనలు భక్తులను ఆకట్టుకోగా, నక్షత్రహారతి, కుంభహారతి సమర్పించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేయగా, కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో నాగరత్న, విజీవో గిరిధర్, హెచ్‌డీపీపీ అదనపు కార్యదర్శి కళ్యాణి, ఈఈ మల్లికార్జున ప్రసాద్, డీఈ సరస్వతి, అధికారులు, అర్చకులు, వేదపండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఖరీఫ్-2026 సీజన్‌కు తిరుపతి జిల్లాలో ఎరువుల కొరత లేదు

- బ్లాక్ మార్కెటింగ్, ట్యాగింగ్‌కుపాల్పడితే డీలర్ లైసెన్స్ సస్పెండ్
- యూరియా కొనుగోలుకు ఆధార్ ధృవీకరణ తప్పనిసరి
- జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

ఖరీఫ్--2026 సీజన్‌కు తిరుపతి జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, యూరియా కొరతకు ఎలాంటి అవకాశం లేదని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ఎరువుల లభ్యత, పంపిణీ, ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాలపై వివరాలను వెల్లడించారు. తిరుపతి జిల్లాలో ఖరీఫ్--2026 సీజన్‌లో వ్యవసాయ, ఉద్యాన మరియు ఇతర పంటలు కలిపి మొత్తం 92,620 హెక్టార్లలో సాగు జరుగుతోందని తెలిపారు. ఈ సీజన్‌లో అన్ని రకాల ఎరువుల అవసరం 53,050 మెట్రిక్ టన్నులుగా వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. జూలై--2026 నాటికి జిల్లాకు మొత్తం 21,929 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించబడగా, అందులో 17,775 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటికే రైతులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 14,860 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటిలో హోల్‌సేల్ డీలర్ల వద్ద 272 మెట్రిక్ టన్నులు, ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద 10,068 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 3,884 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల వద్ద 482 మెట్రిక్ టన్నులు, 154 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నాయని వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరానికి అనుగుణంగా యూరియాను నిరంతరం సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల ద్వారా 4,465 మెట్రిక్ టన్నులు, ల ద్వారా 1,994 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా 11,316 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో పారదర్శకత పెంపొందించడంతో పాటు ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌ను పూర్తిగా అరికట్టే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం (అగ్రికల్చర్ ప్రొడ్యూస్ అండ్ ఇన్పుట్స్ మేనేజ్మెంట్ సిస్టం ) అనే నూతన డిజిటల్ విధానాన్ని జూన్--2026 నుంచి అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఇకపై యూరియా, డీఏపీ వంటి రసాయన ఎరువులను కొనుగోలు చేయాలంటే రైతులు ఆధార్ ధృవీకరణ తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉంటుందని చెప్పారు. వెబ్‌ల్యాండ్‌లో వివరాలు లేని రైతులకు కూడా వారు సాగు చేస్తున్న పంటల ఆధారంగా యాప్‌లో నమోదు చేసి ఎరువులు అందించే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ విధానాన్ని జూన్ 8, 2026 నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు తిరుపతి జిల్లాలో 42,539 మంది రైతులకు 2,26,698 యూరియా బస్తాలు, 16,751 డీఏపీ బస్తాలు పంపిణీ చేసినట్లు వివరించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందిన ఫీడ్‌బ్యాక్ మేరకు జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని ఎరువుల విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. యూరియాను గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరకు విక్రయించడం, ఇతర ఉత్పత్తులను బలవంతంగా జతచేసి (ట్యాగింగ్) విక్రయించడం వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. తనిఖీల్లో ఇటువంటి అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత డీలర్లపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి డీలర్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అదేవిధంగా, ప్రతిరోజూ చేపట్టిన తనిఖీలు, గుర్తించిన అక్రమాలు, తీసుకున్న చర్యలపై జిల్లా వ్యవసాయ అధికారికి నివేదిక సమర్పించాలని మండల వ్యవసాయ అధికారులకు సూచించినట్లు చెప్పారు. రైతులు అవసరమైన ఎరువులను అధీకృత విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలని, ఎవరైనా అధిక ధరలు వసూలు చేసినా లేదా ట్యాగింగ్‌కు పాల్పడినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఎస్.ప్రసాద్ రావు, ఎ.డి. ధనుంజయ రెడ్డి, ఎ.ఓ. గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 11

ఆదివారం 12 జూలై 2026

# వడమాలపేట పోక్సో హత్య కేసులో నిందితుడికి సహజ మరణం వరకు కఠిన కారాగార శిక్ష పడేలా చేసిన దర్యాప్తు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

### మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు



ప్రజా భూమి ప్రతినిధితిరుపతి, వడమాలపేట పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం.102/ 2024 (ఫోక్సు ) కేసులో శాస్త్రీయ దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాలతో నేరాన్ని రుజువు చేయడంతో గౌరవ పోక్సో ప్రత్యేక న్యాయస్థానం, చిత్తూరు జిల్లా నిందితుడికి సహజ మరణం వరకు కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. ఈ కేసును జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని స్వయంగా పర్యవేక్షించారు. పుత్తూరు డీఎస్పీ శ్రీ జి. రవి కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు బృందం సంఘటన జరిగిన మరుసటి రోజే నిందితుడిని అరెస్టు చేసి, శాస్త్రీయ ఆధారాలతో త్వరితగతిన చార్జిషీట్ దాఖలు చేసి నేరం రుజువు అయ్యేలా చేశారు. ఈ సందర్భంగా కేసులో విశేష సేవలు అందించిన డీఎస్పీ జి. రవి కుమార్, ఇన్స్పెక్టర్ సి. వెంకటేష్, ఎస్ఐ కె. ధర్మారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు జె. రమణరాజు, బి. గిరీష్ బాబు, కానిస్టేబుళ్లు కె. ఓంకార్, ఎన్. వెంకటమునిలకు జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారికి ఈ తీర్పు గట్టి హెచ్చరిక అని పేర్కొన్నారు. బాలలపై జరిగే ఘోర నేరాల్లో నిందితులకు త్వరితగతిన కఠిన శిక్ష పడేలా చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం తిరుపతి జిల్లా పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు.

# తుపాకీ కంటే కలం గొప్పది...

- గన్ కంటే పుస్తకమే సమాజాన్ని మారుస్తుంది - హోంమంత్రి వంగలపూడి అనిత
- ”తెలుగు భాష, మహిళా గౌరవ పరిరక్షణ ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి బాధ్యత”
- ”మహిళలకు మాత్రమే కాదు... • అబ్బాయిలకు కూడా విలువలు, గౌరవం నేర్పించే సమయం వచ్చింది”
- ”‘అమ్మ’ అనే ఒక్క పదంలోనే తెలుగు మమకారం, సంస్కృతి, ఆత్మీయత అంతా నిక్షిప్తమై ఉంది” --

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భంగా నిర్వహించిన 3వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు--2026లో ఆంధ్రప్రదేశ్ గృహ వ్యవహారాలు, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు భాష, సాహిత్యం, మహిళా సాధికారత, పుస్తక పఠనం, సామాజిక విలువలు, మహిళల గౌరవ పరిరక్షణ వంటి అంశాలపై మంత్రి మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ, ‘దివిసీమ గాంధీ’గా పేరుపొందిన మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాష, తెలుగు సంస్కృతి, సామాజిక సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. 1975లో హైదరాబాద్‌లో జరిగిన తొలి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో కీలక పాత్ర పోషించి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలుగు భాషకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో ఆయన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మండలి కుటుంబం తెలుగు భాషా పరిరక్షణను వారసత్వంగా కొనసాగిస్తోందని పేర్కొంటూ మండలి బుద్ధప్రసాద్‌ని అభినందించారు. 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో డిప్యూటీ స్పీకర్‌గా ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని ఎన్నటికీ మరిచిపోలేనని, “ఆయన నాకు గురువులాంటి వారు... శిరసు వంచి నమస్కరిస్తున్నాను” అని మంత్రి అన్నారు. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన యద్దనపూడి సులోచనారాణి పేరును సభా




ప్రాంగణానికి పెట్టడం ఆమె సాహిత్య సేవలకు దక్కిన గొప్ప గౌరవమని మంత్రి పేర్కొన్నారు. అలాగే రంగనాయకమ్మ, ఓల్గా (పి. లలితకుమారి), వాసిరెడ్డి సీతాదేవి, డి. కామేశ్వరి వంటి ప్రముఖ రచయిత్రుల సేవలను కొనియాడారు. అదే సమయంలో మహిళా సాధికారత, ప్రజాజీవితం, సామాజిక చైతన్యానికి విశేష సేవలందించిన నన్నపనేని రాజకుమారి గారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, “నాకు మాత్రమే కాదు... రాష్ట్ర మహిళలందరికీ ఆమె స్ఫూర్తిదాయక నాయకురాలు” అని పేర్కొన్నారు. జస్టిస్ జ్యోతిర్మయి గారు సమాజం పట్ల అంకితభావం కలిగిన వ్యక్తి అని పేర్కొన్న మంత్రి, ఈ కార్యక్రమంలో తనతో పాటు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. “తెలుగు తనం అనేది కేవలం భాష కాదు... అది మన సంస్కృతి, మన ఆత్మ” అని మంత్రి అన్నారు. పిల్లలు ఇతర భాషల్లో మాట్లాడినా, ప్రేమలోనైనా, బాధలోనైనా, ఆప్యాయతలోనైనా వారి నోట మొదట వచ్చే పదం “అమ్మ” అని పేర్కొన్నారు. “‘అమ్మ’ అనే ఒక్క పదంలోనే తెలుగు మాధుర్యం, మమకారం, అనుబంధం, ఆత్మీయత నిక్షిప్తమై ఉన్నాయి” అని తెలిపారు. తెలుగు భాషలో యాసలు మారినా మనసులు ఒక్కటేనని పేర్కొంటూ, శ్రీకాకుళం, కృష్ణా, రాయలసీమ, నెల్లూరు ప్రాంతాల యాసలు వేరైనా భాష గొప్పతనం మారదని అన్నారు. “ప్రాంతాలు వేరైనా... పలుకు వేరైనా... మనల్ని ఏకం చేసేది తెలుగు భాష, తెలుగు మమకారమే” అని పేర్కొన్నారు. హోంమంత్రిగా తన భద్రత కోసం తుపాకులు ఉన్నప్పటికీ, సమాజాన్ని మార్చే అసలైన శక్తి కలానిదేనని మంత్రి స్పష్టం చేశారు. “కత్తి కన్నా కలం గొప్పది... గన్ కన్నా పుస్తకం గొప్పది. తుపాకి భయాన్ని సృష్టిస్తుంది... పుస్తకం వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది” అని అన్నారు. చిన్నతనంలో తన తండ్రి పుస్తకాలు చదివే అలవాటు పెంచారని, అదే తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిందని గుర్తు చేసుకున్నారు. యువత పుస్తక పఠనాన్ని జీవనశైలిగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, సోషల్ మీడియాలో పెరుగుతున్న అసభ్యకర వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, మహిళలకు మాత్రమే కాదు... అబ్బాయిలకు కూడా మహిళలను గౌరవించడం, సంస్కారవంతంగా ప్రవర్తించడం, బాధ్యతతో వ్యవహరించడం నేర్పించే ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. “నేడు సోషల్ మీడియాలో తల్లి ఎదుట కూడా మాట్లాడలేని భాషను, భార్యతో కూడా ఉపయోగించలేని భాషను, సోదరి లేదా కుమార్తె ఎదుట పలకలేని పదాలను కొందరు ఉపయోగిస్తున్నారు. అలాంటి వికృత సంస్కృతికి సమాజంలో స్థానం ఉండకూడదు” అని అన్నారు. మహిళలను కించపరిచే వారిపై ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. అదే సమయంలో పుస్తక పఠనం, విలువలతో కూడిన విద్య సమాజాన్ని మరింత బాధ్యతాయుతంగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. “నేడు మహిళలు అంతరిక్షంలోకి వెళ్తున్నారు... ప్రపంచ స్థాయి విజయాలు సాధిస్తున్నారు. కానీ వారికి దక్కాల్సిన గౌరవం మాత్రం ఇంకా పూర్తిస్థాయిలో లభించడం లేదు. ఆ పరిస్థితి మారాలి. మహిళలను గౌరవించే సమాజమే నిజమైన నాగరిక సమాజం” అని మంత్రి అన్నారు. మహిళా రిజర్వేషన్ అమలుపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేసిన మంత్రి, మహిళల రాజకీయ సాధికారతకు తమ కూటమి ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. తెలుగు భాషను కాపాడేది కేవలం ప్రభుత్వాలు మాత్రమే కాదని... ప్రతి కుటుంబం, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి రచయిత, ప్రతి విద్యార్థి అని పేర్కొన్నారు. “తెలుగు భాష, సాహిత్య సంపదను భావితరాలకు అందించడం మనందరి కర్తవ్యం” అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, రచయిత్రులు, ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైకోలను పెంచేది జగన్.. సమాజాన్ని రక్షించేది కూటమి ప్రభుత్వం

### లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ లాంటి ఉగ్రవాద సంస్థల కంటే గొడ్డలి పార్టీ ఏమాత్రం తీసిపోదు

### ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి: దేశ సార్వభౌమాధికారానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఉగ్రవాదులుగా మారిన వ్యక్తులకు ‘గొడ్డలి పార్టీ’ బహిరంగంగా మద్దతు తెలపడం అత్యంత విచారకరం, దుర్మార్గమని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్న శక్తులను నిస్సిగ్గుగా వెనకేసుకొస్తున్న జగన్ మోహన్ రెడ్డి వైఖరిని చూస్తుంటే ఒక పక్కన ఆగ్రహంతో పాటు తీవ్ర ఆవేదన కలుగుతోందని పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశం లాంటి గొప్ప ప్రజాస్వామ్య దేశంలో ఉంటూ, “నాకు దేశభక్తి లేదు, దేశం అంటే గౌరవం లేదు” అని బహిరంగంగా ప్రకటిస్తున్న వారిని వైస్సార్సీపీ చేరదీస్తోందని మండిపడ్డారు. మన దేశం పైన దాడి చేసిన ఉగ్రవాదుల పైన సానుభూతి వ్యక్తపరుస్తూ మాట్లాడేటటువంటి వ్యక్తులకు జగన్ మోహన్ రెడ్డి అన్ని రకాలుగా తమ అండదండలను అందిస్తున్నారని ఆరోపించారు. “బచ్చలకోర జోసెఫ్ అలియాస్ ‘ప్రశ్న రావణ్’ అనే వ్యక్తి మాటలు, అతని ప్రవర్తనను గత కొద్ది రోజులుగా దేశంలోని కొన్ని కోట్ల మంది ప్రజలు చూశారు. హిందూ మతం పైన, హిందూ దేవుళ్ళ పైన అతను చేసిన అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు కోట్ల మంది హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయి. అంతటితో ఆగకుండా దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగిస్తూ, ప్రభుత్వ వ్యతిరేక యుద్ధానికి కుట్ర పన్నిన ఈ ‘ప్రశ్న రావణ్’ లాంటి దేశద్రోహికి జగన్ మోహన్ రెడ్డి మద్దతు ఇవ్వడం ఏ రకమైన రాజకీయం? అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం పట్ల, దేశం పట్ల గౌరవం ఉన్న ఏ పౌరుడైనా ఇటువంటి దేశద్రోహ శక్తులకు మద్దతు ఇస్తారా అని నిలదీశారు. ఇవాళ కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఈ ఉన్మాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో దేశంలో మరెవ్వరూ కూడా ఈ విధంగా తయారవ్వకుండా, ఇతనిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇవాళ కేవలం హిందూ మతాన్ని అనుసరించే వారే కాకుండా, క్రిస్టియన్లు, ముస్లిం సోదర సోదరీమణులతో పాటు అన్ని మతాల వారు ఇతని మాటల వల్ల తీవ్రంగా బాధపడుతున్నారని, సమాజ శాంతిని కాపాడటం కోసం ఇలాంటి విద్రోహ శక్తులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.

‘గొడ్డలి పార్టీ’కి లష్కరే తోయిబాకు తేడా లేదు

ఉగ్రవాది కసబ్‌ను సమర్థించే, దేశంపై యుద్ధం ప్రకటించిన దేశద్రోహి ‘ప్రశ్న రావణ్’కు గొడ్డలి పార్టీ బహిరంగంగా మద్దతు ఇవ్వడంపై పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ దేశంలో ఒక రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైస్సార్సీపీకి అసలు ఉందా అని నిలదీశారు. పాకిస్తాన్‌లో లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ లాంటి ఉగ్రవాద సంస్థలు క్యాంపులు పెట్టి ఉగ్రవాదులను ఎలాగైతే తయారు చేస్తాయో, ఇవాళ వైస్సార్సీపీ కూడా అదే చేస్తోంది. లష్కరే తోయిబాకు, ఈ గొడ్డలి పార్టీకి ఏమాత్రం తేడా లేదు. లష్కరే తోయిబా ఉగ్రవాద ముఠా నాయకుడికి, గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జమోరే జగన్ రెడ్డికి అస్సలు వ్యత్యాసం లేదు. సజ్జల భార్గవ రెడ్డి లాంటి వ్యక్తులను ఇంచార్జీలుగా పెట్టి, ఉగ్రవాద క్యాంపుల తరహాలో శిక్షణ ఇస్తూ, ఆర్థిక సహాయం అందిస్తూ ‘ప్రశ్న రావణ్’ లాంటి మానసిక ఉగ్రవాదులను, సైకోలను సమాజంపైకి ఉసిగొల్పుతున్నారు. ఈ సమాజంలో రావణ్ లాంటి దేశద్రోహులను గెలిపించాలంటూ అంబటి రాంబాబు, కొడాలి నాని, పేర్నినాని లాంటి వాళ్ళ ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారు. రాంబాబు.. నువ్వు తాడేపల్లి ప్యాలెస్‌లో ఏమన్నా గంజాయి తాగి వచ్చి మాట్లాడుతున్నావా? కొద్దిగా అయినా



మానవత్వం, స్పృహ ఉన్నవాడెవడైనా దేశద్రోహిని గెలిపించాలని అంటాడా? అని ప్రశ్నించారు. విజయవాడ ఎయిర్పోర్ట్‌లో ‘ప్రశ్న రావణ్’ టీమ్‌కు చెందిన గగన అనే మహిళ జగన్ మోహన్ రెడ్డిని కలిసినప్పుడు, తాము పూర్తి లీగల్ సపోర్ట్ ఇస్తామని జగన్ అభయహస్తం ఇచ్చారని వైస్సార్సీపీ నాయకులే స్వయంగా ఒప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఆదేశాలతో పొన్నవోలు సుధాకర్ రెడ్డి కోర్టుకు వెళ్లి, ఆ దేశద్రోహి తరపున ఏదో స్వాతంత్ర సమరయోధుడికి వాదించినట్లు బిల్డప్ ఇస్తూ మీడియా ముందుకు రావడం సిగ్గుచేటన్నారు. దేశద్రోహులను, ఉగ్రవాద సానుభూతిపరులను వెనకేసుకొస్తున్న ఇటువంటి పార్టీకి ఈ దేశంలో, రాష్ట్రంలో మనుగడ సాగించే అర్హత లేదని, ప్రజలంతా కులమతాలకు అతీతంగా వీరికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పట్టాభిరామ్ హెచ్చరించారు.

**నోటితో ‘హే రామ్’ అంటూనే.. హిందూ దేవుళ్ళను దూషించే వాళ్లకు గొడ్డలి పార్టీ అండ**

నాకు దేశభక్తి లేదు, హిందూ మతం అన్నా, హిందూ దేవుళ్ళన్నా లెక్క లేదు, నా ఇష్టానుసారం నోరు పారేసుకుంటా అని బహిరంగంగా తిరిగే ‘ప్రశ్న రావణ్’ లాంటి దుర్మార్గుడికి గొడ్డలి పార్టీ నేతలు ఎగరేసుకుంటూ మద్దతు ఇవ్వడంపై పట్టాభిరామ్ తీవ్రంగా మండిపడ్డారు. ఒక పక్క నోటితో ‘హే రామ్’ అంటూనే.. మరోపక్క అదే రాముడిని, కృష్ణుడిని, సరస్వతి దేవిని అత్యంత అసభ్యకరంగా దూషించిన వ్యక్తిని వెనకేసుకురావడంపై జగన్ మోహన్ రెడ్డిని నిలదీశారు. తప్పుడు కేసులు పెట్టారంటూ బుద్ధి ఉన్నవాడెవడైనా ఇలాంటి దేశద్రోహులను సమర్థిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల మంది మనోభావాలను గాయపరిచి, కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటుంటే వైస్సార్సీపీ నేతలు అడ్డుపడటం సిగ్గుచేటని అన్నారు. “జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా ట్రైనింగ్ క్యాంపులు పెట్టి మరీ ఇటువంటి మానసిక ఉగ్రవాదులను, సైకోలను తయారు చేసి సమాజంపైకి ఉసిగొల్పుతున్నారు. వైస్సార్సీపీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అదొక ఉగ్రవాద సంస్థ అని ప్రజలకు పూర్తిగా అర్థమైపోయిందని దుయ్యబట్టారు. ఇలాంటి సైకోలపై కఠినంగా వ్యవహరించకపోతే సమాజానికి ఎంత ప్రమాదమో చెప్పడానికి నిన్న తెలంగాణలో జరిగిన ఘోర ఘటనే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఒక బాలికపై అఘయిత్యానికి పాల్పడి వ్యక్తిపై ఫోక్సో కేసు పెడితే బెయిల్‌పై బయటకు వచ్చిన ఆ సైకో.. ఆరుగురిని కిరాతకంగా నరికి చంపిన విషయాన్ని గుర్తుచేశారు. అందుకే రాష్ట్రంలో ఇటువంటి సామాజిక ఉగ్రవాదుల ఆట కట్టించడానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిన్ననే కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పెట్టి మరీ వీరి సంగతి తేలుస్తామని స్పష్టం చేశారు. అన్ని కులాలను, మతాలను గౌరవిస్తూ, ప్రజల మనోభావాలకు సమ ప్రాధాన్యతనిచ్చే ఏకైక కూటమి ఎన్డీయే కూటమి అని స్పష్టం చేశారు. నా మిత్రులు ఎంతో మంది క్రైస్తవులు ఉన్నారు, వారంతా కూడా ఈ ‘ప్రశ్న రావణ్’ మాటలను తప్పుబడుతూ కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నారు. మా ఇంట్లో వంట మనిషి క్రిస్టియన్, ఆమె ఇంట్లోనే జీసస్‌ను ప్రార్థిస్తుంది, దానికి మేమెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నన్ను చిన్నప్పటి నుంచి పెంచిన వ్యక్తి క్రిస్టియన్, ఆయన ప్రతి ఏటా గుణదల మేరీమాత ఉత్సవాలకు వస్తే మా ఇంట్లోనే ఉంటారని చెప్పారు.

# కోర్లగుంట, పోస్టల్ కాలనీ లో ఎస్ ఐ ఆర్ పై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జాయింట్ కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి,లితిరుపతి, ఎస్ ఐ ఆర్ ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆదేశించారు..ఎస్ ఐ ఆర్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం తిరుపతి పట్టణంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విధానం ను జాయింట్ కలెక్టరేట్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తిరుపతి పట్టణం పోస్టల్ కాలనీ, కోర్లగుంట పరిధిలోని పోలింగ్ స్టేషన్ ల వారీగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి బి ఎల్ ఓ లకు, సూపర్వైజర్ లకు దిశా నిర్దేశం చేశారు. ఏ ఎస్ డి లిస్ట్ తయారీ, ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ తహసిల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ చోరీకి దొంగల కొత్త ఎత్తుగడ

### -ప్రజలకు చంద్రగిరి పోలీసుల హెచ్చరిక

### -సిఐ సురేష్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి. మీ మొబైల్ ఫోన్ కొట్టేయడంలో దొంగలు కొత్త ఎత్తుగడలకు పాల్పడుతున్నట్లు సిఐ సురేష్ కుమార్ హెచ్చరించారు. పోలీసు నిఘా వర్గాల సమాచారం మేరకు.. తిరుపతి పరిసరాల్లో దొంగల ముఠా తిరుగుతున్నారు. మీకు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంపై వెళుతూ అదుపుతప్పినట్లు కనిపిస్తే ముందు సదరు వ్యక్తి ఎవరో తెలుసుకోవాలి. అయ్యో పాపం పడిపోతాడనుకుని పరుగున వెళ్ళి నిలబెట్టేందుకు ప్రయత్నిస్తే మీ జేబులోని మొబైల్ కొట్టేసి పారిపోతారు. ఒక్కొక్కసారి ఒకడు పడిపోతున్నట్లు నటిస్తే మరొకడు సాయం చేయడానికి వచ్చినట్లు నటించి మీ మొబైల్ ఫోన్ లాక్కుని పారిపోతారు. ఈ సమయంలో మీ మొబైల్ జాగ్రత్తగా దాచుకోవడం మంచిదని తెలియజేస్తున్నాము. ఎవరైనా ఇటువంటి మోసానికి గురైతే ముందుగా నిందితుడి ద్విచక్రవాహనం నెంబర్ గుర్తుంచుకుని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తుల కదలికలు వున్నట్లయితే గమనించి వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరుతున్నాము.

# గుత్తి వారి పల్లి లో( ఎస్ ఐ ఆర్) ఓట్ల జాబితాలో పాల్గొన్న, వైయస్ఆర్సీపీ అగ్ర నేతలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంటలో మండలం గుత్తి వారి పల్లి లో ఘనంగా ఎస్ఐఆర్ కార్యక్రమం లో.పాల్గొన్న వైయస్సార్సీపీ కీలక నేతలు! గుత్తి వారి పల్లి లో పార్టీ శ్రేణులతో మమేకమైన జిల్లా అధ్యక్షుడు భూమాన కరుణాకర్ రెడ్డి, ఎంపీ మద్దెల గురుమూర్తి ,పాల్గొన్నారు! పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలి అని అన్నారు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, పార్టీనిముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు! గుత్తి వారి పల్లిలో వైయస్సార్ సీపీ ‘ఎస్ఐఆర్’ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, గ్రామస్తులు! నేతల రాకతో ,వైఎస్ఆర్సిపి , పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా దిశానిర్దేశం! చేశారు. ఈ కార్యక్రమంలో, వైయస్ఆర్సీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి,ఎమ్మెల్సీ,సిపాయి సుబ్రమణ్యం, ఎంపీ గురుమూర్తి, సిద్ధగుంట సుధాకర్ రెడ్డి, , మాజీ సింగల్ విండో చైర్మన్ గణేష్ రెడ్డి, ఎంపీటీసీ ఉమా, మాజీ సర్పంచ్,మంజుల,వై, ఎస్ ,ఆర్ ,సి ,పి , కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది,బి ఎల్ ఓ లు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విహారయాత్రలో విషాదం.....

### -వియత్నాం బోటు ప్రమాదంలో పురం వాసి మృతి

### -మొబైల్ కంపెనీ విహారయాత్రకు వెళ్లి మృత్యువాత

### -భార్య, ఇద్దరు చిన్నారులను విడిచి అనంతలోకాలకు..

### కుటుంబంలో తీవ్ర విషాదం



ప్రజాభూమి, హిందూపురం టౌన్ విహారయాత్రకు వెళ్లిన యువ వ్యాపారి ఊహించని రీతిలో ప్రాణాలు కోల్పోవడంతో హిందూపురం పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వియత్నాం దేశంలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం హలాంగ్ బేలో శనివారం జరిగిన బోటు ప్రమాదంలో హిందూపురం పట్టణానికి చెందిన మొబైల్




ఫోన్ డిస్ట్రిబ్యూటర్ రవితేజ మృతి చెందినట్లు సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. పట్టణంలో సెల్‌ఫోన్ వ్యాపారం నిర్వహిస్తున్న రవితేజ ప్రముఖ మొబైల్ కంపెనీ ఉత్పత్తుల విక్రయాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డిస్ట్రిబ్యూటర్లలో ఒకరిగా నిలిచారు. ఈ నేపథ్యంలో కంపెనీ ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమంలో భాగంగా పలువురు డిస్ట్రిబ్యూటర్లను విహారయాత్ర కోసం వియత్నాంకు పంపినట్లు తెలిసింది. ఈ పర్యటనలో భాగంగా శనివారం హలాంగ్ బేలో పర్యాటక బోటులో ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి భారీ ఈదురుగాలులు, ఉద్ధృతమైన అలలు బోటును తాకడంతో బోల్తాపడినట్లు సమాచారం. బోటులో మొత్తం 48 మంది ప్రయాణిస్తున్నారని, ప్రమాదంలో పలువురు భారతీయులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం వెలువడింది. మృతుల్లో హిందూపురానికి చెందిన రవితేజ ఉన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవితేజకు భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కుటుంబానికి అండగా నిలిచిన యువకుడు విదేశీ పర్యటనలోనే మృత్యువాత పడడంతో వారి ఇంట విషాదం నెలకొంది. రవితేజ మృతి వార్త తెలియగానే బంధువులు, స్నేహితులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. భార్య, తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న దృశ్యాలు ప్రతి ఒక్కరిని కలచివేశాయి. రవితేజ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## యాత్రికుల కోసం మంచినీటి వసతిని ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులు..!

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్:

తిరుపతి రూరల్ మండలం, కూపుచంద్రపేట, రాయల్ చెరువు రోడ్డులో ఉన్న దారుల్ ఉలూమ్ ఉస్మానియా ట్రస్ట్ మదర్సా కు చెందిన ప్రిన్సిపాల్ హాఫీస్ మొహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో త్రాగునీటి వసతి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ చంద్రాపురం మండలం డిప్యూటీ తహసిల్దార్ అన్వర్ భాష, నజీర్ ఖాన్ సంయుక్తంగా మాట్లాడుతూ.. తిరుమలకు కాలినడకన వస్తున్నటువంటి యాత్రికులు, మదర్సాలోకి వచ్చి తాగడా నికి మంచి నీరు కావాలని అడిగేవారు. దీంతో కూపుచంద్రపేటకు చెందిన ముస్లిం సోదరులు, యాత్రికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మదర్సా ప్రిన్సిపాల్ తో మాట్లాడి త్రాగు నీటి వసతిని ఏర్పాటు చేశారు. తమిళనాడు రాష్ట్రం నుండి ప్రతిరోజు యాత్రికులు కాలినడకన వస్తారు.

## శనివారం రద్దీ నేపథ్యంలో రేణిగుంట బస్ స్టాండ్‌లో పోలీసుల అవగాహన కార్యక్రమం



### ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు ట్రాఫిక్ భద్రతపై కీలక సూచనలు
### యూనిఫాం, చెల్లుబాటు అయ్యే వాహన పత్రాలు తప్పనిసరి
### ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసుల సూచన

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల అమలు, ప్రజా భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను పోలీసులు నిర్వహిస్తున్నారు. ప్రజల్లో ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రద్దీని దృష్టిలో ఉంచుకుని రేణిగుంట బస్ స్టాండ్‌లో ఆటో డ్రైవర్లు, ప్రయాణికులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో అధిక రద్దీ కారణంగా అప్రమత్తంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ప్రజా భద్రతకు సహకరించాలని పోలీసులు సూచించారు.ఆటో డ్రైవర్లు విధి నిర్వహణ సమయంలో తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్‌తో పాటు అన్ని తప్పనిసరి వాహన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూ రంగా ఉండాలని హెచ్చరించారు.ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, ఆటోల్లో నిర్ణీత సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించకుండా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆటో డ్రైవర్లకు సూచించారు. ప్రయాణికులు కూడా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తిరుపతి జిల్లా పోలీసులు పునరుద్ఘాటించారు.

## నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా త్వరితగతిన కేసులు పరిష్కారం.. పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి..!
### 554 కేసులు పరిష్కారం ద్వారా 19,22,211 రూపాయలు..

ప్రజాభూమి ప్రతినిధి, పాకాల :

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల జూనియర్ సివిల్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ను పాకాల మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్,పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమక్షంలో శనివారం నిర్వహించారు.నేషనల్ లోక్ అదాలత్ లో కక్షిదారులు రాజీ మార్గం ద్వారా త్వరితగతిన కేసులు పరిష్కరించు కోవచ్చని అన్నారు. ఇందులో భాగంగా 13 సివిల్ కేసుల ద్వారా 13,89,095 రూపాయలు,48 క్రిమినల్ కేసుల ద్వారా 4,50,666 రూపాయలు,493 పెట్టి కేసులు కేసులు ద్వారా 82,450 రూపాయలు వచ్చిందని,మొత్తం 554 కేసులు పరిష్కారం ద్వారా రూ.19,22,211 వచ్చిందని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పూర్ణిమ దేవి తెలిపారు.ప్రత్యేకించి క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు,ప్రీలిటిగేషన్ కేసులు,ప్రాపర్టీ టాక్స్,బిల్డింగ్ ప్లాన్స్,కుటుంబ తగాదాలు,పది లీటర్ల లోపు నాటుసారా కేసులు తదితర కేసులను ఇరుపక్షాల రాజీపూర్వక అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గురుస్వామి నాయుడు,చిన్న రెడ్డప్ప నాయుడు,గౌరీ శంకర్ రాజు,ఎస్.ఎన్.ఎం సలీం,చంద్రమోహన్,సుబ్రహ్మణ్యం రెడ్డి,సాయి తేజ ముని,ప్రవీణ్ ప్రకాష్,మధుసూదన్ రెడ్డి,ప్రేమ్ సాగర్,సునీల్,సాయి,కోర్టు సిబ్బంది మధు,మీన,పాకాల సీఐ టి.చిన్న గోవిందు,కల్లూరు పోలీస్ అధికారులు,ఎక్సైజ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత



పెడన ప్రజాభూమి ప్రతినిధి

వైద్య ఖర్చులతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు గోపి నాగబాబు పేర్కొన్నారు. గూడూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ (CMRF) చెక్కులను పంపిణీ చేశారు.పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ సిఫారసుతో మంజూరైన ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గూడూరు, పటాన్‌పేటకు చెందిన మహమ్మద్ సులేమాన్ బేగ్ ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయించుకోగా, ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 1,38,158 చెక్కును గోపి నాగబాబు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా గోపి నాగబాబు మాట్లాడుతూ, కంటినిండా కన్నీరు, గుండెనిండా నిరాశతో ఉన్న పేద కుటుంబాల జీవితాల్లో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ సిఫారసుతో అందిన ఈ సాయం కొత్త వెలుగులు నింపిందని అన్నారు.పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో:కొలపల్లి రజిని (బీజేపీ మండల అధ్యక్షుడు)ఎన్.ఏ. బేగ్ (రాష్ట్ర కార్యదర్శి)తోట వేణు (మండల పార్టీ కార్యదర్శి)కాట్రేడ్డి నాగ మురళి (పార్టీ నాయకుడు)గొరిపర్తి చంద్రశేఖర్ (పార్టీ నాయకుడు)సుంకర శ్రీను (పార్టీ నాయకుడు) తదితరులు ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స విజయవంతం
## మంత్రి కందుల దుర్గేష్ హర్షం

### ఆయన త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ముంబయి లో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి కావడం పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వైద్యులు కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని తెలిపినట్లు మంత్రి దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అచంచలమైన నిబద్ధత, పట్టుదల గల ప్రజా నాయకుడని, నిరం తరం ప్రజల శ్రేయస్సు, ప్రజా సమస్యల పరిష్కా రమే పరమావధిగా శ్రమిస్తున్నారన్నారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన త్వరితగతిన పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని, మళ్లీ యథావిధిగా ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయన పరిపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.సమస్య ఏదైనా, ప్రజల్లో ఉంటూ వారి కన్నీళ్లు తుడవాలనే తపన ఉన్న జనసేనాని పవన్ కళ్యాణ్ కు కోట్లాది మంది ప్రజల ఆశీస్సులు, అభిమానుల ప్రార్థనల బలం అండగా ఉన్నాయని, ఆయన తన శారీరక ఇబ్బందులను



సైతం లెక్కచేయకుండా నిరంతరం ప్రజల కోసమే తపించే నిఖార్సైన ప్రజా నాయకుడని కొనియాడారు. రాష్ట్ర ప్రగతి ప్రయాణంలో డిప్యూ టీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన త్వరలోనే పూర్తి శక్తి సామర్థ్యాలతో,రెట్టింపు ఉత్సాహంతో విధుల్లోకి చేరుకుంటారని ఆశిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు.ఆయన అనారోగ్యంతో ఉన్నా ప్రజా సమస్యలపై ఆలోచన నిరంతరం సాగుతూ నే ఉంటుందని, ప్రజాసేవలో అలసట ఎరుగని ఆయన పోరాట పటిమ, దృఢ సంకల్పం మనందరికీ ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

## వైజేఆర్ డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రత్యేక కథనం

### మచిలీపట్నం విద్యా రంగంలో నవశకం.. ఐటీ హబ్‌గా, సాంకేతిక పరిశోధనల పురిటిగడ్డగా మారుతున్న వైజేఆర్ డీఎంఎస్ కళాశాల



**ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి సారథ్యం – మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు వీరమాచినేని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విప్లవాత్మక మార్పులు.. ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్న కౌన్సిలింగ్ ప్రక్రియకు కళాశాల సర్వసిద్ధం**

మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా విద్యా నైపుణ్య హబ్‌గా మచిలీపట్నాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రముఖ రాజకీయ, పారిశ్రామికవేత్త, విద్యాదాత, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి (సత్యనారాయణ చౌదరి) సారథ్యంలో YJRDMS (యలమంచిలి జనార్ధన రావు దైతా మధుసూదన శాస్త్రి) కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (గతంలో SVH కాలేజ్) సరికొత్త అంతర్జాతీయ ప్రమాణాలతో రూపాంతరం చెందింది. కళాశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు కిరణ్ వీరమాచినేని (కిరణ్ కుమార్) ఈ సందర్భంగా మాట్లాడుతూ, యాజమాన్య మార్పు కేవలం పేరుకే పరిమితం కాలేదని, ఇక్కడి విద్యా విధానం, మౌలిక వసతులు, క్రమశిక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు విస్తృత రవాణా, 100% పక్కా ప్లేస్‌మెంట్స్, కార్పొరేట్ స్థాయి ల్యాబ్స్ మరియు అత్యున్నత అర్హతలు గల ఫ్యాకల్టీ నియామకం వంటి వాగ్దానాలను వంద శాతం చిత్తశుద్ధితో అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

**1. సరికొత్త కోర్సులు** – అత్యాధునిక కరికులమ్‌ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ప్రభావంతో సాఫ్ట్‌వేర్ పరిశ్రమల్లో మారుతున్న అవసరాలకు అనుగుణంగా జేఎన్‌టియూ కాకినాడ (JNTUK) పరిధిలో అప్‌డేటెడ్ కరికులమ్‌తో కోర్సులను అందిస్తు న్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (CSE) విభాగం హెడ్ ప్రొఫెసర్ ఎన్. సుష్మ పర్యవేక్షణలో, CSE, CSE (Artificial Intelligence & Data Science - AI & DS), CSE (Artificial Intelligence & Machine Learning - AI & ML), M.Tech CSE (AI & ML) కోర్సెస్ తో అత్యాధునిక విద్య అందుబాటులో ఉందికళాశాలలో ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం ప్రోగ్రామింగ్, క్లౌడ్, డేటా సైన్స్, AI మరియు వెబ్ డెవలప్‌మెంట్ క్లబ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

**2. కోర్ బ్రాంచ్‌లకు (ECE, Civil, EEE, Mech) పూర్వ వైభవం ECE విభాగం** :స్మార్ట్ ఫోన్ నుంచి స్మార్ట్ సిటీ వరకు, 5G నుంచి ఉపగ్రహ సంపర్కం వరకు, రోబోటిక్స్ నుంచి కృత్రిమమేధ (AI) వరకు అవగాహన కల్పిస్తూ, కళాశాల లోని 4-సంవత్సరాల B.Tech- ECE ప్రోగ్రామ్ యువతకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, టెలికాం, ఎంబెడెడ్, వీఎల్ఎస్ఐ, ఏఐ ( AI), IoT, క్వాంటం కంప్యూటింగ్ రంగాల్లో సూపర్ కెరీర్ అవకాశాలను కలిపిస్తుంది.విద్యాబోధనలో 30 సంవత్సరాల అపార అనుభవంతో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ECE విభాగాధిపతి Prof.Dr. బి.నాగ జ్యోతి, కళాశాల ఇస్రో, అటమోస్ఫెరిక్ సైన్స్ ప్రోగ్రాం కు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ గా వ్యవహరించి ఇస్రో వారి అనుసంధానంతో అయిదు జాతీయస్థాయి ప్రాజెక్ట్స్ ను విజయవంతంగా పూర్తి చేసారు.1986-90 బ్యాచ్ ECE పూర్వవిద్యార్థి Dr. సి. హెచ్ . విశ్వనాథం, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, EWLS SBU యూనిట్, హైదరాబాద్ లో ప్రస్తుత జనరల్ మేనేజర్ గా సేవలు అందిస్తూవుండటం గమనార్హం. పూర్తిస్థాయి ప్రయోగ శాలలు :ఎనలాగ్ & డిజిటల్ ల్యాబ్, ఎంబెడెడ్ సిస్టమ్స్ ల్యాబ్, వీఎల్ఎస్ఐ ల్యాబ్, మైక్రోవేవ్ & కమ్యూనికేషన్ ల్యాబ్, IoT & సెన్సార్ ల్యాబ్.తాజా సాఫ్ట్వేర్ & టూల్స్ శిక్షణ: మాట్ల్యాబ్, సిమ్యులింక్, జీఎన్యూ రేడియో, Xilinx ISE, Cadence Virtuoso, Keil, Arduino IDE మచిలీపట్నం పోర్టు వేగంగా అభివృద్ధి చెందుతుండటం, అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపు అందుకోవడంతో సివిల్, ఈఈఈ, మెకానికల్ ఇంజనీర్లకు భారీగా డిమాండ్ పెరిగింది. రాబోయే రోజుల్లో ఆర్ అండ్ బి (R&B), ఆర్‌డబ్ల్యూఎ స్ (RWS), ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (AEE) ఉద్యోగాల రిక్రూట్మెంట్‌ను అందుకోవడానికి ఈ కోర్సులు స్వర్ణావకాశంగా మారాయి.

**సివిల్ ఇంజనీరింగ్ విభాగం:** ఫ్లూయిడ్ మెకానిక్స్, స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, కాంక్రీట్ ల్యాబ్‌లను అత్యాధునిక హంగులతో నవీకరించారు. మార్కెట్లో వేలాది రూపాయల విలువైన ఆటోక్యాడ్ (AutoCAD) సాఫ్ట్‌వేర్ శిక్షణను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నారు.

**ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ (EEE) విభాగం :** పవర్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ మెషిన్స్ ల్యాబ్‌లతో పాటు సీమెన్స్ (Siemens), రాక్‌వెల్ ఆటోమేషన్, పీఎల్సీ & స్కాడా (PLC & SCADA) ల్యాబ్‌లలో ఇండస్ట్రీ గ్లోబల్ సర్టిఫికేట్లు పొందేలా శిక్షణ ఇస్తున్నారు.

**మెకానికల్ ఇంజనీరింగ్ :**చిన్న వైద్య పరికరాల నుండి పెద్ద అంతరిక్ష నౌకల వరకు విభిన్న యంత్రాల రూపకల్పనల తో ఈ కోర్సు విద్యార్థులలో అద్భుతమైన విశ్లేషణాత్మక మరియు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తుంది. ఈ డిగ్రీ పూర్తి చేసిన వారికి ఆటోమొబైల్, ఏరోస్పేస్, రోబోటిక్స్, మరియు ఉత్పాదక (manufacturing) రంగాలలో డిజైన్ ఇంజనీర్, ప్రొడక్షన్ మేనేజర్ వంటి అనేక రకాల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

**3. సాంకేతిక విద్యాభివృద్ధిలో మరో ముందడుగు – పాలిటెక్నిక్ ప్రారంభం** 2025-26 విద్యా సంవత్సరం నుండి కళాశాలలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు (సివిల్, ఎలక్ట్రికల్, ఈసీఈ, కంప్యూ టర్, మెకానికల్) ప్రారంభమయ్యాయి. ఇన్-చార్జ్ డా. టి. నాంచారయ్య నేతృత్వంలో మొదటి ఏడాది లోనే విద్యార్థులు భారీగా ప్రవేశాలు పొందారు. స్కూల్ విద్య నుండి డిప్లొమా విద్యలోకి సులభంగా మారేందుకు ఇక్కడ ప్రత్యేకంగా 'బ్రిడ్జ్ కోర్సులు' నిర్వహిస్తున్నారు. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష రాసే గ్రామీణ విద్యార్థుల కోసం యాజమాన్యం స్వయంగా 280 మందికి ఉచిత కోచింగ్ క్యాంప్ నిర్వహించడం విశేషం.

**4. విజ్ఞాన సర్వస్వం – 22,150 చదరపు అడుగుల సువిశాల గ్రంథాలయం** విద్యార్థుల మేధోవికాసానికి, పరిశోధనలకు కేంద్ర బిందువుగా 22,150 చదరపు అడుగుల సువిశాలమైన రెండస్తుల భవనంలో సెంట్రల్ లైబ్రరీ కొలువై ఉంది. సుదీర్ఘ అనుభవం కలిగిన మెహరాజ్ బేగం షేక్ గారి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ లైబ్రరీలో 61,441 పుస్తకాలు (వాల్యూమ్స్), 52 జాతీయ, అంతర్జాతీయ ప్రింట్ జర్నల్స్ ఉన్నాయి.DELNET, NPTEL, NDL వంటి డిజిటల్ వనరులను అనుసంధానించడం ద్వారా ఆన్‌లైన్ విద్యా వేదికలను ఉచితంగా యాక్సెస్ చేయవచ్చు. ఒకేసారి 200 మంది కూర్చొని చదువుకునేలా రీడింగ్ హాల్, రిజర్వేషన్ వర్గాల విద్యార్థుల సంక్షేమం కోసం ఉచిత 'బుక్ బ్యాంక్' సౌకర్యం కలదు.

**5. జేఎన్‌టియూకే (JNTUK) నూతన పరీక్షా విధానం – విద్యా ప్రమాణాలు** ఎగ్జామ్స్ సెల్ ఇంచార్జి, 25 సంవత్సరాల బోధనా అనుభవం కలిగిన ప్రొఫెసర్ Md. నజీబ్ అహ్మద్ అందించిన విశ్లేషణ ప్రకారం ఏకరూపత (Common Syllabus & Single Paper): ఇకపై స్వయంప్రతిపత్తి (Autono mous), అనుబంధ (Affilia ted) కళాశాలల మధ్య వ్యత్యాసాలు లేకుండా జేఎన్‌టియూకే ఒకే పాఠ్యప్రణాళిక, ఒకే ప్రశ్నప త్రాన్ని అమలు చేస్తోంది. ఇది సగటు విద్యార్థికి ఎంతో మేలు చేస్తుంది.నూతన మూల్యాంకనం: రీవాల్యుయేషన్‌లో మొదటి, రెండవ మూల్యాం కనాల సగటు మార్కులనే తుది మార్కులుగా పరిగణిస్తారు.బ్లూమ్స్ టాక్సనామీ (Bloom's Taxonomy): కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. రవి కుమార్ క్రమశిక్షణతో కూడిన పర్యవేక్షణలో విద్యార్థుల మేధో సామర్థ్యాన్ని పెంపొందించడానికి బ్లూమ్స్ టాక్సానమీ ఆధారంగా అసైన్‌మెంట్లు, ఆన్‌లైన్ క్విజ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

**యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ – హైలైట్స్ ఒక చూపులో: రికార్డు స్థాయి ప్లేస్‌మెంట్స్ :** ఇండస్ట్రీ-రెడీ శిక్షణ ద్వారా 2026 బ్యాచ్ విద్యార్థులు అత్యధికంగా 7 LPA (లక్షల వార్షిక ప్యాకేజీ) తో ప్రతిష్టాత్మక బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు సాధించి మచిలీపట్నం చరిత్రలోనే రికార్డు సృష్టించారు. EduSkills, ICT Academy భాగస్వామ్యంతో గూగుల్, మైక్రోసాఫ్ట్, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు.

**బలమైన అలుమ్ని నెట్‌వర్క్ :** ఈ సంస్థలో చదివిన ఎందరో పూర్వ విద్యార్థులు గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి MNCలలోనూ, భారత రక్షణ సంస్థ (DRDO), ఇస్రో (ISRO), రైల్వేస్, ఏపీ ట్రాన్స్‌కో వంటి ప్రభుత్వ రంగాలలో శాస్త్రవేత్తలుగా, క్లాస్-1 గెజిటెడ్ అధికారులుగా స్థిరపడ్డారు. వీరి ద్వారా ప్రస్తుత విద్యార్థులకు 'అలుమ్ని మెంటార్‌షిప్' అందిస్తున్నారు.

**మొదటి ఏడాది నుంచే CRT శిక్షణ :** విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రసిద్ధ 'SEEDS' సంస్థతో ఒప్పందం చేసుకుని, విశ్రాంత IAS అధికారి C.M. Reddy నేతృత్వంలో మొదటి సంవత్సరం నుంచే క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ (CRT) ఇస్తున్నారు. చుట్టుపక్కల గ్రామీణ యువత కోసం 28 రోజుల ఉచిత ప్రొఫెషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కూడా ఇచ్చారు.

**సుజనా ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు :** ఆర్థికంగా వెనుకబడిన అర్హులైన విద్యార్థులకు సుజనా ఫౌండేషన్ ద్వారా ఏడాదికి ₹50,000 చొప్పున స్కాలర్‌షిప్స్ అందజేశారు. సివిల్, మెకానికల్ బ్రాంచ్‌లలో చేరే మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక ఫీజు రాయితీలు ఉన్నాయి.

**విద్యా దిగ్గజాల పర్యవేక్షణ :** NIT వరంగల్, JNTU లలో పనిచేసి రిటైర్ అయిన సీనియర్ ప్రొఫెసర్లను డైరెక్టర్లుగా నియమించారు. VR సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు గారు ప్రతి నెలా కాలేజీని సందర్శిస్తూ ప్రత్యేక గైడెన్స్ ఇస్తున్నారు.

**రవాణా నెట్‌వర్క్ విస్తరణ:** గతంలో కేవలం 3 బస్సులు ఉండగా, కిరణ్ వీరమాచినేని ప్రత్యేక శ్రద్ధతో బస్సుల సంఖ్యను 12 బస్సులకు పెంచారు. కృష్ణా జిల్లాలోని మారుమూల గ్రామాలతో పాటు రేపల్లె వరకు రూట్లను విస్తరించారు. సుదూర ప్రాంతాల విద్యార్థుల కోసం నూతన హాస్టల్ వసతి అందుబాటులోకి వచ్చింది.

**సురక్షితమైన గ్రీన్ క్యాంపస్:** పట్టణ కాలుష్యానికి దూరంగా ఆహ్లాదకరమైన వాతావరణం, 24/7 CCTV నిఘా, కఠినమైన యాంటి-ర్యాగింగ్ నిబంధనలు మరియు ప్రత్యేక 'ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ సెల్' ఏర్పాటు చేశారు. అత్యాధునిక హైజీనిక్ క్యాంటీన్ మరియు ఆర్వో (RO) ప్లాంట్ తాగునీరు అందుబాటులో ఉన్నాయి.

**స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్ :** విద్యార్థుల సరికొత్త ప్రాజెక్ట్ ఐడియాలకు యాజమాన్యం తరపున పేటెంట్స్ సాధించడంలో మరియు ఫండింగ్ లభించ డంలో పూర్తి సహకారం అందించడానికి 'ఇన్నోవేషన్ & ఇంక్యుబేషన్ సెంటర్' ఏర్పాటు చేశారు.

విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్య గమనిక! ఈనెల 15వ తారీకు నుండి ఇంజనీరింగ్ అడ్మిషన్ల కౌన్సిలింగ్, సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. విద్యార్థులు నాణ్యమైన సాంకేతిక విద్య కోసం హైదరాబాద్, విజయవాడ వంటి సుదూ ర నగరాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా, సొంత జిల్లాలోనే అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమా ణా లను, అద్భుతమైన ఉద్యోగ అవకాశాలను అందుకోవడానికి వైజేఆర్ డీఎంఎస్ (YJRDMS) సువర్ణావకాశం కల్పిస్తోంది.అడ్మిషన్ల కొరకు, స్కాలర్‌షిప్ వివరాల కొరకు విద్యార్థులు, తల్లిదండ్రులు మచిలీపట్నంలోని కాలేజ్ క్యాంపస్‌ను




కళాశాల విలీన మహోత్సవం – సాట్స్ (సుజనా అకాడమీ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్), 15 ఏప్రిల్ 2025"

నేరుగా సందర్శించవచ్చని మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు కిరణ్ వీరమాచినేని స్పష్టం చేశారు.కళాశాల వెబ్‌సైట్ / ఈమెయిల్: principal@yjrdmsce.ac.inకళాశాల కోడ్: YJRC చిరునామా: మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్ - 521002.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# సర్ ప్రక్రియపై బిజెపి శ్రేణులు పర్యటన

## ద్రాక్షారామం, ఆసన్ బాద గ్రామాల్లో సర్వే ప్రక్రియ పురోగతిపై ఆరా.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం
సమగ్ర సర్వే ( సర్) ప్రక్రియ ఈనెల 14వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో డా:బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో కిసాన్ మోర్చ బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, అప్పన రాజశేఖర్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి మండలంలోని ద్రాక్షారామ, హసన్ బాద తదతర గ్రామ పంచాయతీల్లో పర్యటించారు.జూలై 14లోపు సర్వే ప్రక్రియ గడువు ముగుస్తున్న సందర్భంగా బి.ఎల్.వో అధికారులతో మాట్లాడి సర్వే ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వీరు సూచించారు.అదేవిదంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు సమగ్ర సర్వే ప్రాముఖ్యతను వివరించి,ఓటరు జాబితాలో ప్రతీ అర్హుడి పేరు నమోదు కావాలంటే అవసరమైన పత్రాలను అందజేసి జులై 14 లోపు సర్వే ప్రక్రియ పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పించారు.శెలవు దినాల్లో కూడా బి.ఎల్.వో అధికారులు సేవలందిస్తున్నారని వారిని ఈసందర్భంగా అభినందించారు.ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలని జూలై 14లోపు సమగ్ర సర్వే ప్రక్రియను పూర్తి చేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని బీజేపీ నాయకులు ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ పంచాయితీ కార్యదర్శి పెట్టా సత్యన్నారాయణ,వి.ఆర్.ఓ కె.పరంజ్యోతి, ఉండూరు వి. ఆర్.ఓ.చరణ్, ద్రాక్షారామ బి.ఎల్.అధికారులు అముజూరు వెంకటేశ్వరరావు, కాకర్ల దుర్గా ప్రసాద్,సురేష్, హసన్ బాద బి.ఎల్.వో అధికారులు లలిత, అనూషా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం వివాదాలు లేని భూములను మాత్రమే సేకరించాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్..



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం
పోలవరం ప్రాజెక్టు పునరావాస (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ కోసం సేకరిస్తున్న భూముల్లో ఎలాంటి వివాదాలు లేని భూములను మాత్రమే తీసుకోవాలని ఏలూరు జిల్లా సీపీఐ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య భూ వివాదాలు నడుస్తున్న ప్రాంతాలలో అధికారుల జోక్యం సరికాదని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం హైకోర్టు పరిధిలో వివాదాల్లో ఉన్న భూములను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిధిలోకి తీసుకోవద్దని, అలాంటి భూములను తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతం గందరగోళానికి దారితీస్తుందని స్పష్టం చేశారు. వివాద రహిత భూములను మాత్రమే సేకరించి, బాధితులకు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు. అదేవిధంగా మన్యం ప్రాంత ప్రజల ఆరోగ్య పరిస్థితిపై కృష్ణ చైతన్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఏజెన్సీలోని పల్లెలు విష జ్వరాల బారిన పడ్డాయని ఆయన పేర్కొన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో మంచాన పడుతున్నారని తెలిపారు.

గిరిజన ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. బాధితుల కోసం వెంటనే అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామగ్రామానా స్పెషల్ మెడికల్ క్యాంపులు (వైద్య శిబిరాలు) ఏర్పాటు చేసి జ్వరాల నిర్మూలనకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో పోలవరం నియోజవర్గ సిపిఐ కార్యదర్శి కారం ధారయ, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి సిపిఐ మండల సహాయ కార్యదర్శులు బేతి కిషోర్, కొప్పుల నాగరాజు, సిపిఐ కార్యకర్తలు తెల్లం మునేశ్వరరావు, ఎం మల్లేశ్వరరావు, ఎం జోసఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లపై మోసపూరిత వైఖరి విడనాడాలి

## ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని.




ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం
మహిళా రిజర్వేషన్లపై మోసపూరిత వైఖరి విడిచిపెట్టి మహిళలకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య కార్యదర్శి మన్నవ యామిని అన్నారు. జనగణన, డీలిమిటేషన్ షరతులు లేకుండా మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలు శనివారం బుట్టాయిగూడెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యామిని మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ మహిళా లోకాన్ని మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. రాబోయే పార్లమెంటు సమావేశాల్లో జనగణన, డీలిమిటేషన్ వంటి ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతూ, ఆచరణలో మాత్రం జనగణన, డీలిమిటేషన్ వంటి సాకులు చూపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలాడుతున్నాయని ఆమె ధ్వజమెత్తారు. మహిళల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు, వారి హక్కుల సాధన విషయానికి వచ్చేసరికి కాలయాపన చేస్తూ నయవంచనకు పాల్పడుతున్నారన్నారు. మహిళల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలంటూ నినదిస్తూ, తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన ఉత్తరాన్ని ప్రధానమంత్రి మోడీకి పోస్ట్ ద్వారా పంపారు. ఈ కార్యక్రమంలో బుద్దుల ముత్యాలమ్మ, చోడే రమణ, కురసం రామలక్ష్మి, తెల్లం వీరమ్మ, లక్ష్మి, సరియం మంగ, పూనేం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్, మాపింగ్ 12వ తేదీలోగా నూరుశాతం పూర్తి చేయాలి.

- ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.
- ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌పై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష.



ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.
ఏలూరు, జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారంల డిజిటైజేషన్, మాపింగ్ 1వ తేదీలోగా నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శనివారం సాయంత్రం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమం ప్రగతిపై ఈఆర్ఓ లు, ఏ ఈఆర్ఓ లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరికీ ఓటు రద్దు కాకుండా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. పోలింగ్ బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 92.95 శాతం మేర 15 లక్షల 28 వేల 226 ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో డెత్, షిఫ్టింగ్, శాశ్వత వలసదారుల దరఖాస్తులపై ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రతీ బి ఎల్ ఓ దగ్గర వారి పరిధిలోని ఓటర్ల జాబితా సిద్ధంగా ఉండాలని, జాబితాలో ఎన్యూమరేషన్ ఫారంల డిజిటైజేషన్, మాపింగ్ వివరాలు నమోదు చేసి ఉండాలన్నారు. అన్ని నియోజకవర్గాలలో బి ఎల్ ఓ స్థాయిలో తయారుచేసిన రిజిస్టర్లు సంబంధిత బిఎల్ఓ., తహసీల్దార్, ఎంపిడిఓ లు సంతకం చేసి సిద్ధంగా ఉంచాలని తాను పరిశీలిస్తారన్నారు. ఎన్యూమరేషన్ ఫారంల డిజిటైజేషన్, మాపింగ్ లలో వెనుకబడిన ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు ఆదివారం సాయంత్రం నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ఏలూరు నగర పాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, స్వర్ణ గ్రామ/వార్డ్ సచివాలయాలు ప్రత్యేక అధికారి నాయుడు, ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, బిఎల్ఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

## 28న ఢిల్లీలో జాతీయ తెలుగు వెలుగు సంబరాలు

పరిషత్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన ఢిల్లీలో జాతీయ తెలుగు వెలుగు సంబరాలు ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ తెలుగు సార్వత పరిషత్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ స్థానిక విలేకరులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలుగు సాంస్కృతిక, సాహిత్య నృత్య ప్రదర్శనలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులలో ప్రవచన కర్త విభీషన శర్మ, రాజకీయ ప్రముఖులు పితాని సత్యనారాయణ, ఆధ్యాత్మిక ప్రముఖులు కాశీ విశ్వనాధ రాజు, ఎస్ ఆదినారాయణ, చిత్రలేఖ లను ఘనంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్మన్ అల్లూరి సీతారామరాజు స్మృతి వన కార్యదర్శి కంతేటి వెంకటరాజు, కన్వీనర్గా ఆరేటి ప్రకాష్ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసు రాజు రాంప్రసాద్, కంతేటి వెంకటరాజు,డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ పాల్గొన్నారు.

## స్వామివారి శాంతి కళ్యాణం



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
శ్రీ శోభనాచల గట్టుపై వెలసిన వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా శాంతి కళ్యాణం, నారసింహ సుదర్శన హోమం నిర్వహించగా, ఉభయదాతలు జి హర్షిత్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు.

## బొజ్జల బృందమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సింగల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి.



ప్రజా భూమి ప్రతినిధి-రేణిగుంట
బొజ్జల వంశానికి కొండంత అండగా నిలుస్తూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరినీ తన సొంత బిడ్డల్లా ఆదరించే కరుణామయి, మమతానురాగాల ప్రతిరూపమైన శ్రీమతి బొజ్జల బృందమ్మ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు! తెలిపారు.బొజ్జల బృందమ్మ ఇలాంటి ఆనందభరితమైన జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, శ్రీ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అనంత ఆశీస్సులతో ఎల్లప్పుడూ సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆయుష్షుతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, రేణిగుంట సింగల్ విండో చైర్మన్ వీరాపురం భాస్కర్ రెడ్డి, శుభాకాంక్షలు తెలియజేశారు

## నేషనల్ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా త్వరితగతిన కేసులు పరిష్కారం

పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి..!
554 కేసులు పరిష్కారం ద్వారా 19,22,211 రూపాయలు..

ప్రజా భూమి ప్రతినిధి-పాకాల



తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల జూనియర్ సివిల్ కోర్టు లో నేషనల్ లోక్ అదాలత్ ను పాకాల మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్,పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమక్షంలో శనివారం నిర్వహించారు.నేషనల్ లోక్ అదాలత్ లో కక్షిదారులు రాజీ మార్గం ద్వారా త్వరితగతిన కేసులు పరిష్కరించు కోవచ్చని అన్నారు. ఇందులో భాగంగా 13 సివిల్ కేసుల ద్వారా 13,89,095 రూపాయలు,48 క్రిమినల్ కేసుల ద్వారా 4,50,666 రూపాయలు,493 పెట్టి కేసులు కేసులు ద్వారా 82,450 రూపాయలు వచ్చిందని,మొత్తం 554 కేసులు పరిష్కారం ద్వారా రూ.19,22,211 వచ్చిందని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పూర్ణిమ దేవి తెలిపారు.ప్రత్యేకించి క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు,ప్రీలిటిగేషన్ కేసులు,ప్రాపర్టీ టాక్స్,బిల్డింగ్ ప్లాన్స్,కుటుంబ తగాదాలు,పది లీటర్ల లోపు నాటుసారా కేసులు తదితర కేసులను ఇరుపక్షాల రాజీపూర్వక అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గురుస్వామి నాయుడు,చిన్న రెడ్డప్ప నాయుడు,గౌరీ శంకర్ రాజు,ఎస్.ఎన్.ఎం సలీం,చంద్రమోహన్,సుబ్రహ్మణ్యం రెడ్డి,సాయి తేజ ముని,ప్రవీణ్ ప్రకాష్,మధుసూదన్ రెడ్డి,ప్రేమ్ సాగర్,సునీల్,సాయి,కోర్టు సిబ్బంది మధు,మీన,పాకాల సీఐ టి.చిన్న గోవిందు,కల్లూరు పోలీస్ అధికారులు,ఎక్సైజ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యంగా ఈరోజు క్యాంప్ కార్యాలయం నందు ప్రజా వినతుల స్వీకరణ' (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నియోజకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన మన ప్రజలను, అన్నదమ్ములను నేరుగా కలిసి.. వారు ఎదుర్కొంటున్న రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, వైద్య మరియు ఇతర మౌలిక వసతుల సమస్యలపై వినతులను స్వీకరించాను. ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా విని, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశాను.ఎన్నికల సమయంలో మీ కష్ట సుఖాల్లో తోడుంటానని నేను ఇచ్చిన మాట ప్రకారం.. ప్రజా సమస్యలపై స్పందించడంలో ఏమాత్రం ఆలస్యం లేకుండా, పారదర్శకమైన పాలన అందించడమే మన కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. క్యాంప్ ఆఫీస్ తలుపులు మన ప్రజల కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని,ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

## అట్టహాసంగా శ్రీ బాల త్రిపుర సుందరి అగస్త్రేశ్వర స్వామి దివ్య కళ్యాణం

-కళ్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తులు.



ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం.
రామచంద్రపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపురసుందరి సమేత అగస్తేశ్వరస్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు .5 రోజులపాటు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలు జరగనున్నాయి . ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెరుకుపల్లి గణేష్ శర్మ, కార్యవర్గ సభ్యులు, సుతాపల్లి వీరబాబు, శాఖ వీరన్న కాపు, ఆదివరపు దుర్గాప్రసాద్, మన్ని బద్రి, గిరి,ఆలయఈఓ సిహెచ్ సత్యనారాయణ, సత్యవాడ శ్రీహరి పంతులు, గొల్లపల్లి కృష్ణ, కోట వెంకటరమణ మూర్తి, పట్టణ పురోహితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్లో 343 కేసులు పరిష్కారం.

-హాజరైన కక్షిదారులకు భోజన సదుపాయం.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం
జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం లోక్ అదాలత్ ద్వారా సివిల్ , క్రిమినల్ కేసులు 343 కేసులు పరిష్కారం అయ్యాయని రామచంద్రపురం 13వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి బి హెచ్ వి లక్ష్మీకుమారి తెలిపారు. వీటి విలువ రూ. 2,83,29,123లు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన కక్షిదారులకు మధ్యాహ్నం సుమారు 300 మందికి పైగా భోజన సదుపాయం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నిజాం శారద, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తిరుమల రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లావరాజు, సెక్రటరీ నీలం మధుసూదన్ రావు, కార్యవర్గ సభ్యులు,మాజీ అధ్యక్షుడు పిల్లి మురళి మోహన వెంకటరమణ, లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు పలివెల సత్యనారాయణ, జుత్తుక నాగేశ్వరరావు, బండి శ్రీనివాస్, తదితర న్యాయవాదులు కక్షిదారులు పాల్గొన్నారు.

## ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

-అన్నదాన పథకానికి రూ.50,116 విరాళం అందజేత.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ జగన్మోహిని కేశవస్వామి దేవస్థానానికి శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ర్యాలి గ్రామానికి చెందిన లలితా పారాయణదారులు శ్రీలలితా సహస్రనామం, శ్రీ మణిద్వీప పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే విజయవాడకు చెందిన వెలగపూడి అశ్వనిదత్--దుర్గా ప్రమీల దంపతులు శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాలస్వామి వారిని దర్శించుకుని దేవస్థాన నిత్యాన్నదాన పథకానికి రూ.50,116 విరాళంగా సమర్పించారు. దేవస్థానం అధికారులు, అర్చకులు దాతలకు స్వామివారి ఆశీర్వచనం అందజేసి, శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శ్రీ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అండ

- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ




ప్రజా భూమి ప్రతినిధి-వెంకటగిరి.
వెంకటగిరి నియోజకవర్గంలో 48 మంది లబ్ధిదారులకు రూ. 38,22,606 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.ఆర్థిక ఇబ్బందులతో వైద్య ఖర్చులు భరించలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంరఫ్ ) ఒక వరమని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని కలువాయి, రాపూరు, సైదాపురం, బాలాయపల్లి, డక్కిలి మండలాలతో పాటు వెంకటగిరి రూరల్, వెంకటగిరి టౌన్ ప్రాంతాలకు చెందిన మొత్తం 48 మంది లబ్ధిదారులకు రూ. 38,22,606 (ముప్పై ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల ఆరు రూపాయలు) విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి జరుగుతోందని చెప్పారు.రాష్ట్రాన్ని పరిశ్రమల హబ్‌గా మార్చి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలందరూ ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి టౌన్, డక్కిలి, బాలయపల్లి మండల అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి



## వియత్నాం బోటు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

**ప్రమాదంలో రాష్ట్రానికి చెందిన ముగ్గురు మృతి చెందడంపై ఆవేదన వ్యక్తం చేసిన సీఎం**

**బాధితులకు అవసరమైన పూర్తి సహాయం అందించాలని అధికారులకు ఆదేశం**

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

వియత్నాంలో జరిగిన పర్యాటక బోటు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు పర్యాటకులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి మొత్తం 33 మంది వియత్నాం పర్యటనకు వెళ్లగా, వారిలో 19 మంది ప్రమాదానికి గురైన బోటులో ఉన్నారు. ఈ ప్రమాదంలో కడప జిల్లాకు చెందిన ముడియం శ్రీధర్, కృష్ణా జిల్లాకు చెందిన గెల్లి జయలక్ష్మి, సత్యసాయి జిల్లాకు చెందిన నల్లపేట ఆదిశేషయ్య రవి తేజ మృతి చెందారు. కృష్ణా జిల్లాకు చెందిన గెల్లి కిశోర్ తీవ్ర అస్వస్థతతో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారందరూ సురక్షితంగా ఉన్నారు. విహారయాత్రకు వెళ్లిన రాష్ట్రానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చూడాలని, ప్రాణాలతో బయటపడిన వారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉండాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు వెంటనే అందించాలని సీఎం ఆదేశించారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు వియత్నాం ప్రభుత్వ అధికారులు, అక్కడి భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మృతదేహాలను స్వదేశానికి త్వరితగతిన తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ఘనంగా ఎస్ఎస్ జీ వార్షిక క్రీడల పోటీలు

**-ముఖ్య అతిథిగా హాజరైన ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రలడ్హా**




ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ విభాగంలోని స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ వార్షిక క్రీడల పోటీలు ఘనంగా జరిగాయి. మంగళగిరిలోని ఎస్ఎస్ జీ గ్రౌండ్స్ లో నిర్వహించిన ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్ చంద్ర లడ్హా, ఐజీ పీహెచ్ డీ రామకృష్ణ తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ డైరెక్టర్ ఏ.జగదీష్, ఎస్పీ చెన్నుపాటి భద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షిక పోటీల్లో 25 క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హా టగ్ ఆఫ్ వార్ పోటీలను ప్రారంభించారు. క్రీడల పోటీల్లో ఆరు విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచిన ఎస్. కమలేంద్రరావు ఈ ఏడాది వార్షిక క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచారు. క్రీడలు శారీరక ధృడత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని ఇంటెలిజెన్స్ చీఫ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో అందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రీడాపోటీలను నిర్వహించేందుకు సహకరించిన ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం అధికారులు, శాప్ చైర్మన్ రవినాయుడు, ఇతర అధికారులకు స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ధన్యవాదాలు తెలియచేసింది.

## ధవళేశ్వరం... మరింత పటిష్ఠం

- కొత్తగేట్లు అమర్చే పనుల్ని ఈనెల 13న ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రూ.152.95 కోట్లతో 117 పాత ఫ్లడ్ గేట్ల స్థానంలో కొత్త గేట్లను బిగించనున్న ప్రభుత్వం
- 2014లో రూ.31.77 కోట్లతో 58 గేట్లకు మరమ్మతులు
- ధవళేశ్వరం బ్యారేజ్ రక్షణపై తీవ్ర నిర్లక్ష్యం చూపిన వైసీపీ సర్కార్
- సీడబ్ల్యూసీ సూచనతో గేట్ల మార్పునకు ప్రజా ప్రభుత్వం ముందడుగు
- పిచ్చుకలంక గ్రామంలో రైతులతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి
- అదే రోజున పోలవరం ప్రాజెక్టు పరిశీలన... అధికారులతో సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు జీవనాడి ధవళేశ్వరం బ్యారేజీ మరో చారిత్రాత్మక ఘట్టానికి సిద్ధమవుతోంది. గోదావరి నదిపై నిర్మితమై లక్షలాది ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తోన్న ధవళేశ్వరం బ్యారేజీకి ప్రభుత్వం కొత్తగేట్లు అమర్చనుంది. బ్యారేజీకు ఉన్న 117 గేట్లను మార్చాల్సి రావడంతో వాటి స్థానాల్లో కొత్తవి ఏర్పాటు చేసేందుకు గేట్లను అమర్చే పనులకు ఈ నెల 13వ తేదీన సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. ధవళేశ్వరం ఆనకట్ట కొత్తగేట్ల అమరికకు ప్రభుత్వం రూ.152.95 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో పార్ట్-1కు రూ.130.42 కోట్లు, పార్ట్-2కు రూ.22.53 కోట్లు ఖర్చు చేయనుంది. 117 పాత ఫ్లడ్ గేట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయనుంది. 12 హెడ్ స్లూయిజ్ గేట్ల బాటమ్ టియర్ షట్టర్లకు మరమ్మతులు చేయనున్నారు. 175 క్రస్ట్ గేట్లకు కొత్త రబ్బరు సీల్స్, 734 రోలర్ బేరింగ్స్ కొత్తవి అమర్చనున్నారు. 197 గేట్లకు వైర్ రోప్స్ మార్పు, సాండ్ బ్లాస్టింగ్, పెయింటింగ్, పార్ట్-2 కింద 102 మాస్టర్ కంట్రోలర్ ప్యానెల్స్, 175 గేట్లకు ఎలక్ట్రికల్ కేబుల్స్-వైరింగ్ చేయనున్నారు. ఈ పనులను దీజుజూవీ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టింది. ఈ మొత్తం పనులను దీజుజూవీ ఇన్ఫ్రా సంస్థ రెండేళ్లలో పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించనుంది.

**వైసీపీ ప్రభుత్వం...నిలువెత్తు నిర్లక్ష్యం**

సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతుల విషయంలో గత ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టుల మరమ్మతులను పట్టించుకోకపోవడంతో ఆ ప్రాజెక్టుల రెండు గేట్లు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. అయినా ప్రాజెక్టుల నిర్వహణపై నాటి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించింది. ధవళేశ్వరం ఆనకట్ట విషయానికి వస్తే 2014లో రూ.31.77 కోట్లతో 58 గేట్లకు మరమ్మతులను నాటి టీడీపీ ప్రభుత్వం చేయించింది. 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం బ్యారేజ్ రక్షణపై తీవ్ర నిర్లక్ష్యం చూపింది. కనీస మరమ్మతులు, నిర్వహణ పనులు చేపట్టలేదు. దీంతో 2024లో ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టు రిపేర్లకు గత ఏడాది జూన్ 30న పరిపాలనామోదం ఇచ్చింది. బ్యారేజీ గేట్లను అమర్చి 50 ఏళ్లు దాటడంతో ఆపరేటింగ్ మెకానిజం సర్వీస్ లైఫ్ ముగిసింది. బ్యారేజ్‌ను రెండుసార్లు సందర్శించిన సీడబ్ల్యూసీ... మరమ్మతులకు సిఫార్సు చేయడంతో ప్రభుత్వ కొత్త గేట్లను అమర్చేందుకు నిర్ణయం తీసుకుంది.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలు**

ఉదయం 10.25 గంటలకు ఉండవల్లి నుంచి బయలుదేరి 11 గంటలకు వేమగిరి గ్రామానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్దకు చేరుకుంటారు. 11.25 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ నూతన గేట్ల ఏర్పాటు పనులను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడి నుంచి ఆత్రేయపురం మండలం పిచ్చుకులంక గ్రామానికి 11.45 గంటలకు చేరుకుని రైతులతో సమావేశమవుతారు. సుమారు గంట పాటు రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరనున్నారు. మధ్యాహ్నం 1.20 గంటలకు పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారు. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 2 పనులు, పవర్ హౌస్ నిర్మాణాన్ని పరిశీలిస్తారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 05.20 గంటలకు పోలవరం ప్రాజెక్టు సందర్శన ముగించుకుని అమరావతికి చేరుకుంటారు.

## వచ్చే నెల ఆఖరి లోపు పనులు పూర్తి చేయాలి

**నియోజకవర్గంలో పనుల పురోగతిపై అధికారులతో మంత్రి పార్థసారధి సమీక్ష**

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



నూజివీడు నియోజకవర్గంలో జరుగుతున్న డ్రైనేజి, త్రాగునీరు, సి, సి, రోడ్లు,కమ్యూనిటీ హాల్స్, బ్రిడ్జిస్, ఇతర అభివృద్ధి పనుల పురోగతి పై నూజివీడు మండల అభివృద్ధి అధికారి వారికార్యాలయంలో గల విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్ని పనులు పూర్తయ్యాయి,ఎక్కడెక్కడ పనులు జరుతున్నాయని మున్సిపల్ కమీషనర్ అసిస్టెంట్ ఇంజనీర్లు ,మరియు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పంచాయతీరాజ్ ఇంజనీర్స్ ఇతర అధికారులను ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్పడంతో అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వచ్చే నెలాఖరు లోపు మీరు చేపట్టిన పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన పనుల వివరాలు తెలుసుకున్నారు.ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రూ.5కోట్ల పనులు సెంటర్ లైటింగ్, స్మశాన అభివృద్ధి, ప్రహరీ గోడ అదనపు షెడ్, మరియు రోడ్ల వెడల్పు, రాజీవ్ సుర్కిల్, పెద్ద గాంధీ సెంటర్, మరియు ఇతర ప్రధాన రహదారులు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పనులు మొదలు పెట్టి సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.మున్సిపాలిటీ పరిధిలో తోపుడు బళ్ళు వర్తకులు అంతా ఒక గ్రూపుగా ఏర్పడి గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఋణాలు అందించాలని మున్సిపల్ కమీషనర్ కు ఆదేశించారు. మొదటిగా మంత్రివర్యులు జిల్లా సహాకార పరపతి సంఘ బ్యాంక్ అధికారులతో మాట్లాడి నూజివీడు నియోజకవర్గంలో ఒక్కొక్క మండలానికి వంద యూనిట్ల చొప్పున గొర్రెలు ఆవులు పెంపకానికి ఋణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. మరియు గృహ నిర్మాణానికి రుణాలు అందించాలని అధికారులు ఆదేశించారు. చిరు వ్యాపారస్తులు,తోపుడు బల్ల చిన్న వ్యాపారస్తులకు రుణాలు మంజూరు చేయాలని అధికారులను కోరిన మంత్రివర్యులు. పి.ఎమ్,జి,వై రుణాలు అందించడంలో కోపరేటివ్ అధికారులు ముందుకు రావాలని మంత్రివర్యులు కోరారు.గొర్రెలు, మేకలు, అవుల పెంపకానికి రెండు లక్షల నుంచి 5 లక్షల వరకూ చిన్న, సన్న కారు రైతులకు, మరియు పెద్ద ఫామ్స్ ఒక కోటి రూపాయలు వరకు రుణాలు అందించడానికి సహకరించాలని మంత్రి ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ,మరియు బిసి వారికి రుణాలపై అవగాహన కల్పించి వారికి రుణాల అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధికారులను కోరిన మంత్రి. చిన్న కారు రైతులకు రుణాలు అందించడంలో అలసత్యం చేస్తున్నారని వీలైనంత ఎక్కువ మంది రుణాల అందించాలని మంత్రి ఆదేశించారు. సూర్యఘర్ సోలార్ రుణాలు అందించాలని అధికారులను కోరిన మంత్రి. డైరీ యూనిట్లు కూడా రుణాలు అందించి నియోజవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని కోరారు. పంచాయతీ రాజ్ అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల అభివృద్ధి పనుల ప్రగతి పై సమీక్షించిన మంత్రివర్యులు. ఆగిరిపల్లి మండలం రూ.21 కోట్లతో 162 పనులు ప్రారంభించగా నూట ఏడూ పనులు మాత్రమే పూర్తిఅయ్యాయని, మిగిలిన వాటిని వచ్చే నెలాకరికి పూర్తి చేయాలని ఆదేశించిన మంత్రి. స్వామి వారి దేవాలయానికి వేస్తున్న ఘాట్ రోడ్డును పదిరోజులు పూర్తి చేయాలని అవసరమైతే ఇసుక మెటల్ నేను అందిస్తానని మంత్రివర్యులు అన్నారు. నూజివీడు మండలంలో సుమారు రూ.24 కోట్లతో ప్రారంభించిన నూట ఎనభై పనులకు గాను 104 పనులు పూర్తికాగా మిగిలిన పనులను వచ్చే నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. వీటిలో కొన్ని సిసి రోడ్లు బీటీ రోడ్లు ఉండగా మొత్తం పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయాలన్నారు. ముసునూరు మండలం రూ.12 కోట్లతో 92 పనులు ప్రారంభించగా 79 పనులు పూర్తికాగా మిగిలిన పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినమంత్రివర్యులు. చాట్రాయి మండలంలో సుమారు 6కోట్లతో 58 పనులు ప్రారంభించగా 48పనులు పూర్తికాగా మిగిలిన పనులు వచ్చే నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రూరల్ వాటర్ సప్లై అధికారులతో మాట్లాడుతూనియోజవర్గంలో వాటర్ ట్యాంక్ త్రాగునీటి పనులు ఎన్ని జరుగుతున్నాయని అధికారులను అడుగగా నియోజకవర్గములో ముసునూరు మండలంలో సుమారు11 వాటర్ ట్యాంకులు ప్రారంభించగా నాలుగు ట్యాంకులు పూర్తకాగా మిగిలిన పనులు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు సమాధానం ఇచ్చారు. మండలంలో సూరేపల్లి దేవరగుంట, పడమట, దిగవల్లి, ఎల్లాపురం గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉందని త్వరలో బోర్లు మరియు వాటర్ ట్యాంక్ నిర్మించాలని ఆదేశించారు.హేల్లాపురం గ్రామంలో వాటర్ ట్యాంక్కు నిచ్చెన అవసరం అని నిధులు లేక పూర్తి చేయలేదని అధికారులు తెలియజేయగా పంచాయతీరాజ్ నుండి నిధులు వెచ్చించి నిచ్చెన ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. త్రాగునీటికి అవసరమైన వాటర్ ట్యాంకులు మరియు త్రాగునీటి కుళాయిలు ప్రజల అవసరం మేరకు వెంటనే నిర్మించాలని మంత్రి ఆదేశించారు.నూజివీడు రూరల్లో ప్రారంభించిన డ్రైనేజి, సి, సి, రోడ్లు, మరియు జలజీవన్ మిషన్ పనులు త్రాగునీరు, బోర్లు, కుళాయి పనులు నెల లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆగిరిపల్లి మండలంలోని ప్రారంభించిన డ్రైనేజి, త్రాగునీరు, పైపు లైన్,బోర్లు మరియు సి,సి,రోడ్లు, త్వరలో పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గ ములో ప్రారంభించిన అభివృద్ధి పనులు, డ్రైనేజి, త్రాగునీరు, సి, సి, రోడ్లు, జే, జే, ఎమ్, పనులు నిర్దేశించిన సమయానికి ,పూర్తిచేయాలన్నారు. ఆగిరిపల్లి లో జరుగు పనులు మరియు మండలంలో జరుగు పనులు శానిటేషన్, డ్రైనేజి, పైప్ లైన్, సి, సి, రోడ్ల పనులు నెల లోపు పూర్తి చేయాలని , ముసునూరు మండలంలో జరుగు ఆర్,డబ్ల్యూ ఎస్,డ్రైనేజి, సి, సి, రోడ్లు పనులు త్వరలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో నియోజకవర్గ స్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనంతోనే అభివృద్ధి, జనాభా ఉంటేనే భవిష్యత్తు

- జనాభా నిర్వహణ దేశానికి, రాష్ట్రానికి అత్యవసరం
- ప్రజలతో సంప్రదించి 'పిల్లలే సంపద' కార్యక్రమం
- యువత నైపుణ్యం-వృద్ధుల అనుభవం సమాజానికి ఆస్తి
- మైక్రో ఫ్యామిలీలు వద్దు, ఉమ్మడి కుటుంబమే ముద్దు
- ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

జనాభా నియంత్రణ కాకుండా జనాభా సంరక్షణ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సమీప భవిష్యత్తులోనే 'పిల్లలే సంపద' అనే మాటను నిజం చేసి చూపుతామని సీఎం అన్నారు. విజయవాడలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. గతంలో జనాభా నియంత్రణ కోసం ప్రభుత్వాలు పనిచేశాయని దీని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారిని అనర్హులు చేస్తూ నిబంధనలు కూడా తెచ్చామని... ప్రస్తుతం పరిస్థితులు మారాయని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఇప్పుడు విధానాలను మార్చుకోవాల్సిన తరుణం వచ్చేసిందని ఆయన స్పష్టం చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఫెర్టిలిటీ రేట్ గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉందని... భవిష్యత్తులో జనంతోనే అభివృద్ధి, జనాభా ఉంటేనే భవిష్యత్తుగా పరిస్థితులు మారతాయని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 40కిపైగా దేశాల్లో జనాభా తగ్గిపోతోందని ఆయన అన్నారు. ఈ అంశం పై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."పిల్లలే సంపద కార్యక్రమానికి ఇవాల్టి నుంచే నాంది పలకాలని భావిస్తున్నాం. దేశమంటే మట్టి కాదోయ్-దేశమంటే మనుషులోయ్ అని గురజాడ చెప్పిన మాటల్ని మరో మారు గుర్తు చేసుకోవాల్సిన అవసరం వచ్చింది. జనాభా నియంత్రణ కాదు జనాభా సంరక్షణ కార్యక్రమాల్ని ప్రభుత్వం చేపడుతుంది. గతంలో జనాభా నియంత్రణపై ఆలోచన చేశాం. దానికి అనుగుణంగా ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టాయి. మహిళల్లో అక్షరాస్యత పెరిగితేనే జనాభా నియంత్రణ సాధ్యమని అప్పట్లో ఆలోచన చేశాం. స్థానిక సంస్థల్లో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే పోటీకి అనర్హత అనే నిబంధనలు కూడా పెట్టాం. ఒక్కరు ముద్దు, ఇద్దరితో సరి, ముగ్గురు వద్దు అనే లాంటి ప్రచారాలు కూడా చేశాం. 20 ఏళ్ల క్రితం ఐటీ లాంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని సంపద సృష్టించాం. అప్పుడు ఐటీ, ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నాను. జనాభా నిర్వహణ గురించి కూడా చర్చిస్తున్నాం. ఆడబిడ్డల్ని చదివిస్తేనే కుటుంబానికి ఆస్తి, గతంలో వరకట్నం ఉండేది ఇప్పుడు ఎదురు కట్నం అనే పరిస్థితి వచ్చింది. అందుకే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ గురించి మాట్లాడుతున్నాం. టోటల్ ఫెర్టిలిటీ రేటు మన రాష్ట్రంలోనూ పెరగాల్సి ఉంది. ఎలాంటి అభివృద్ధి అయినా జనాభా ఉంటేనే అది సార్థకం అవుతుంది." అని ముఖ్యమంత్రి అన్నారు.

**అభివృద్ధి కోసం జనాభా నిర్వహణ కీలకం**

"మైక్రో ఫ్యామిలీల గురించి యువత ఆలోచన చేయటం ప్రమాదకరం. ప్రపంచవ్యాప్తంగా 40 దేశాల్లో జనాభా గణనీయంగా తగ్గిపోతోంది. భారత్ లో దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి కూడా అదే. మన అభివృద్ధి సంతులనం కావాలంటే జనాభా నిర్వహణ చాలా కీలకం. అంగన్వాడీలు, పాఠశాలల్లోనూ చిన్నారుల సంఖ్య తగ్గుతోంది. వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. ప్రతీ వంద మంది జనాభాలో 89శాతం మందికి రెండో సంతానం లేదు. ఏపీలోని విశాఖ లాంటి జిల్లాల్లోనూ ఫెర్టిలిటీ రేటు అతి తక్కువగా ఉంది. ఏపీ విస్తీర్ణంలో 7 స్థానంలో ఉన్నా పాపులేషన్ డెన్సిటీలో దిగువన ఉన్నాం. పిల్లలే మన రాష్ట్ర సంపద. వారితోనే ఆర్థిక ప్రగతి. సరిపడా జనాభా లేకుంటే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఆర్థిక ప్రగతి సాధించేలా రాష్ట్రంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తున్నాం. పీ4 ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచుతున్నాం. అభివృద్ధి ప్రాజెక్టులు కూడా సమతూకంలో జరగాలనే అన్ని ప్రాంతాలకూ పరిశ్రమలు, ప్రాజెక్టులు వచ్చేలా చూస్తున్నాం. ఆర్థిక అసమానతలు తగ్గించి అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. జనాభా సంరక్షణ అనేదే ఈ సమయంలో కీలకం. జనాభా పెంచాలని మాట్లాడితే విమర్శలు వచ్చాయి. పిల్లలను పెంచటం అనేది కేవలం మహిళలు ఒక్కరిదే బాధ్యత మాత్రమే కాదు అది ఉమ్మడి బాధ్యత. కాన్పుల్లో సిజేరియన్ ఆపరేషన్లు తగ్గాలి. మహిళల ఆరోగ్య రక్షణ అత్యంత కీలకం. జనాభా నిర్వహణ ఇక ఓ వాస్తవిక అంశం అని గుర్తించాలి. సంతానం వద్దనుకునే దంపతులు పెరగటం దురదృష్టకరం. మైక్రో ఫ్యామిలీలు వద్దు- భారతీయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థే ప్రపంచానికి ఆదర్శం. పిల్లలే సంపద- ఉమ్మడి కుటుంబమే శ్రీరామ రక్ష " అని ముఖ్యమంత్రి వివరించారు.




**సామాజిక మాధ్యమాలతో మానసిక సమస్యలు**

"ఇవాళ తెలంగాణాలో జరిగిన ఘటన అత్యంత బాధాకరం. పోక్సో కేసులో ఉన్న నిందితుడు తనపై కేసు పెట్టిన వారి కుటుంబంలో 6 గురిని హత్య చేశాడు. అత్యంత దారుణమైన ఘటన ఇది. సామాజిక మాధ్యమాలు బాధ్యతారహితంగా వినియోగించటం, అసభ్యకరమైన, హింసాత్మక దృశ్యాల కారణంగా మానసిక సంతులన కోల్పోతున్నారు. విలువైన సమయాన్ని కూడా వృధా చేసుకుంటున్నారు. సోషల్ మీడియా వ్యసనంగా మారితే ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తుతాయి. టెక్నాలజీ- స్పిర్చువాలిటీ ద్వారా యువతకు ప్రపంచాన్ని జయించే శక్తి సొంతం అవుతుంది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సంజీవని కార్యక్రమం చేపట్టాం. యువతతో పాటు వృద్ధులు సమాజానికి ఆస్తిగా తయారు కావాలి. త్వరలో ప్రభుత్వం వృద్ధుల కోసం క్షేమం అనే కార్యక్రమాన్ని తీసుకురావాలని ఆలోచన చేస్తోంది. నిరంతరం నైపుణ్యాలను అందిపుచ్చు కుంటేనే అత్యుత్తమ మానవ వనరులు దేశానికి అందుతాయి. టెక్నాలజీ- నాలెడ్జి ఉన్నా దేశంలో చాలా రంగాల్లో నాయకత్వ లేమి ఉంది. అంగన్‌వాడీల నుంచే పిల్లల ఆరోగ్యంతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నాం. పాఠశాలల్లో విద్య అందించేందుకు తల్లికి వందనం కింద ప్రతీ ఒక్కరికీ రూ.15వేల చొప్పున ఇస్తున్నాం. 2047 నాటికి మన తలసరి ఆదాయం రూ.55 లక్షలకు చేర్చాలన్నదే నా సంకల్పం. జనాభా లేకపోతే మనం చేసుకున్న అభివృద్ధి లక్ష్యాలను సాధించలేం. 2040కే స్వర్ణాంధ్ర సాధించే సత్తామనకుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అనంతరం పాపులేషన్ మేనేజ్మెంట్ ఫ్రేమ్ వర్క్ డాక్యుమెంటేషన్ ను ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దే రామ్మోహన్ రావు, వైద్యారోగ్యం కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీషా తదితరులు హాజరయ్యారు.